తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

14-4-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 73 పేజీలు : 10+4 వెల : 6.50



## సమున్నత విజ్ఞాన మూర్తి సామాజిక సమానత్వ స్ఫూర్తి

సామాజిక ఉద్యమ నిర్మాత, రాజ్యంగ రూపశిల్పి భారతరత్న

## డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ

శుక్రవారం, 14 ఏప్రిల్ 2023

మధ్యాహ్నం 2 గంటలకు..

గౌరవ ముఖ్యమంత్రి

శ్రీ కె. చంద్రశేఖరరావు గారి చేతుల మీదుగా

ప్రపంచంలో కెల్లా ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకుందాం.

విశ్వ విజ్ఞాన మూర్తికి వినమ్ర నివాళులు అర్పించుకుందాం

షెడ్యూల్డ్ కులాల సంక్షేమంలో దేశానికి ఆదర్శం తెలంగాణ



గౌరవ అతిథి

శ్రీ ప్రకాశ్ అంబేడ్కర్ గారు

మాజీ లోక్ సభ సభ్యులు, బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి మనుమడు

# దేశానికి దిక్సూచి తెలంగాణ దళితబంధు

### దళితుల స్వావలంబన కోసం వినూత్న విప్లవాత్మక పథకం. దేశంలోనే కాదు ప్రపంచంలోనే మరెక్కడా లేని అతిపెద్ద నగదు బదిలీ పథకం.

- దళితకుటుంబం తమకు వచ్చిన, నచ్చిన ఉపాధి లేక వ్యాపారం ప్రారంభించడానికి 10 లక్షల రూపాయల భారీ మొత్తాన్ని ఉచిత గ్రాంటు రూపంలో ప్రభుత్వం అందిస్తున్నది.
- తిరిగి చెల్లించవలసిన అవసరం లేదు, బ్యాంకు లింకేజీ లేదు. • ఇప్పటి వరకు దళితబంధు పథకం ద్వారా రూ. 3,832 కోట్ల ఖర్చుతో 38,323 దళిత కుటుంబాలకు లబ్ది చేకూరింది. మేలైన ఉపాధి మార్గాన్ని ఎంచుకొని మెరుగైన జీవితాన్ని పొందారు. • ఈ ఆర్థిక సంవత్సరంలో దళితబంధు ద్వారా 1,77,000 మందికి లబ్ది చేకూర్చేందుకు బడ్జెట్‌లోరూ.17,700 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. దశల వారీగా రాష్ట్రంలోని అన్ని దళిత కుటుంబాలకూ ప్రభుత్వం దళితబంధు ప్రయోజనాలు అందించనుంది.

## ఎస్.సి. సబ్ ప్లాన్ : దళిత సామాజిక వర్గ సంక్షేమం కోసం ఏడేండ్లలో చేసిన మొత్తం ఖర్చు రూ.1,13,192 కోట్లు

**దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల ప్రజల జనాభా దామాషాకు అనుగుణంగా నిధుల కేటాయింపు జరిగే విధంగా ఎస్.సి. ప్రత్యేక ప్రగతి నిధి చట్టాన్ని ప్రవేశపెట్టింది.**

- ఒక ఆర్థిక సంవత్సరంలో ఎస్.సి. వర్గాలకు కేటాయించిన నిధులు ఖర్చు చేయకపోతే వాటిని తరువాతి ఆర్థిక సంవత్స రానికి బదిలీ చేయాలనే నిబంధనను చట్టంలో పొందు పరిచిన ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వం.
- 2004 నుండి 2014 వరకు దశాబ్ద కాలంలో ఆనాటి ప్రభుత్వం ఎస్.సి. సామాజిక వర్గ ప్రజల సంక్షేమానికి ఖర్చు చేసిన నిధుల మొత్తం 16,000 కోట్ల రూపాయలు మాత్రమే.
- తెలంగాణ ప్రభుత్వం ఏడేండ్లలో ఎస్.సి. సామాజిక వర్గ ప్రజల సంక్షేమానికి ఖర్చు చేసిన నిధుల మొత్తం 1,13,192 కోట్ల రూపాయలు.
- ఇది తెలంగాణ ప్రభుత్వానికి ఎస్.సి. సామాజిక వర్గ ప్రజల సంక్షేమం పట్ల ఉన్న చిత్తశుద్ధికి బలమైన నిదర్శనం.

## చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వ్యాపారాల్లో దళితులకు 15% రిజర్వేషన్

దేశంలో ఎక్కడా లేని విధంగా లాభసాటి వ్యాపారాలైన ఫెర్టిలైజర్ షాపులు, మెడికల్ షాపులు, మద్యం షాపుల లైసెన్సుల కేటాయింపుల్లో షెడ్యూల్ కులాల వారికి 15 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించిన ఏకైక ప్రభుత్వం.

## విదేశాలలో ఉన్నత విద్యకు రూ. 20 లక్షల స్కాలర్ షిప్

విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ విద్యార్థులకు 20 లక్షల రూపాయల అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్‌ను తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్నది దేశంలో ఇంత పెద్ద మొత్తంలో స్కాలర్ షిప్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

## 1001 గురుకుల విద్యాలయాలు

- బలహీన వర్గాల విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించాలనే ఉన్నత లక్ష్యంతో ప్రభుత్వం 1001 గురుకుల విద్యాలయాలను అందుబాటులోకి తెచ్చింది.
- మేలైన వసతులతో పాటూ ఇంగ్లీష్ మీడియంలో ప్రామాణిక విద్యను అందిస్తున్నది. అంత ర్జాతీయ స్థాయిలో పోటీని తట్టుకునే విధంగా విద్యార్థులకు శిక్షణనిస్తున్నది.
- గురుకుల విద్యాలయాలలో చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలలో ప్రవేశాలను సాధిస్తున్నారు.

**తెలంగాణ ఆచరిస్తున్నది.. దేశం అనుసరిస్తున్నది**

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

# అంబేద్కర్ మహా విగ్రహం ఆవిష్కరణ నేడే



గురువారం అంబేద్కర్ మనమడు ప్రకాశ్ అంబేద్కర్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్, తదితరులు

ఎత్తులో నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహా విగ్రహాన్ని,శోభాయమానంగా... తెలంగాణ సమాజంతో పాటు యావత్ దేశ ప్రజలు సంబురపడేలా గొప్పగా ఆవిష్కరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. దేశంలో ఇప్పటి వరకు ఉన్న అంబేద్కర్ విగ్రహాలోకెల్లా ఎత్తయినదిగా హైదరాబాద్‌లో నిర్మించిన ఈ స్మారకం ఖ్యాతి గడించబోతున్నది. పార్లమెంట్ ఆకారంలో 50 అడుగుల పీఠం, ఆపైన 125 అడుగుల నిలువెత్తు లోహ విగ్రహాన్ని 14వ తేదీన అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా సిఎం కెసిఆర్ ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్, స్పీకర్,మండలి చైర్మన్, రాష్ట్రమంత్రులు, ఎంపీలు,కార్పొరేషన్ చైర్మన్లు,జెడ్పీ చైర్మన్లు,మేయర్లు,ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. హుస్సేన్‌సాగర్ తీరంలో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. అమెరికాలోని స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ తరహాలో నిర్మించి పర్యాటక,విజ్ఞాన ప్రదేశంగా ప్రభుత్వం తీర్చిదిద్దింది. ఈ మేరకు రూ. 146.50 కోట్ల నిధులు కేటాయించింది. ఎన్టీఆర్ గార్డెన్‌కు ఆనుకుని దాదాపు 11.80 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. నిర్మాణ పనులకుఎ ఎస్సీ సంక్షేమ శాఖ నిధులు అందించగా, నిర్మాణ బాధ్యతను రోడ్లు,భవనాల శాఖకు అప్పగించింది. విగ్రహావిష్కరణ కార్యక్రమం కోసం ప్రభుత్వం రూ.10 కోట్లు విడుదల చేసింది.

దేశంగర్వించదగ్గ స్థాయిలో ఆంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటున్న సందర్భంలో విగ్రహావిష్కరణ అనంతరం సభ నిర్వహిస్తున్నారు. అంబేద్కర్ విగ్రహం పక్కనే సభా వేదికను ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సిఎం కెసిఆర్ విగ్రహం ఆవిష్కరిస్తారు. సభా వేదికపై సిఎం కెసిఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రకాశ్ అంబేద్కర్ ప్రసంగించనున్నారు. ఆంబేద్కర్ విగ్రహం స్థాపించాలని నిర్ణయం తీసుకున్న నాటి నుంచి కలకాలం నిలిచేవిధంగా సాంకేతికంగా,తయారీ పరంగా పకడ్బందీ చర్యలు తీసుకోవడానికి కనీసం రెండు సంవత్సరాల సమయం పట్టింది. ఇందుకు పలు దేశాలు ప్రాంతాలు తిరిగి సమాచారాన్ని సేకరించి పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతోనే రూపొందించారు. అత్యద్భుతంగా విగ్రహం రూపం ఆవిష్కృతమైంది. ప్రసన్నవదనంతో నిలుచుని ఉన్న అంబేద్కరుడు వొక తాత్విక జ్ఞానిగా అలరిస్తున్నాడు. ఈ సందర్భంగా విగ్రహ రూపశిల్పి... 98 ఏండ్ల పద్మభూషణ్, రామ్‌వంజీ సుతార్ కృషినీ సిఎం కెసిఆర్ ప్రశంసించారు.వారిని ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించనున్నారు. అత్యున్నత స్థాయిలో వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం అంటే వారి అత్యున్నత ఆశయాలను అనుసరించేందుకు నిత్యం స్పూర్తి పొందడమే. విగ్రహావిష్కరణ జరిగిన తర్వాత,రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా దేశ వ్యాప్తంగా అంబేద్కర్ అభిమానులు,సామాజికవేత్తలు,సామాన్యులు వారి సందర్శన కోసం వచ్చే అవకాశం ఉన్నందున ఈ సందర్భంగా నివాళులర్పించేందుకు విగ్రహ ప్రాంగణంలో పలు రకాల పుష్పాలను అందుబాటులో ఉంచారు. ఎండకాలం కావడంతో నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేశారు. తాగునీళ్లు,మజ్జిగ తదితర ఏర్పాట్లు చేశారు.ఈ ఏర్పాట్లన్నీ మరో నెల రోజులపాటు కొనసాగించనున్నారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ రోజు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా పూలజల్లు కురిపిస్తూ అంబేద్కర్‌కు ఘనమైన రీతిలో పుష్పాంజలి ఘటించనున్నారు. గులాబీలు,తెల్ల చామంతి,తమలపాకులతో అల్లిన భారీ పూలమాలను అంబేద్కర్ విగ్రహానికి సిఎం కెసిఆర్ వేయనున్నారు. 125 అడుగుల ఆంబేద్కర్ విగ్రహానికున్న భారీ పరదాలను తొలగించేందుకు,నిలువెత్తు పూలమాలను అలంకరించడానికి అతి పెద్ద క్రేన్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బౌద్ద భిక్షవులను మాత్రమే ఆహ్వానించి వారి సాంప్రదాయ పద్ధతిలోనే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రతి నియోజకవర్గం నుంచి 300 మంది చొప్పున మొత్తం 119 నియోజకవర్గాల నుంచి 35,700 మంది అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభకు హాజరయ్యేలా మంత్రులు, ఎమ్మెల్యేలు ఏర్పాట్లు చేసుకున్నారు. ప్రజల తరలింపు కోసం 750 వరకు ఆర్టీసి బస్సులను ఆయా ప్రాంతాలకు పంపింది. దాదాపు 50వేల మంది కూర్చునేందుకు వీలుగా అవసరమైన కుర్చీలు,ఇతర సౌకర్యాలను కల్పించింది. విగ్రహావిష్కరణ సభకు హాజరయ్యే ప్రజల కోసం లక్ష స్వీట్ ప్యాకెట్లు,లక్షన్నర సల్ల ప్యాకెట్లు,లక్షన్నర వాటర్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచారు. హైదరాబాద్‌కు చేరుకునే లోపే 50కి.మీ. దూరంలోనే సభకు వచ్చిన ప్రజల కోసం భోజనం ఏర్పాట్లు చేశారు. అంబేద్కర్‌కు సంబంధించిన పాటలను మాత్రమే పాడుతూ ఆ మహనీయునికి తెలంగాణ సాంస్కృతిక శాఖ నీరాజనం అర్పించనుంది. అంబేద్కర్ ముని మనుమడు ప్రకాశ్ అంబేద్కర్‌ను మాత్రమే ఒకే ఒక ముఖ్య అతిథిని ఆహ్వానించారు. ప్రకాశ్ అంబేద్కర్ గురువారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఆయనను సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎయిర్‌పోర్టులో రిసీవ్ చేసుకున్నారు.

## 10 వేలు దాటిన కరోనా కొత్తకేసులు

ప్రస్తుతంక్రియాశీలకేసులు 44,998కి చేరాయి. మొత్తంకేసుల్లో 0.10 శాతంగా ఉన్నాయి. దేశంలో రికవరీరేటు 98.71శాతం ఉండగా కరోనా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. దేశంలో కొవిడ్ స్థానికంగా వ్యాప్తిచెందే రోగాలస్థాయికి చేరుకున్నదని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలో మరో పదినుంచి 12రోజులపాటు కేసుల ఉధృతి కొనసాగుతుందని తర్వాత తగ్గుముఖం పడుతుందని చెపుతున్నారు. ఒమిక్రాన్, దాని ఉపవేరియంట్ ఎక్స్ బిబి.1.16 కారణంగా కేసుల పెరుగుదల వేగంగా ఉన్నా వైరస్ తీవ్రత తక్కువగా ఉందని వెల్లడించారు. ఫిబ్రవరిలో 21.6శాతంగా ఉన్న ఈ వేరియంట్ మార్చినాటికి 35.8శాతానికి చేరింది. అయితే ఆసుపత్రుల్లో చేరికలు ఎక్కువ నమోదుకావడంలేదు. దేశంలో కొవిడ్ వైరస్ ఎండెమిక్ దశలోకి వెళుతోంది. వచ్చే 10నుంచి 12రోజులు కొత్తకేసులు పెరుగుతాయి. తర్వాతనుంచి వైరస్ వ్యాప్తి తగ్గతుందని కేసులు కూడా భారీగా తగ్గుతాయని, వైద్యరంగ నిపుణులుప్రకటించారు. అయితేకేసులు మళ్లీ పెరుగుతుండటంతో కరోనా కట్టడికి కొన్ని రాష్ట్రాల్లో మాస్క్‌లు తప్పనిసరి నిబంధనలు మళ్లీ అమలుకు తెచ్చాయి కేంద్రప్రభుత్వం కూడా అప్రమత్తం అయింది. కరోనా మరణాలు కూడా 1.19శాతంగా ఉన్నాయి.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:13/04/23

| DAY - SINGAM SERIES Dr No:182 | DAY - KUIL SERIES Dr No:182 |
|---|---|
| 1st Prize Rs.100000/- 465575 | 1st Prize Rs.100000/- 158762 |
| 2nd Prize Rs.7000/- 85135 | 2nd Prize Rs.7000/- 24970 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08471 10361 32081 39186 51144 | 10752 10771 33331 44557 50577 |
| 76518 76680 82606 88298 89323 | 66100 71306 74402 91271 91871 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0880 0909 1944 2357 3877 3883 4139 | 0735 2649 3247 6144 6784 7406 8177 |
| 5229 5997 9961 | 9656 9781 9794 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0201 1411 4561 6500 7444 7799 8071 | 1260 1262 3376 3930 5093 7073 7334 |
| 9276 9860 9878 | 7838 8032 8459 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0096 1553 2928 3936 5393 7040 8640 | 0032 1635 2457 4395 5808 7355 8638 |
| 0107 1595 2972 4040 5454 7041 8712 | 0056 1745 2548 4437 5813 7410 8816 |
| 0269 1643 2996 4295 5479 7092 8729 | 0096 1793 2619 4532 6176 7483 8829 |
| 0342 1711 3012 4343 5511 7162 8937 | 0357 1889 2690 4573 6253 7506 8838 |
| 0381 1749 3052 4451 5534 7164 9159 | 0457 2002 2867 4653 6378 7629 8929 |
| 0444 1799 3136 4459 5557 7401 9165 | 0770 2078 2916 4732 6416 7717 9035 |
| 0456 1994 3266 4473 5798 7456 9190 | 0828 2092 3017 4773 6527 7860 9049 |
| 0507 2100 3368 4498 6108 7580 9255 | 0855 2155 3114 5219 6643 7994 9111 |
| 0685 2312 3373 4686 6129 7681 9554 | 0893 2173 3140 5275 6677 8091 9481 |
| 1005 2472 3414 4747 6282 7803 9817 | 1017 2232 3540 5360 6888 8186 9963 |
| 1024 2512 3627 4870 6620 7910 | 1060 2256 3783 5462 7032 8278 |
| 1108 2555 3630 4939 6646 8110 | 1171 2319 3794 5464 7042 8357 |
| 1141 2645 3650 5214 6689 8177 | 1447 2362 4228 5500 7102 8415 |
| 1305 2697 3725 5255 6759 8458 | 1519 2416 4302 5545 7109 8563 |
| 1431 2712 3856 5266 7007 8606 | 1610 2438 4328 5796 7113 8582 |

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:13/04/23

| DAY - ROSA SERIES Dr No:182 | DAY - DEAR SERIES Dr No:182 |
|---|---|
| 1st Prize Rs.100000/- 769148 | 1st Prize Rs.100000/- 384957 |
| 2nd Prize Rs.7000/- 44276 | 2nd Prize Rs.7000/- 51485 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04125 08666 19538 21072 35229 | 04026 09312 27466 34733 46355 |
| 72686 83771 83910 85241 98043 | 48854 53140 55506 75671 77260 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1598 2502 2675 3821 4185 5144 6927 | 0434 0869 1391 2621 4656 7381 8098 |
| 8372 8711 9091 | 8210 8371 8598 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0434 5091 6288 6455 6641 7193 8188 | 0819 1701 2998 4389 5030 5854 8088 |
| 8455 9072 9548 | 8629 8855 8922 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0024 1290 3235 5047 6590 7541 8965 | 0006 1258 2645 4604 5888 7503 9226 |
| 0232 1401 3425 5148 6689 7631 9152 | 0195 1499 2838 4650 5935 7506 9233 |
| 0240 1513 3499 5225 6696 7876 9175 | 0222 1637 3288 4675 5946 7528 9234 |
| 0266 1580 3546 5355 6700 7892 9218 | 0236 1655 3329 4883 5960 7768 9362 |
| 0320 1635 3596 5419 6771 8060 9226 | 0255 1656 3397 4960 5980 7809 9384 |
| 0413 2132 3717 5601 6859 8071 9336 | 0272 1677 3417 4973 6099 7961 9484 |
| 0421 2181 3736 5817 6901 8231 9586 | 0278 1763 3436 4978 6365 8215 9526 |
| 0442 2230 4014 5964 6967 8321 9742 | 0336 1838 3501 5027 6572 8240 9804 |
| 0793 2452 4158 6043 7191 8347 9783 | 0483 2106 3666 5047 6602 8291 9844 |
| 0923 2646 4281 6091 7198 8513 9790 | 0527 2132 3700 5114 6803 8403 9967 |
| 0960 2932 4421 6153 7267 8617 | 0556 2172 3731 5421 6820 8458 |
| 0974 2998 4444 6269 7278 8778 | 0592 2242 3756 5562 6940 8722 |
| 1016 3014 4481 6308 7306 8845 | 0614 2382 3926 5634 7073 8844 |
| 1083 3016 4897 6333 7335 8881 | 1069 2448 3978 5645 7087 8974 |
| 1125 3155 4936 6386 7425 8884 | 1169 2504 4594 5862 7189 9060 |

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:13/04/23

| DAY - THANGAM SERIES Dr No:182 | DAY - VAIRAM SERIES Dr No:41 |
|---|---|
| 1st Prize Rs.100000/- 817426 | 1st Prize Rs.50000/- 321735 |
| 2nd Prize Rs.7000/- 75152 | 2nd Prize Rs.7000/- 01814 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09289 39884 40787 41582 47089 | 02647 04440 24916 32685 33476 |
| 53447 59987 66591 69843 71711 | 48419 50685 78815 83019 90401 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0580 0635 1302 2378 2459 3331 5606 | 1287 1375 1791 3538 4346 4579 5093 |
| 9487 9783 9880 | 6348 7964 9561 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0352 0767 0821 2266 3352 4377 7223 | 2943 3173 4015 6778 6844 7864 8908 |
| 7437 9441 9933 | 9678 9775 9969 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0064 1367 3147 4319 5910 7021 8620 | 0094 2006 2920 4243 6148 7416 9191 |
| 0083 1413 3368 4497 6091 7042 8652 | 0480 2076 2946 4491 6317 7504 9244 |
| 0129 1499 3548 4659 6163 7063 8965 | 0489 2163 3248 4506 6403 7705 9274 |
| 0242 1658 3554 4664 6296 7120 9029 | 0588 2213 3252 4529 6449 7862 9524 |
| 0374 1680 3564 4746 6329 7203 9218 | 0809 2249 3280 4703 6497 7878 9609 |
| 0492 1765 3587 4782 6382 7211 9675 | 0838 2295 3449 4907 6638 7926 9670 |
| 0511 1872 3626 4825 6461 7466 9745 | 0877 2299 3471 5170 6699 8057 9802 |
| 0627 2036 3895 4903 6464 7515 9869 | 0942 2363 3636 5498 6828 8093 9810 |
| 1035 2115 3951 5204 6490 7534 9881 | 1141 2485 3696 5509 6922 8484 9911 |
| 1072 2310 4069 5406 6508 7665 9967 | 1467 2526 3796 5512 7052 8628 9932 |
| 1114 2387 4085 5450 6555 7962 | 1808 2537 3802 5701 7160 8755 |
| 1169 2604 4096 5602 6634 8002 | 1855 2574 4044 5833 7232 8783 |
| 1303 2785 4139 5623 6813 8478 | 1874 2591 4087 6001 7302 8851 |
| 1323 2852 4176 5723 6845 8482 | 1926 2787 4109 6041 7370 8980 |
| 1331 2854 4195 5902 6981 8611 | 1942 2908 4182 6122 7391 9183 |

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:13/04/23

| DAY - NALLANERAM SERIES Dr No:182 | DAY - MANI SERIES Dr No:41 |
|---|---|
| 1st Prize Rs.50000/- 624868 | 1st Prize Rs.50000/- 355617 |
| 2nd Prize Rs.7000/- 87387 | 2nd Prize Rs.7000/- 22949 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00962 07669 12409 23721 27247 | 00021 02979 13247 16450 20920 |
| 44494 59060 59129 82748 82859 | 27921 43902 70996 91186 96296 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1374 1523 2150 3086 5550 5814 6302 | 0100 0755 2063 3028 4697 5318 5911 |
| 7731 7832 9797 | 6281 6534 8191 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0156 0930 3010 3566 5362 5817 6333 | 0670 1141 1238 2421 2868 3663 5901 |
| 6483 9118 9489 | 7798 8501 9601 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0351 1747 3712 4564 6104 7508 8785 | 0157 1365 2532 3922 5450 6981 8498 |
| 0448 1849 3759 4908 6380 7642 8881 | 0268 1595 2667 3931 5463 6986 8842 |
| 0631 2223 3804 5096 6479 7700 9074 | 0281 1769 2781 3935 5481 7311 9085 |
| 0701 2226 3857 5118 6502 7782 9139 | 0296 1845 3047 4060 5495 7345 9242 |
| 0886 2234 3881 5134 6535 7950 9504 | 0334 1878 3091 4200 5785 7412 9325 |
| 0951 2243 3942 5152 6553 7962 9513 | 0355 1899 3159 4232 5888 7446 9354 |
| 0990 2283 3955 5432 6791 7994 9523 | 0364 1919 3170 4241 5960 7489 9787 |
| 1076 2298 3991 5447 6812 8066 9560 | 0374 1951 3176 4267 6042 7620 9816 |
| 1163 2634 4013 5521 6919 8098 9801 | 0459 2000 3250 4268 6213 7787 9911 |
| 1284 3299 4069 5535 7115 8188 9938 | 0742 2010 3302 4391 6385 7850 9918 |
| 1416 3348 4071 5601 7192 8248 | 0904 2130 3362 4483 6390 7892 |
| 1519 3524 4105 5785 7235 8419 | 0912 2156 3709 4662 6414 8058 |
| 1587 3532 4323 5875 7273 8535 | 0943 2199 3798 5114 6514 8174 |
| 1606 3541 4333 5904 7285 8550 | 1253 2351 3815 5402 6606 8266 |
| 1627 3701 4505 5924 7349 8775 | 1319 2396 3855 5436 6875 8346 |

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:13/04/23

| DAY - KUMARAN SERIES Dr No:182 | DAY - VISHNU SERIES Dr No:182 |
|---|---|
| 1st Prize Rs.50000/- 172920 | 1st Prize Rs.50000/- 152711 |
| 2nd Prize Rs.7000/- 65116 | 2nd Prize Rs.7000/- 32302 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02739 09290 25417 28863 30482 | 11067 12920 16530 22890 26670 |
| 31251 57098 64215 79431 97478 | 26884 34977 63728 80113 95511 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0742 0831 1551 3145 4818 5571 6289 | 0463 0741 1971 2650 4079 4443 6112 |
| 7865 8673 9161 | 6624 7374 9975 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0030 0147 1324 1443 6413 6568 6570 | 0339 0508 0698 1115 1881 2230 4506 |
| 7373 7977 8094 | 7269 7851 7993 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0145 1240 3442 4803 6407 7680 8835 | 0019 1929 3338 4215 5671 6607 8238 |
| 0284 1271 3517 4891 6516 7775 8912 | 0140 2049 3341 4246 5706 6991 8262 |
| 0395 1308 3521 5031 6549 7904 8995 | 0156 2306 3344 4317 5793 7093 8728 |
| 0399 1682 3572 5110 6582 8007 9001 | 0271 2405 3401 4445 5808 7100 8780 |
| 0515 1740 3635 5160 6699 8069 9071 | 0363 2417 3414 4494 5855 7155 8818 |
| 0571 1754 3658 5205 6954 8075 9212 | 0504 2452 3493 4612 6096 7170 9051 |
| 0625 2091 3776 5465 6976 8097 9242 | 0743 2460 3543 4661 6215 7213 9163 |
| 0712 2200 4071 5573 6978 8171 9298 | 0849 2957 3635 4736 6282 7311 9340 |
| 0745 2363 4076 5616 7013 8186 9592 | 1104 2995 3659 4765 6288 7397 9647 |
| 0886 2373 4358 5674 7104 8188 9860 | 1172 3027 3664 4830 6348 7473 9825 |
| 1034 2600 4412 5682 7186 8271 | 1286 3093 3700 5148 6417 7531 |
| 1035 2901 4587 5733 7352 8578 | 1356 3193 3767 5170 6462 7708 |
| 1115 3015 4619 5867 7391 8599 | 1448 3221 3851 5440 6478 7873 |
| 1138 3237 4781 6005 7628 8638 | 1603 3264 4012 5494 6515 7991 |
| 1206 3326 4785 6399 7642 8694 | 1922 3330 4148 5565 6556 8015 |

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:13/04/23

| SWARNALAXMI SERIES Dr No:182 | DAY - LION SERIES Dr No:41 |
|---|---|
| 1st Prize Rs.50000/- 831438 | 1st Prize Rs.50000/- 139846 |
| 2nd Prize Rs.7000/- 64987 | 2nd Prize Rs.7000/- 74782 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18639 29209 31144 42739 53287 | 17305 17765 28944 39176 41936 |
| 64734 75528 86396 86618 97316 | 52688 63453 74220 85378 96825 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0953 2594 3306 3624 5797 5889 6379 | 0210 0728 2533 4522 4783 6018 6514 |
| 6757 8521 9313 | 6997 7693 8520 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1467 2043 2540 3694 5405 6305 6329 | 0398 4089 4332 5899 6040 6048 6096 |
| 6552 7933 9553 | 6799 7861 8410 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 1389 2782 4712 6085 7575 9005 | 0053 1108 2475 4369 5759 7188 8274 |
| 0054 1423 2884 4860 6167 7626 9023 | 0273 1178 2510 4487 5866 7234 8341 |
| 0128 1565 2941 5001 6399 7704 9196 | 0364 1375 2530 4821 6202 7318 8802 |
| 0292 1568 2966 5096 6444 7765 9347 | 0472 1579 2568 4981 6444 7418 9255 |
| 0444 1577 3089 5121 6641 7910 9362 | 0489 1583 2759 5050 6477 7477 9285 |
| 0546 1753 3364 5330 6665 7974 9682 | 0491 1663 2965 5136 6551 7569 9312 |
| 0593 1808 3526 5361 6714 8167 9869 | 0524 1782 2973 5155 6590 7576 9596 |
| 0602 1828 3545 5628 6828 8393 9898 | 0756 1791 3114 5249 6762 7601 9710 |
| 0616 2020 4205 5784 6902 8479 9944 | 0772 1862 3378 5368 6797 7652 9782 |
| 0622 2106 4243 5787 6953 8571 9945 | 0927 2111 3416 5415 6901 7662 9841 |
| 0659 2115 4352 5914 6964 8629 | 0928 2123 3546 5505 6920 7928 |
| 0782 2131 4400 5923 7042 8725 | 0958 2195 3621 5521 6975 7938 |
| 1039 2218 4512 6016 7285 8759 | 0983 2349 3682 5622 7053 7961 |
| 1181 2279 4550 6022 7290 8957 | 1008 2359 3949 5658 7144 8092 |
| 1381 2430 4579 6053 7291 8982 | 1012 2437 4213 5738 7179 8093 |

# భాషా పండితులకు ఏదీ 'మూల్యాంకనం'!

అనే పేరుతో 3 సంవత్సరాల అనుభవం ఉన్నప్పటికీ వారికే ఎస్ఎస్‌సీ తెలుగు జవాబుపత్రాల మూల్యాంకనం బాధ్యతలను అప్పగిస్తున్నారు. ఏదైనా జిల్లాలో ఎక్కువ జవాబు పత్రాలు వచ్చి.. అక్కడ స్కూల్ అసిస్టెంట్స్‌కు సరిపడా లేకపోతే.. అప్పుడు మాత్రమే భాషా పండితులకు మూల్యాకంనానికి అవకాశం కల్పిస్తున్నారు పాఠశాల విద్యా శాఖ అధికారులు. భాషా పండితులను అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ అవి అమలు కాకుండా.. కోర్టు కేసులతో పెండింగ్‌లో ఉన్నాయి. భాషా పండితులను అప్‌గ్రేడ్ చేయరు కానీ.. వారి సేవలు మాత్రం వారి జాబ్ చాట్‌కు భిన్నంగా 9, 10వ తరగతి విద్యార్థులకు బోధన చేయడానికి పాఠశాల విద్య శాఖ ఉన్నతాధికారులు వినియోగించుకుంటున్నారు. కొద్ది రోజుల క్రితం ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులకు సంబంధించిన విషయంలో భాషా పండితులను అప్‌గ్రేడ్ చేయకుండా పదోన్నతులకు షెడ్యూల్ జారీ చేయడంతో రాష్ట్రంలోని పండితుల జేఏసీగా ఏర్పడి తమకు కూడా పదోన్నతులు కల్పించాలని.. లేకపోతే తాము 9, 10 తరగతుల వారికి పాఠాలు బోధించబోమని పాఠశాల ప్రధానోపాధ్యాయుల నుంచి.. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి వరకు విజ్ఞప్తి చేసి వారు విధులను బహిష్కరించారు. దీంతో 9, 10 తరగతుల వారికి పాఠాలు బోధించడం లేదనే కారణంతో రాష్ట్రంలో ముగ్గురు భాషా పండితులను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారులు(డీఈవో) ఉత్తర్వులు జారీ చేశారు.

**వార్షిక పరీక్షల్లోనూ మూల్యాంకనానికి అవకాశమివ్వాలి: చక్రవర్తుల శ్రీనివాస్**

పాఠశాలల్లో 9, 10 తరగతుల వారికి పాఠాలు బోధించచడంతోపాటు.. ప్రీఫైనల్ వరకు మూల్యాంకనం తామే నిర్వహిస్తున్నామని.. కానీ వార్షిక పరీక్షల్లో మాత్రం తమకు అవకాశం ఇవ్వడం లేదని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని, పాఠశాల విద్య శాఖ ఉన్నతాధికారులను కోరుతున్నారు. 10వ తరగతి బోధనానుభవం(హ్యాడ్లింగ్ సీనియారిటీ) ఆధారంగా మూల్యాంకనం ఉత్తర్వులు ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. స్కూల్ అసిస్టెంట్ స్థాయి ఉపాధ్యాయులు మూల్యాంకనంలో తక్కువ పడినప్పుడు మాత్రమే అవకాశం ఇచ్చే దాటవేత చేతలను మానుకోవాలన్నారు. బోధనానుభవమే మూల్యాంకనానికి ఉపాధ్యాయుల ఎంపికకకు ప్రాతిపదిక కావాలని డిమాండ్ చేశారు.

# విశాఖ నుంచి హైదరాబాద్ దాకా 'ఉక్కు'సెగ

బిఆర్ఎస్, కర్మాగారం కార్మికులు, ఎపి ప్రజల విజయమని ఆయన స్పష్టం చేశారు. తమపై ఇష్టం వచ్చినట్లు ఏపీ నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారని, తమ జోలికి రాకపోతేనే వారికి మంచిదని ఆయన హితవు పలికారు. అయితే దీనిపై ఎపి మంత్రులు ఘాటుగానే స్పందించారు. మంత్రి సిదిరి అప్పలరాజు కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేస్తూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. హరీష్‌రావును ఉద్దేశించి మట్లాడుతూ నువ్వేమో మంత్రివి, మీ మామ గారు ముఖ్యమంత్రి, ఆయన కొడుకు ఒక మంత్రి, తెలంగాణ మీ జాగీరా అని ప్రశ్నించారు. ప్రాంతీయతను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. మా ఆంధ్ర వాళ్లు తెలంగాణకు రావడం మానేనస్తే అక్కడేమీ ఉండదని, అడుక్కోవడం ఒక్కటే మిగులుతుందని అన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ తాము ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు అనుకూలంగా లేమని, కేంద్రంతో ఇప్పటికే తమ నేతలు, ముఖ్యమంత్రి పలుమార్లు చర్చించడం జరిగిందని అన్నారు. అయినా తెలంగాణను వదిలిపెట్టి ఆంధ్రకు సంబంధించిన అంశాల్లో జోక్యం చేసుకోవడానికి వారికి ఏ పని అని ప్రశ్నించారు. మంత్రులు పేర్నినాని, కారుమూరు నాగేశ్వరరావులు కూడా తెలంగాణ మంత్రల తీరును విమర్శించారు. సింగరేణి వల్ల విశాఖ ఉక్కుకు ఎటువంటి ప్రయోజనం ఉండదని ఏపీ నేతలు పేర్కొంటున్నారు. సింగరేణిలో లభించే బొగ్గు కేవలం థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్‌లకు మాత్రమే ఉపయోగపడుతుందని, ఇది స్టీల్ ప్లాంట్‌కు ముడి సరుకుగా పడదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విడుదల చేసి టెండర్ నోటీసుల్లో వర్కింగ్ క్యాపిటల్‌ను సర్దుబాటు చేయడం కాని, ముడి సరుకును ఇవ్వడం ద్వారా గాని బిడ్డింగ్‌లో స్పష్టంగా పేర్కొంది. వివిధ సంస్థలు పెట్టిన పెట్టుబడికి ప్రతిగా స్టీల్‌ను ఇస్తామని కూడా పేర్కొంది. అయితే ఇక్కడ స్టీల్‌ను ఏ ధరకు ఇస్తామన్న స్పష్టత కూడా లేదు. తెలంగాణ సింగరేణి ఇచ్చే బొగ్గు ఉపయోగపడదని, నిధులు సమకూర్చే స్థాయి ఆ సంస్థకు లేదని వైఎస్సార్సీపీ నేతలు వాదిస్తున్నారు. మరోపక్క కేంద్ర ఉక్కు శాఖ మంత్రి ఫగ్గల్‌సింగ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కేవలం రాజకీయ ఎత్తుగడగా మాత్రమే బిడ్డింగ్‌లో పాల్గొనడానికి ఆసక్తి చూపుతోందని అన్నారు. కాగా తాము ప్రైవేటీకరణ విషయంలో ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదని, మీడియా తప్పుగా అర్థం చేసుకుందని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి ఫగ్గల్ సింగ్ చెప్పినట్లు స్టీల్‌ప్లాంట్ కార్మిక వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే ప్రైవేటీకరణ విషయంలో ముందుకు వెళ్లడం లేదని కాని, మంత్రి వ్యాఖ్యలను ఖండిస్తూ కాని ఇటు కేంద్రం, బిజెపీ అధిష్టానం ఎటువంటి ప్రకటన చేయలేదు. కాగా ఈ అంశంపై దురుసుగా ప్రవర్తించవద్దని ఎపి ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి కొందరికి మౌఖిక సందేశాలు వెళ్లినట్లు తెలుస్తోంది. ప్రధానంగా మంత్రి సిదిరి అప్పలరాజు చేసిన వ్యాఖ్యలపై సిఎంవో కార్యాలయం అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ విషయాన్ని ఇక్కడితో ముగించాలని సిఎంవో కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారికంగా ఎటువంటి ప్రకటన వెలువడలేదు. పార్టీలోని కొందరు నేతలు ఈ విషయాన్ని వ్యక్తం చేస్తున్నారన్న సందేశం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.



గురువారం న్యూఢిల్లీలో నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో నియామక పత్రాలు అందజేస్తున్న కేంద్ర మంత్రి జితేందర్‌సింగ్

# కెసిఆర్ పాలనలో రూల్స్ తుంగలోకి..

ఇవ్వలేమని ఇప్పటి ప్రభుత్వం తేల్చే చెప్పిందన్నారు. 2014లో తెలంగాణ ఏర్పాటు తరువాత మంత్రీ డెవలప్స్ తిరిగి అదనపు ఫ్లోర్ల అనుమతి కోసం ప్రయత్నాలు ప్రారంభించి, 2016లో జి+7 ఫ్లోర్లకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసిందన్నారు. 2018లో మంత్రీ దరఖాస్తుకు మోక్షం లభించిందని, అంతటిలో తృప్తిపడక తిరిగి 2021లో మరో ఐదు ఫ్లోర్లకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేయగా, 2022లోన కెసిఆర్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు.

ఈ ప్రాజెక్టులో ఒక్కో అపార్టుమెంట్ సగటున 8000 ఎస్ఎఫ్టీతో నిర్మాణం చేపడుతున్నారు. ఇట్లా 200 అపార్ట్‌మెంట్లు నిర్మిస్తున్నారు. ఇంత లగ్జరీ సుమారు రూ.20కోట్లకు అపార్ట్‌మెంట్ కొనుగోలు చేస్తున్నారన్నారు. అపార్ట్‌మెంట్ కొనుగోలు చేసే వాళ్ల ఇంటికి కనీసం 5 కార్లు ఉంటాయి. ఆ లెక్కన వేసుకుంటే మొతత్తం 1000 కార్లు ఈ నిర్మాణంలో ఉంటాయన్నారు. ఈ వెయ్యి కార్లు ఉదయం ఒకేసారి బయటకు వస్తే పరిస్థితి ఊహించుకోవచ్చునన్నారు. కెబిఆర్ పార్కు ఉదయం ఒకేసారి బయటకు వస్తే పరిస్థితి ఊహించుకోవచ్చునన్నారు. కెబిఆర్ పార్కు 120 గజాల వరకు ఎలాంటి నిర్మాణాలు చేసుకూడదనే నిబంధనలు ఉందని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. పార్కును ఆనుకుని 15 అంతస్తుల బిల్డింగ్ నిర్మిస్తున్నారని తెలిపారు. కెబిఆర్ పార్కు దగ్గరకు వచ్చే వాకర్స్ అసోసియేషన్ ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయాలని కోరారు. ఆనుకోని ప్రమాదాలు జరిగితే భూమి లోపల ఉండే ఐదంతస్తుల నుంచి ఎవరైనా బయటకు వస్తారా అంటూ ప్రశ్నించారు. కెటిఆర్ నగరాన్ని విధ్వంసం చేసి హైదరాబాద్ నగరచరిత్రను కనుమరుగు చేస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో మీరు తవ్విన గోతుల్లోనే మిమ్మల్ని పాతిపెడతామంటూ రేవంత్‌ఘాటు విమర్శలు చేశారు. బిఆర్ఎస్ ఆంధ్రానే దిక్కని ఆపై బంగాళాఖాతమేనని రేవంత్ అన్నారు. తనని రాజకీయ విమర్శలు కాదని, నగర భవిష్యత్తు కోసమే తన తపన అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కల్వకుంట్ల కుటుంబ స్వార్థానికి నగరం బలవుతుందన్నారు. నిజాం కాలం నాటి భవనాలను కూల్చేందుకు ఎందుకు అనుమతి ఇస్తున్నారని, యువరాజును ప్రసన్నం చేసుకునేందుకు అక్రమ సంపాదన, కెబిఆర్ పార్కులో పువ్వు తెంపినా శిక్షించేందుకు చట్టాలు ఉన్నాయని తెలిపారు.

**నేడు మంచిర్యాలలో సత్యాగ్రహ దీక్ష**

రేపు మంచిర్యాలలో రాహుల్‌పై అనర్హత వేటుకు నిరసనగా సత్యాగ్రహ ఆదీక్ష నిర్వహిస్తున్నాం. దీక్షకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# రెండు రోడ్డు ప్రమాదాల్లో 10మంది మృతి

ముజఫర్‌నగర్, హర్యానాలోని యమునానగర్ జిల్లాలకు చెందినవారు. గాయపడినవారిలో ఈ రెండు జిల్లాలకు చెందినవారితోపాటు పంజాబ్‌కు చెందినవారు కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

మరో ప్రమాదం కురల్‌గఢ్‌కు 5 కిలోమీటర్ల దూరంలోని గర్హిమన్సోవాల్ అనే గ్రామం సమీపంలో జరిగింది. లూధియానా జిల్లా బోదల్ గ్రామానికి చెందిన భక్తులు ట్రాక్టర్ ట్రాలీలో వస్తుండగా అది వాగులోకి పడిపోయింది. దాని వెనకాలే వస్తున్న వాటర్ ట్యాంకర్ కూడా వాగులోకి పడిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు చనిపోగా, 11మంది గాయపడ్డారు. ఈ రెండు ఘటనల్లోనూ గాయపడినవారిని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల కుటుంబాలకు పంజాబ్ ప్రభుత్వం రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. రెండో ప్రమాదంలోని యాత్రికులు కూడా గురు రవిదాస్ ఆలయానికి వెళ్తున్నవారేనన్నది గమనార్హం.

## వారం - వర్జ్యం

14-4-2023 శుక్రవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తె అశ్వని
నవమి రా.09-52; ఉత్తరాషాఢ ఉ.08-07
వర్జ్యం ఉ.11-50 ల 01-19
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృషభం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**మిథునం:** విద్యార్థులకు అధిక శ్రమ. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** రుణాలు చేస్తారు. డ్రైవింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండండి.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్యంగా ఉంటుంది.

**కన్య:** ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. విద్యార్థులకు శుభ యోగం.

**తుల:** ముఖ్యమైన పనుల్లో ప్రతికూలతలుంటాయి. శుభ యోగం.

**వృశ్చికం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. సంతాన ప్రాప్తి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** వృత్తి వ్యాపారస్తులకు సామాన్యం. రుణాలు తీరుస్తారు.

**కుంభం:** జాయింటు వ్యవహారాలు పరిష్కారమవుతాయి.

**మీనం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఆరోగ్య సలహాలు పాటించండి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## నాకు అవమానం

చేసి విషెస్ చెప్పానని, నన్ను పిలిచి మాట్లాడితే బాగుండునని పించిందన్నారు. చాలా మంది నేతలుపార్టీ నుంచి బయటకు వస్తారన్నారు. తనపై సోషల్ మీడియాలో ప్రచారాలు చేశారన్నారు. తాను ఏ రోజు పార్టీ గీత దాటలేదన్నారు. రేవంత్ వెలుమ కమ్యునిటీ మీద మాట్లాడినప్పుడు మాత్రమే నేను మాట్లాడలేదన్నారు. ఇప్పటికీ రేవంత్‌రెడ్డి అంటే అభిమానం అని, సీనియర్ల మీటింగ్ నా ఇంట్లో ఉంటే దిగ్విజయ్ కోరిక మేరకు వాయిదా దేశాం అన్నారు. జనరల్ సెక్రటరీ మార్చమని మేము ఎప్పుడు కోరలేదన్నారు.

# ధీరోదాత్తుడు అంబేద్కర్

సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 13:** కష్టంతో కూడుకున్న ఎంతటి సుదీర్ఘమైన ప్రయాణమైనా చిత్తశుద్ధితో,పట్టుదలతో కొనసాగిస్తే గమ్యాన్ని చేరుకోవడం ఖాయమని, ఈ క్రమంలో ఎదురయ్యే అడ్డంకులను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలనే తాత్వికతకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితమే నిదర్శనమని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు తెలిపారు. వర్ణం,కులం పేరుతో వివక్షను,అంటరానితనం అనే సామాజిక దురాచారాన్ని చిన్నతనం నుంచే ఎదుర్కొన్నా... ఏనాడూ వెనకడుగు వేయని ధీరోదాత్తుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని సిఎం కొనియాడారు. ఆత్మ న్యూనతకు, దుర్బలత్వానికి గురయ్యే ఆలోచనల్లో కూరుకుపోకుండా,గొప్పగా ఆలోచనలు చేస్తూ గెలుపు శిఖరాలకు చేరుకున్న విశ్వమానవుడు అంబేద్కర్ అని సిఎం అన్నారు. సమాజంలో నెలకొన్న అజ్ఞానాంధకారాలను చీల్చుకుంటూ జ్ఞానపు వెలుగులు విరజిమ్మిన ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని సిఎం కెసిఆర్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా,దేశగమనాన్ని మార్చడంలో వారు పోషించిన పాత్రను, జాతికి అందించిన సేవలను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132 జయంతి సందర్భంగా సిఎం కెసిఆర్ స్మరించుకున్నారు. సమస్త శాస్త్రాలను ఔపోసన పట్టిన అంబేద్కర్... ప్రజాస్వామ్యం,వర్ణ నిర్మూలన, అంటరానితనం,మత మార్పిడులు,స్త్రీల హక్కులు,మతం,ఆర్థిక సంస్కరణలు,చరిత్ర, ఆర్థిక వ్యవస్థతో పాటు అనేక అంశాలపై చేసిన రచనలు,ప్రసంగాలు,విమర్శలు యావత్ ప్రపంచాన్ని ఆలోచింప చేశాయని సిఎం అన్నారు. అసమానతలు లేని,ఆధునిక భారతదేశాన్ని ఆవిష్కరించేందుకు,సమస్త వ్యవస్థల్లో సమాన హక్కుల కోసం తన జీవితకాలం పరితపించిన ఆదర్శమూర్తి అంబేద్కర్ అని సిఎం కెసిఆర్ అన్నారు.

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

ఖమ్మం

fb.com/vaartha

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

14-4-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 73 పేజీలు : 10+4 వెల : 6.50

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM



# అంబేద్కర్ మహా విగ్రహం ఆవిష్కరణ నేడే

## హెలికాప్టర్ ద్వారా పూల జల్లుతో ఘనంగా పుష్పాంజలి

అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా 125 అడుగుల ఎత్తున సచివాలయం వద్ద నిర్మించిన అసాధారణ లోహ విగ్రహం

మధ్యాహ్నం 2.30కి ఆవిష్కరించనున్న సిఎం కెసిఆర్

11.80 ఎకరాల స్థలంలో రూ.146.50 కోట్లతో నిర్మాణం

విగ్రహ రూపశిల్పి 'పద్మభూషణ్' రామ్‌వంజి సుతార్

రాజ్యాంగ నిర్మాత మనుమడు ప్రకాశ్ అంబేద్కర్ ముఖ్య అతిథిగా రాక

భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్13:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహాశయుడు 125 అడుగుల విగ్రహావిష్కరణకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. పక్కనే నూతన సచివాలయం, ఎదురుగా తన ఆరాధ్యుడు బుద్ధుని విగ్రహం, మరోదిక్కు త్యాగాలు చేసిన అమరవీరుల స్మారక స్థూపం... వీటి నడుమ శిఖరమంత ఎత్తున నిలిచిన అంబేద్కర్ మహానుభావుడు. నిత్యం చైతన్యపరుస్తూ పాలక వ్యవస్థకు నిత్య స్ఫూర్తివంతమైన దారి చూపుతాడనే విధంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటైంది. ఆవిష్కరణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. దూరదృష్టితో అనేక చర్చల అనంతరం, ప్రత్యేక రాష్ట్రాల కోసం, ఆర్టికల్ 3ని రాజ్యాంగంలో ప్రత్యేక శ్రద్ధతో రూపొందించి పొందుపరిచారు. అదేతెలంగాణ రాష్ట్రం సాకారం కావడానికి మార్గం సుగమం చేసింది. 125 అడుగుల ≫2



# విశాఖ నుంచి హైదరాబాద్ దాకా 'ఉక్కు' సెగ

## భగ్గుమన్న బిఆర్ఎస్ - వైఎస్సార్సీ

కెసిఆర్ దెబ్బ అట్టుంటది: మంత్రి కెటిఆర్

మా జోలికి వస్తే మంచిగా ఉండదు: మంత్రి హరీష్

మేం గట్టిగానే చెప్పాం: మంత్రి బొత్స

మీ కుటుంబం ప్రాంతీయ ఉగ్రవాదులు: మంత్రి సిదిరి

**అమరావతి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త న్యూస్‌నెట్‌వర్క్:** విశాఖపట్నంలో స్టీల్‌ప్లాంట్‌ను ప్రవేటీకరణ చేసే దిశగా ముందుకు వెళ్లడం లేదని కేంద్ర ఉక్కుశాఖా మంత్రి ఫగ్గన్ సింగ్ విశాఖపట్నంలో వ్యాఖ్యానించడంతో రెండు తెలుగు రాష్ట్రాల మంత్రులు, నేతల మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధాలు ప్రారంభమయ్యాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయడానికి కేంద్రం పావులు కదుపుతోంది. స్టీల్‌ప్లాంట్ నిర్వహణకు మూలధన సేకరణలో భాగంగా ఆసక్తి వ్యక్తీకరణకు బిడ్లు ఆహ్వానించడంతో ఇందులో పాల్గొనేందుకు బిఆర్ఎస్ నిర్ణయించింది. ఈ బిడ్డును సాధించుకుంటే ఇటు స్టీల్‌ప్లాంట్‌ను హస్తగతం చేసుకోవడంతో పాటు రాజకీయంగా బిజెపిని దెబ్బతీసే అవకాశం ఉంటుందని భావించింది. ప్రభుత్వాలు నేరగా ఈ బిడ్డింగ్‌లో పాల్గొన కూడదు కాబట్టి తెలంగాణలోని సింగరేణి సంస్థ ద్వారా ముందుకు వెళ్లాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఉక్కుశాఖ మంత్రి ప్రైవేటీకరణ విషయంలో ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నట్లుగా వ్యాఖ్యానించడంతో తమ దెబ్బకు కేంద్రం వెనకడుగు వేసిందని బిఆర్ఎస్ పెద్ద ఎత్తున ప్రచారం ప్రారంభించింది. బిఆర్ఎస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ఏపీలో ఈ అంశంలో తొలి విజయం సాధించిందని అన్నారు. మంత్రి కేటీఆర్ కేంద్రానికి లేఖరాయడంతో పాటు స్టీల్ ప్లాంట్‌కు తెలంగాణ నుంచి అధికారుల బృందాన్ని పంపడంతో బిజెపి వెనక్కు తగ్గాల్సి వచ్చిందని ఆయన అన్నారు. తెలంగాణ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ప్రైవేటీకరణ విషయంలో తెగించి కొట్లాడాం కాబట్టే కేంద్రం తాత్కాలికంగా వెనకడుగు వేసిందని అన్నారు. కేసీఆర్ దెబ్బ అంటే అట్లుంటదని అన్నారు. మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కేసీఆర్ దెబ్బకు కేంద్రం దిగి వచ్చిందని అన్నారు. ఇది ≫2

# లీకేజి కేసులో 'లింక్' లేదా?

పరీక్ష పత్రాల లీక్ వ్యవహారం రోజుకో మలుపు

కేసు వివరాలు ఇచ్చేలా సిట్‌ను ఆదేశించాలంటూ ఇడి పిటిషన్


కౌంటర్ దాఖలు చేసిన సిట్

ఇడి విచారణకు హాజరైన శంకర్ లక్ష్మి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్13:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన టిఎస్‌పిఎస్సీ ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. ఈ క్రమంలో రంగంలోకి దిగిన ఈడీ... దర్యాప్తు ముమ్మరం చేసింది. గురువారం నాంపల్లి కోర్టులో మరో పిటీషన్ దాఖలు చేసింది. టిఎస్‌పిఎస్సీ పేపర్ లీక్ కేసులో సిట్ వివరాలు ఇవ్వకపోడంపై ఈ పిటీషన్ వేసినట్లు పేర్కొంది. మార్చి 23న కేసుకు సంబంధించిన మొత్తం 8 డాక్యుమెంట్లు ఇవ్వాలని కోరుతూ సిట్‌కు ఈడీ లేఖ రాసిన విషయం తెలిసిందే. అయినా ప్రశ్న పత్రాలు లీకేజీకి సంబంధించిన సిట్ వివరాలు ఇవ్వకపోడంతో నేడు మరోసారి ఈడీ కోర్టును ఆశ్రయించింది.

ఈ కేసును మనీ లాండరింగ్ కోణంలో దర్యాప్తు చేయాలని ఈడీ భావిస్తోంది. కేసు వివరాలు ఇచ్చేలా సిట్‌కు ఆదేశాలు ఇవ్వాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నాంపల్లి కోర్టును కోరింది. మరోవైపు ఈడీ పిటిషన్‌పై సిట్ కౌంటర్ దాఖలు చేసింది. కేసు కీలక దశలో ఉన్నందున వివరాలు ఇవ్వడం కుదరదని సిట్ వెల్లడించింది. మరోవైపు టిఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీ కేసులో ఈడీ దర్యాప్తు వేగవంతమైంది. ఈ క్రమంలో కమిషన్ అసిస్టెంట్ సెక్రటరీ సత్యనారాయణ, కాన్ఫిడెన్షియల్ సెక్షన్ అధికారి శంకరలక్ష్మీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇది వరకే నోటీసులు జారీ చేశారు. బుధ లేదా గురువారాల్లో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ప్రశ్నపత్రం కోసం ఎంత డబ్బు చేతులు మారాయి. ఆ సొమ్మంతా ఎటుపోయింది తదితర విషయాల గుట్టు తేల్చే పనిలో ఈడీ అధికారులు ఉన్నారు. ఈ క్రమంలో గురువారం శంకరలక్ష్మీ ఈడీ విచారణకు హాజరయ్యారు.

పిఎంఎల్ఏ సెక్షన్ 50 ప్రకారం శంకర్‌లక్ష్మీ వాంగ్మూలం ఈడీ రికార్డ్ చేయనుంది. టిఎస్‌పీఎస్సీ కాన్ఫిడెన్షియల్ రూమ్ ఇన్‌చార్జ్‌గా ఆమె ఉన్నారు. ప్రవీణ్, రాజశేఖర్ వాంగ్మూలాలు రికార్డు చేయనున్నట్లు తెలిపింది. ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో ఉన్న ఆ ఇద్దరినీ నలుగురు అధికారులతో కూడిన బృందం విచారిస్తుందని ఈడీ కోర్టుకు వివరించింది. ఈ విచారణ సమయంలో లాప్‌టాప్, ప్రింటర్, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని ఈడీ తన పిటిషన్‌లో కోరింది.



10 వేలు దాటిన కరోనా

# కొత్తకేసులు

30 శాతం పెరుగుదల

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** దేశంలో కరోనాకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ముందురోజుతో పోలిస్తే 38శాతం కొత్తకేసులు పెరిగాయి. గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 10వేలకుపైగా కొత్తకేసులు వచ్చాయి. ఎనిమిదినెలల విరామం తర్వాత రోజువారికేసులు పదివేలు దాటడం ఇదే మొదటిసారి. దేశంలో 2,29,958 మందికి కరోనా పరీక్షలునిర్వహించగా 10,158 మందికి వైరస్ నిర్ధారణ అయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ గురువారం వెల్లడించింది. ముందురోజు నమోదయిన 7830 కేసులతో పోలిస్తే 38శాతంమేర అధికంగా వచ్చాయని కేంద్ర ఆరోగ్యశాఖప్రకటించింది. కాగా ఇప్పటివరకూ దేశంలో 4,42,10,127 మందివైరస్ బారినపడ్డారు. రోజువారి పాజిటివిటీరేటు 4.42శాతానికి చేరుకోగావారం ప్రనాతిపదికన చూస్తే 4శాతం దాటింది. కొత్తకేసుల వ్యాప్త పెరుగుతుండటంతో క్రియాశీల కేసులు కూడా పెరిగాయి. ≫2



గురువారం న్యూఢిల్లీలో పార్టీ కండువా కప్పి మహేశ్వరెడ్డిని బిజెపిలోకి ఆహ్వానిస్తున్న నడ్డా

# కాంగ్రెస్‌లో నాకు అవమానం

## రాజీనామా చేసి బిజెపిలో చేరిన మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామ లేఖను ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పంపించారు. కాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలపై గతకొంత కాలంగా అసంతృప్తితో ఉన్న ఏలేటీ రాజీనామా చేసి గురువారం బిజెపిలో చేరారు. బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్‌తోతో భేటి అయ్యారు. అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఇతర నేతలతో కలిసి జెపి నడ్డాతో సమావేశం అయ్యారు. అనంతరం పార్టీలో చేరారు. ఈసందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ 11సంవత్సరాలు పార్టీలో నిబద్ధతగా పనిచేశారని, కావాలనే నన్ను పార్టీ నుంచి వెళ్లగొట్టేందుకు ప్రయత్నాలు చేశారు. అవమానం భరించలేక పార్టీ నుంచి వెళ్లిపోయానని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటేనని కార్యకర్తలు అంటున్నారని అన్నారు. తెలంగాణలో వచ్చే ఎన్నికలలో బిజెపి అధికారంలోకి వస్తుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు. రేవంత్‌రెడ్డికి మనమడు పుడితే ఫోన్ ≫2

# కెసిఆర్ పాలనలో రూల్స్ తుంగలోకి..

నిబంధనలకు విరుద్ధంగా 15 అంతస్తులకు అనుమతి

ధన దాహంతో హైదరాబాద్ నగరం విధ్వంసం

## రాజయ్యలా కెసిఆర్‌ను తొలగించాలి: పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ధన దాహంతో దశాబ్దాల చరిత్ర కలిగిన హైదరాబాద్ నగరంలో విధ్వంసం సృష్టిస్తున్నారని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. జుబ్లీహిల్స్‌లోని కెబిఆర్ పార్కు దగ్గర అక్రమ కట్టడాలను అనుమతులు ఇస్తున్నారని విమర్శించారు. జుబ్లీహిల్స్ చెక్‌పోస్టు దగ్గర నిబంధనలకు విరుద్దగా మంత్రి డెవలపర్స్‌కు 15 అంతస్తుల నిర్మాణాలకు అనుమతిచ్చారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దీని వెనుక జరిగిన పరిణామాలను రేవంత్‌రెడ్డి సమావేశంలో వివరించారు. తెలంగాణాకు తలమానికం కెబిఆర్ పార్కు అని, కెబిఆర్ పార్కులో నెమళ్లతో పాటు ఎన్నో వన్యజీవులు ఉన్నాయని రేవంత్‌రెడ్డి చెప్పారు. కెబిఆర్ పార్కును కాంగ్రెస్ ప్రభుత్వం వారసత్త్వ సంపదగా గుర్తించిందని, 2006లో ఫైవ్‌స్టార్ హోటల్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతించిందన్నారు. పర్యాటకుల కోసం కాంగ్రెస్ ఈ ప్రతిపాదన చేసిందన్నారు. మూడు అంతస్తుల కోసమే కాంగ్రెస్ అనుమతి ఇచ్చిందని పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని భారీ అంతస్తులకు అనుమతి ఇవ్వలేదన్నారు. 16 మంది సిఎంలు కెబిఆర్ కఠిన నిబంధనలు పెట్టి పార్కును కాపాడారని, అందుకే కేంద్ర ప్రభుత్వం పార్కు చుట్టూ నిర్మాణాలకు ఎన్నో నియమనిబంధనలు పెట్టిందన్నారు.

2006లో కాంగ్రెస్ ప్రభుత్వం కెబిఆర్ పార్కు ప్రాంతంలో అన్ని నిబంధనలను అనుసరించి ఐదు ఎకరాల 30 గుంటల భూమిని ఒక ఫైవ్ స్టార్ హోటల్ నిర్మాణం కోసం ఐసిఐసిఐ వెంచర్స్, ఎన్‌సి, మైటాస్ జాయింట్ వెంచర్‌గా ఏర్పడి ఈ భూమిని సొంతం చేసుకున్నారు. 2009లో సత్యం స్కాం జరిగిన తరువాత మేటాస్‌కు ఉన్న 15శాతం వాటాను ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ అనే కంపెనీ కొనుగోలుచేసింది. ఆ తరువాత కాలంలో ఐసిఐసిఐ, ఎన్‌సిసి కూడా తప్పుకుని అంతిమంగా బెంగుళూరు కేంద్రంగా ఉన్న మంత్రీ డెవలపర్స్ చేరుల్లోకి వెళ్లిందన్నారు. మంత్రి డెవలప్స్ 2012లో ఈ భూమిని రెసిడెన్షియల్ నిర్మాణానికి జిహెచ్ఎంసికి దరఖాస్తు చేసుకోవగా జి+2కు అనుమతి వచ్చిందన్నారు. మరిన్ని ఫ్లోర్లకు అనుమతి ఇవ్వాల్సిందిగా మంత్రి డెవలప్స్ కోరినప్పటికీ ఎకో సెన్సీటీవ్ జోన్‌లో ఉన్నందున ఇంతకు మంచి అనుమతి ≫2



గురువారం భారీ రోజ్‌గార్ మేళాను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

71 వేలమందికి ఒకేసారి

# కొలువులు

నియామక పత్రాలు అందజేత

## భారీ రోజ్‌గార్ మేళాను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** ప్రధాని మోడీ రాష్ట్రీయ రోజ్‌గార్ మేళాలో భాగంగా గురువారం 71 వేలమంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను అందించారు. యువతకు ఉద్యోగాల కల్పన కోసం రాష్ట్రీయ రోజ్‌గార్ మేళా అంకిత భావంతో పని చేస్తోందని మోడీ అన్నారు. వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 2024 లోక్‌సభ ఎన్నికల వరకల్లా 10 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామన్న హామీతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం కింద బిజెపి, ఎన్‌డిఎ కూటమి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఉద్యోగాల కల్పన ప్రస్తుతం వేగంగా జరుగుతోంది. మధ్యప్రదేశ్‌లో 22 వేలమంది ఉపాధ్యాయులకు బుధవారమే నియామక పత్రాలు అందించారని ప్రధాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ గువహటిలో కొత్తగా ఉద్యోగాలు పొందిన 207మందికి నియామక పత్రాలు అందించారు. మరో కేంద్రమంత్రి రామేశ్వర్ తేలీ దిమాపూర్‌లోని రైల్‌రంగ్ భవన్‌లో 217మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు.

ఈసారి రోజ్‌గార్ మేళాలో ఉద్యోగాలు పొందినవారిలో ట్రైన్ మేనేజర్లు, స్టేషన్ మాస్టర్లు, సీనియర్ కమర్షియల్ కమ్ టికెట్ క్లర్క్‌లు, పోస్టల్ అసిస్టెంట్లు, ఆదాయపన్నుశాఖ ఇన్‌స్పెక్టర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు, నర్సులు, లైబ్రేరియన్లు ఉన్నారు. దేశంలోని స్టార్టప్ కంపెనీలు 40 లక్షలకుపైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను కల్పించాయని ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారత ఆర్థిక వ్యవస్థ నేడు వేగంగా అభివృద్ధి చెందుతున్నదని ప్రధాని అన్నారు.

# రెండు రోడ్డు ప్రమాదాల్లో 10మంది మృతి

**జలంధర్, ఏప్రిల్ 13:** వైసాఖీ వేడుకల సందర్భంగా పంజాబ్‌లో జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో 10మంది చనిపోగా, 31మంది గాయపడ్డారు. మొదటి సంఘటన బుధవారం రాత్రి హోషియార్‌పూర్ జిల్లాలోని ఖురల్‌గఢ్ వద్ద ఉన్న గురు రవిదాస్ ఆలయం సమీపంలో జరిగింది. ఈ ప్రమాదంలో ఏడుగురు చనిపోగా, 20మంది గాయపడ్డారు. వారిలో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగింది పర్వత ప్రాంతంలో అని, వాలుగా ఉన్న దారిలో కాలినడకన వెళ్తున్న భక్తులపైకి ట్రక్కు దూసుకెళ్లిందని పోలీసులు తెలిపారు. ట్రక్కులోనూ ఆలయానికి వస్తున్న భక్తులున్నారని పోలీసులు తెలిపారు. ఘటన అనంతరం ట్రక్కు డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. మృతి చెందినవారు ఉత్తర్‌ప్రదేశ్‌లోని ≫2

# భాషా పండితులకు ఏదీ 'మూల్యాంకనం'!

## 30 యేళ్ల బోధనానుభవం వృథాయేనా?

## టెన్త్ పరీక్షల్లో ఎందుకు అవకాశం ఇవ్వరు!

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని భాషా పండితులపై పాఠశాల విద్యశాఖ చిన్నచూపు చూస్తోందని భాషా పండితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 9, 10వ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించడానికి అవకాశం కల్పిస్తున్న అధికారులు.. టెన్త్ మూల్యాంకనం బాధ్యతలు మాత్రం అప్పగించడం లేదు. 25 నుంచి 30 సంవత్సరాల అనుభవం ఉన్నప్పటికీ భాషాపండితులకు మూల్యాంకనం బాధ్యతలను పాఠశాల విద్య శాఖ అధికారులు అప్పగించడం లేదు. బోధనా అనుభవం మేరకు తమకు కూడా ఎస్ఎస్‌సీ మూల్యాంకనం బాధ్యతలను ఇవ్వాలని భాషా పండితులు ప్రభుత్వాన్ని, పాఠశాల విద్య శాఖ అధికారులను కోరుతున్నారు. భాషా పండితులు వాస్తవంగా వారి జాబ్ చాట్ ప్రకారం ప్రైమరీ స్కూల్క్‌లోనూ.. అలాగే అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లోని 1 నుంచి 8వ తరగతి విద్యార్థులకు మాత్రమే బోధన చేయాల్సి ఉంటుంది. కానీ రాష్ట్రంలో ఉన్న తెలుగు, హిందీ, ఉర్దూ బోధిస్తున్న భాషా పండితులు 9,10వ తరగతివిద్యార్థులకు కూడా పాఠాలను బోధిస్తున్నారు. పాఠాలు బోధించడమే కాకుండా 9, 10 తరగతుల విద్యార్థులకు సంబంధించిన క్వార్టర్లీ, హాఫ్ ఇయర్లీ, ప్రీఫైనల్ పరీక్షల నిర్వహణ వాటికి సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనాన్ని కూడా వారే నిర్వహిస్తారు. కానీ 10వ తరగతి విద్యార్థులకు సంబంధించిన వార్షిక పరీక్షల మూల్యాంకనం బాధ్యతలను మాత్రం భాషా పండితులకు ఇవ్వడం లేదు. భాషా పండితులకు 9, 10 తరగతుల వారికి బోధించడంలో దశాబ్దాల అనుభవం ఉన్నప్పటికీ వారికి అవకాశం ఇవ్వకుండా..కేవలం స్కూల్ అసిస్టెంట్స్ ≫2

వార్త

యథారాజా తథాప్రజా అనడం కాదు. ఈ ప్రజాస్వామ్య యుగంలో యథాప్రజా తథా రాజా అనడం యోగ్యం.

-గురూజీ గోల్వాల్కర్

# ఎన్నికల నినాదంగానే మద్యనిషేధం!


లక్ష్మీకటాక్షం లేకపోతే జీవనం ఎంత దుర్భరంగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వ్యక్తికినీ, కుటుంబం కానీ, ప్రభుత్వంకానీ ఆదాయం లేకుండా నడవడం, నడపడం సాధ్యమయ్యేపనికాదనేది జగమెరిగిన సత్యం.అందులోనూ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటూ నిరుపేద, బడుగు వర్గాల అభ్యున్నతికి వేలాది కోట్ల రూపాయలు వివిధ సంక్షేమ పథకాల ద్వారా వెచ్చిస్తున్న ఈ రోజుల్లో నిధులు ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రెండుతెలుగు రాష్ట్రాలు ఇప్పటికే అప్పులఊబిలో ఉన్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు ఆర్థిక నిపుణులే వెల్లడిస్తున్నారు. ఆదాయం మూరెడు, వ్యయం బారెడు అన్నట్లుగా పాలన సాగుతున్నది. యేటా వేలాది కోట్ల రూపాయలు వడ్డీల రూపంలోనే వెళ్లిపోతున్నాయి. ఇప్పటికే గతఎన్నికల సందర్భంగా ప్రకటించిన హామీలు పూర్తి చేసేందుకు సకల అవస్థలుపడుతున్నారు. ఇప్పుడు రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ప్రజాకర్షణ పథకాల రూపకల్పనకు సమాయత్తం అవుతున్నారు. ఇప్పటికే ఇచ్చిన హామీలు, కురిపించిన వాగ్దానాలు, త్రికరణ శుద్ధిగా అమలు చేయాలంటే ఎన్నికోట్లు అవసరమవుతాయో నేతలకు తెలియనిదికాదు. నిధుల సమీకరించుకోవడం కత్తిమీద సాములాంటిదే. అధికారంలో ఎవరు ఉన్నా ఏదోఒక రూపంలో ప్రజల వద్ద నుండి డబ్బులు వసూలు చేయకతప్పదు. అది సరిపోకపోతే అప్పులబాట పట్టక తప్పదు. ఇప్పటికే అప్పుల్లో తారాస్థాయికి చేరుకున్నారు. ప్రజలపై భారం వేయక తప్పదు. నిధులు సమకూర్చుకునేందుకు ఒక పద్ధతిఉండాలి. ఒక విధానం ఉండాలి. ఒక మార్గం ఉండాలి. ఎన్ని పన్నులు వేసినా, మరెన్ని మార్గాలనుంచి నిధులు సేకరించే ప్రయత్నాలు చేసినా ప్రజలకు అందువల్ల కష్టనష్టాలు ఉండకూడదు. అందుకే చెప్పారు పిల్లి తన పిల్లలను తీసుకువెళ్లినట్లు ప్రజల పట్ల పాలకుల వ్యవహారశైలి ఉండాలి. కిందపడకుండా, నొప్పితోపట్టుకొని ఒక చోట నుంచి మరొక చోటికి దూకుతూ పరుగెత్తుతూ పిల్లి తన పిల్లలను తీసుకువెళ్తుతుంది. ఆ పిల్లలు ఏపరిస్థితుల్లోనూ పిల్లి నోట్లోనుంచి కిందపడవు. అలాగని పంటిగాట్లు ఆ పిల్లికూనల శరీరంపై పడవు. ప్రభుత్వం ప్రజలపై వేసే భారం అలా ఉండాలి. కానీ జరుగుతున్నది వేరు. పన్నులు వేసే కొద్దీ ధరలు పెరుగుతాయి.జీఎస్టీ అన్నా, లేక మరేరూపంలో పన్నులు ఏ వస్తువులపైన వేసినా చివరకు ఇంటికి చేరాల్సినవన్నీ ఈ భారమంతా మోసేది ప్రజలనేది వాస్తవం. అందుకే ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యయం చేయాలి. కానీ పరిస్థితులు మారిపోతున్నాయి. ఎన్నికలప్పుడు పదవుల కోసం, అధికారం కోసం ఇష్టానుసారంగా వాగ్దానాల మీద వాగ్దానాలు చేస్తున్నారు. ఓట్లకోసం, సీట్లకోసం జనాకర్షణ పథకాలకు అంతేలేకుండాపోతున్నది. వేలాదికోట్ల రూపాయలు నీళ్లలా వెచ్చిస్తున్నారు.ఆదాయం పెంచుకునేందుకు అప్పులు తెచ్చుకునేందుకు నిత్యాన్వేషణ జరుగుతూనే ఉన్నది.అన్నింటికంటే ముఖ్యంగా మద్యం ఆదాయం పెంచుకునేందుకు అన్నిరకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. వివిధరకాల మద్యాదాయమే మహాప్రసాదంగా ప్రధాన ఆదాయంగా మారిపోయింది. ఎక్సైజ్ ఆదాయం ఊహించని రీతిలో పెరిగిపోతున్నది.పెంచేందుకు అన్ని మార్గాలను పాలకులు ఆలోచిస్తున్నారు. తెలంగాణ మాత్రమేకాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఆమాటకొస్తే దేశవ్యాప్తంగాకూడా కొన్ని రాష్ట్రాల్లో తప్ప మద్యం వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. భారత్‌లో దశాబ్దకాలంలోమద్యం వినియోగం రెట్టింపయినట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి.2005లో తలసరి వార్షిక మద్యం వినియోగం 2.4లీటర్లు ఉండగా 2016నాటికి 5.7 లీటర్లకు చేరుకున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ గతంలో వెల్లడించింది. అయితే ఆసియా,పసిఫిక్ దేశాల్లో ఇది 22 లీటర్లుగా ఉండగా భారత్‌లో మరింత పెంచుకునే అవకాశాలున్నట్లు అందువల్ల లాభాలు కూడా పెరుగుతాయని మద్యం వ్యాపారులు అంచనావేస్తున్నారు. యేదాదియేదాదికి పెరుగుతున్న మద్యం ఆదాయాన్ని పరిశీలిస్తే వినియోగం ఏమేరకు పెరుగుతున్నదో స్పష్టమవుతుంది. ఇందువల్ల ఆదాయం పెరుగుతున్న మాట వాస్తవమే అయినా అంతిమంగా సమాజంపై ఆప్రభావం అనేక రూపాల్లో చూపుతున్నది. తాగుడు మూలంగా రహదారి ప్రమాదాలు, మహిళలపై అఘాయిత్యాలు, గృహహింస, లైంగిక వేధింపులు, హత్యలు, తదితర నేరాలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో ప్రమాదాల్లో యేదాదికి దాదాపు పదిహేనువేల మందిపైగా అసువులు బాస్తున్నారు. మరో యాభైవేల మందికిపైగా క్షతగాత్రులవుతున్నారు. అందులో కొందరు శాశ్వత వికలాంగులవుతున్నారు.ప్రమాదాల కారణాల్లో మద్యం కీలకపాత్ర వహిస్తున్నది.మహిళలపై అత్యాచారాలు, వేధింపులు తదితర నేరాలు ఊహించనిరీతిలో పెరుగుతున్నాయి.ఎన్ని చట్టాలు తెచ్చినా మరెంత మంది అధికారులను నియమించినా ఇవి ఆగడం లేదు.అటు ప్రమాదాల్లో కానీ, ఇటు నేరాల్లో కానీ నిందితులైనవారిలో అధికశాతం మత్తులో ఉండి చేసిన వారేననేది అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. మరోపక్క దేశవ్యాప్తంగా కోట్లాది కుటుంబాలు మద్యానికి బానిసై ఆర్థికపరంగానూ, ఇటు ఆరోగ్యపరంగానూ చితికిపోతున్నాయి. ఎందరో రోగపీడితులై మంచానికే పరిమితమై తాగి, తాగి కృశించి అసువులు బాస్తున్నారు. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పాలకులు పెంచిపోషించడం ఆదాయంకోసం ప్రజలకు తాగించడం ఎంతవరకుసమంజసమో పెద్దలు విజ్ఞతతో ఆలోచించాలి.దశలవారీగా తగ్గిస్తామని, వేదికలెక్కి ఉపన్యాసాలిచ్చి ఇప్పుడు అదే దశలవారీగా పెంచడం బాధాకరం. ఏదిఏమైనా మద్యనిషేధం ఒక ఎన్నికల నినాదంగా ఉపయోగపడడం అత్యంత బాధాకరం.

చక్కని ప్రతిభకు సరైన తోడ్పాటు నివ్వడం ప్రతిభను సృష్టించినంత ప్రత్యేక విషయం.



ఎడ్గార్ డబ్ల్యు.వర్క్

పరిపాలనలో పాల్గొనడానికి బుద్ధిమంతులు నిరాకరించి దూరంగా ఉంటే దుష్పరిపాలన కింద జీవితం గడిపే శిక్షను వారు అనుభవించ వలసి ఉంటుంది.



ప్లేటో

## ప్రజావాక్కు



### ఆదేశాలు అమలుకు నోచుకోవడం లేదు!

కొవిడ్‌మహమ్మారి విస్తరిస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రిగారు విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని వైద్య,ఆరోగ్య శాఖను ఆదేశించారు.అయితే వాస్తవ పరిస్థితులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఆందోళనకరంగా ఉంది. ప్రభుత్వాస్పత్రులలో ఆక్సిజన్ ప్లాంట్లు పనిచేయడంలేదు. రోగనిర్ధారణ కిట్లు, మందులు అందుబాటులో లేనిపరిస్థితి! ఇకసిబ్బంది కొరత చెప్పనవసరం లేదు. ముఖ్యమంత్రి గారి ఆదేశాలు పత్రికల్లో పతాక శీర్షికల్లో వస్తున్నాయి. కానీ అమలుకు నోచుకొని దుస్థితి నెలకొంది. తమఆదేశాల పర్యవసానం ఏమిటి సమీక్షించుకోకుండా ప్రచార ఆర్భాటాలతో సరిపెడితే ప్రయోజనం ఉంటుందా? సమస్యలు ఎదుర్కోవడం, పరిష్కరించడంలో పాలకుల్లో చిత్తశుద్ధి లేదన్న అపప్రద మోయాల్సి వస్తుంది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిలా

### ఇది ప్రజాస్వామ్యమా? నియంతృత్వమా?

ఇటీవలకాలంలో మనదేశంలో పాలకులు నియంతపోకడలు అనుసరిస్తున్నారు.భారత్‌జోడోయాత్రతో ప్రజల అభిమానాన్ని చూరగొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జైలుశిక్ష వేసి ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం అప్రజాస్వామికం.మన రాజ్యాంగంలో స్వేచ్ఛ, సమానత్వం, వాక్ స్వాతంత్ర్యం ఇలా రాజ్యాంగ హక్కులను అంబేద్కర్‌రాజ్యాంగంలోపొందుపరిచారు.రాజ్యాంగ హక్కులకుభంగం వాటిల్లకుండా పాలకులు పాలన చేయాలి. కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోఉన్నప్పుడు ఇలా నియంతపోకడలతో ప్రవర్తిస్తేబిజెపి అధికారంలోకి వచ్చేదా? మోడీ ప్రధాని అయ్యేవారా? కావున ప్రభుత్వాలు ప్రజాస్వామ్య విలువలతో పాలన చేయాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### నీటి ఎద్దడి నుండి కాపాడాలి

ఏప్రిల్‌నెల ఆరంభంలోనే ఎండలు మండిపోతున్నాయి. నదులు, కాలువలలో నీటినిల్వలు అడుగంటడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.మూగజీవాల పరిస్థితి వర్ణనాతీతం. ఇటువంటి పరిస్థితుల్లో గత ప్రభుత్వాలు వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేవారు. ప్రస్తుత ప్రభుత్వం అవేమీ పట్టించుకోవడం లేదు. గడపగడప నల్లానీరు అన్నారు. కానీ దాని జాడ లేదు. రాబోయే రోజుల్లో ఎండలు మరింత ముదిరే ప్రమాదముందని వాతావరణశాఖ హెచ్చరిస్తున్నది. ప్రజలు ఎదుర్కొంటున్న జీవన్మరణ సమస్య తాగునీటి ఇబ్బందుల నుండి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత పాలకులదే.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### హామీల అమలులో విఫలం

బిజెపి ప్రతిపక్షంలో ఉండగా మహిళా సాధికారత, మహిళా హక్కులు,మహిళ సమస్యలపై ఎన్నోప్రసంగాలు చేసింది. ఎన్నికలలో పోటీ చేసేందుకు అధిక సంఖ్యలో మహిళలకు టికెట్లు ఇస్తామన్నారు.పార్లమెంటులో మహిళాబిల్లు ప్రవేశపెడతామన్నారు. అధికారంలోకి వచ్చాక వారి మాటలన్ని నీటి బుడగలయ్యాయి. పార్లమెంటులో మహిళాబిల్లు పాస్ కాలేదు. బిజెపి పాలకులు దానిఊసే ఎత్తడంలేదు. మహిళా బిల్లుకోసం ఎమ్మెల్యేసి, ఎమ్మెల్యేలు, ఎంపిలు దీక్షలు, ధర్నాలు, పార్టీలన్ని కలిసి పోరాడినా పట్టించుకునే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. గతంలో ఆంధ్ర ప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇచ్చే విషయంలో కూడా బిజెపి నాయకులు ఇలానే చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగ అధికారంలోకి వచ్చాక మరోలాగ మాట్లాడి ప్రజలను మోసం చేశారు. ఇలాంటి వారు అధికారంలో ఉండగా పార్లమెంటులో మహిళా బిల్లు పాస్ అవడం అనేది జరగనిపని..

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షేనా?

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా అయిదు వైద్య కళాశాలలు, జిల్లాకో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మిస్తామని నూతన ఆరోగ్య ప్రణాళికా పత్రంలో పేర్కొంది. ఆ ప్రస్తావనను క్రితం వార్షిక బడ్జెట్‌లో చేసి రెండువేల కోట్ల రూపాయల కేటాయింపులను జరిపింది. అయితే గ్రామీణ స్థాయిలో పేదలకు అందించే వైద్యం నానాటికీ విస్మరణకు గురవుతుండడం బాధాకరం. ముఖ్యంగా రాష్ట్రంలో మారుమూల పల్లెలు, దళితవాడలు, గిరిజన గూడెం ప్రజలకు వైద్యం అందని ద్రాక్షగా మారింది. నేటికీ ఇక్కడి ప్రజలు సాధారణ రోగాలకు కూడా 50-60 మైళ్లు వెళ్లాల్సిన దుస్థితి నేడు నెలకొంది. ఇక అత్యవసర పరిస్థితులలో వైద్యం అనేది అందని ద్రాక్షగానే ఉంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వికలాంగులకు న్యాయం చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో వికలాగులు ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసిన వాటిని చుట్టుపక్కల వారు ఆక్రమించుకుంటున్నారు. పోలీసులు దరఖాస్తులు ఇచ్చినా పట్టించుకోవడం లేదు. అక్రమదారుల బెదిరింపులకు, దాడులకు, దౌర్జన్యాలకు, దూషణలకు వికలాంగులపై వివక్షత చూపుతున్నారు. ప్రతిపోలీసు స్టేషన్‌లో 2016 వికలాంగుల చట్టం అమలు చేయాలి. వికలాంగులు కష్టపడి కొనుగోలు చేసిన ఇంటి స్థలాలను ఆక్రమణ కబ్జాదారుల నుండి రక్షణ కల్పించి తగిన న్యాయం చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సమసమాజ ప్రవక్త అంబేద్కర్

**అంబేద్కర్ తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగంచేసి భారతీయ సమాజంలోగల సామాజిక అసమానతలకోసం నిరంతరం పోరాడిన ఒకగొప్ప జాతీయవాది.అంబేద్కర్ అంటే భారత రాజ్యాంగం. అంబేద్కర్ అంటే ఓటుఖడ్గం. అంబేద్కర్ అంటే రాజ్యాధికారం, అంబేద్కర్ అంటే జ్ఞానసైన్యం, అంబేద్కర్ అంటే సమానత్వం, అంబేద్కర్ అంటే రాజకీయయుద్ధం. వర్ణవ్యవస్థ, కులవ్యవస్థను భారతరాజ్యాంగం అనే ఆయుధం ద్వారా ధ్వంసం చేసి స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అనే గొప్ప విలువలను భారత ప్రజలందరికీ ఆపాదించి ప్రతి పౌరునికి సమున్నత స్థానాన్ని కల్పించిన గొప్ప మహనీయుడు.**

సంపతి రమేశ్ మహరాజ్

భారతదేశంలో మలివేదకాలం నుంచి పాతుకుపోయిన మానవ నిర్మిత అడ్డుగోడలైన కులవ్యవస్థ, అంటరానితనం అనే అణగారిన శిక్షలు బడుగు బలహీన వర్గాలను దీనస్థితికి దిగజార్చాయి. ఇలాంటి వివక్షపూరిత సమాజంలో ఎలాంటి హక్కులు లేకుండా సామాజిక బహిష్కరణకు గురైన జాతిలో పుట్టిన ధ్రువతార డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. భీంరావ్ రాంజీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో అంబేవాడ పట్టణంలో అంటరాని కులమైన మహర్‌కులంలో జన్మించిన అంబేద్కర్ బాల్యం దశలో బడి నుండే అనేక అవమానాలకు గురైనారు. అయినప్పటికీ చదువుకోవాలన్న పట్టుదలతో ఉన్నత చదువులు చదివారు. 1913లో బరోడా మహారాజు గారి ఆర్థిక సహాయంతో కొలంబియా విశ్వవిద్యాలయంలో 'ది ప్రాబ్లమ్ ఆఫ్ ఇండియన్ రూపీ' అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పూర్తి చేశారు. అంతటితోనే ఆగకుండా లా శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, రాజనీతి శాస్త్రం లాంటి అనేక విషయాలలో పట్టా పొందారు. అంతగొప్పజ్ఞాని ఉన్నత చదువులు పూర్తి చేసుకుని విదేశాల నుండి భారతదేశానికి తిరిగి వచ్చి బరోడా మహారాజు ఆస్థానంలో ఉద్యోగంలో చేరారు. అక్కడ ఆఫీసులో నౌకర్లు అంబేద్కర్‌ను అస్పృశ్యుడుగా చూడడంతో పెద్ద అవమానంగా భావించారు. దళిత జాతులను పీడిస్తున్న అంటరానితనాన్ని, కులవివక్షతకు వ్యతిరేకంగా డాక్టర్ అంబేద్కర్ మహారాష్ట్రలోని నాసిక్‌లో 'మహద్ చెరువు' పోరాటం చేసి అందులోని నీటిని దళితులచే తాగించి జాతి దృష్టిని ఆకర్షించడం జరిగింది. ఆలయాల ప్రవేశాలు, పాఠశాలలో చదువు, తాగునీరు బలహీనవర్గాలకు అందాలని పట్టుపట్టారు. 1927లో సైమన్ కమిషన్ నూతన రాజ్యాంగ సంస్కరణల కోసం భారతదేశాన్ని సందర్శిస్తున్న క్రమంలో కమిషన్ ముందు దళిత జాతి సమస్యలను నివేదించడం జరిగింది. అంబేద్కర్ 'అఖిలభారత దిగువ కులాల సమైక్య'ను స్థాపించి దిగువ కులాల ఉన్నతికై పోరాటం చేయడం జరిగింది. దిగువ కులాల తరపున ఇంగ్లాండులో మూడు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని దళిత జాతి సమస్యలను బ్రిటిష్ వారి దృష్టికి తీసుకెళ్లారు. భారతదేశంలో హిందువులచే దిగువ కులాలు నిర్మించబడ్డారు. కావున వీరికి ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని డిమాండ్ చేయడం జరిగింది. తద్వారా 1932లో ఇంగ్లాండ్ ప్రధాని రామ్సే మెక్‌డోనాల్డ్ కమ్యూనల్ అవార్డు ద్వారా ప్రత్యేక నియోజకవర్గాలు దిగువ కులాలను మంజూరు చేశాడు. కానీ ప్రత్యేక నియోజకవర్గాల విషయంలో గాంధీ నిరాహార దీక్షవలన చివరికిపూనా ఒప్పందంతో కమ్యూనల్‌అవార్డు ఆచరణలో సాధ్యం కాలేదు. 1927లో అంబేద్కర్ బహిష్కృత భారతి అనే పత్రికను ప్రారంభించి, ఒక వ్యాసం రాస్తూ అంబేద్కర్ తిలక్ గురించి ఇలా ప్రస్తావించారు. తిలక్ గనుక అంటరానివాడిగా పుట్టి ఉంటే స్వరాజ్యం నా జన్మహక్కు అనేవాడు కాదు, అస్పృశ్యత నివారణ నా ధ్యేయం, నా జన్మహక్కు అని నినాదించేవాడు అని రాశారు. అనగా భారతీయ సమాజంలో అంబేద్కర్ కులతత్వవాదులచే ఎంత బాధ అనుభవించాడో తెలుస్తుంది. యువతీ యువకుల్లో వ్యక్తిగత క్రమశిక్షణ నేర్పిస్తూ అగ్రవర్ణ సమాజం దాడులను అన్యా యాలను ఎదుర్కొంటూ సమానత్వ సాధనకై 1924లో 'సమతా సైనిక్ దళ్' అనే సంస్థను ఏర్పాటు చేశారు. 'మూక్ నాయక్' అనే పత్రికను నడిపి మూలవాసుల చరిత్రను ప్రచురించారు.



నేడు డాక్టర్ అంబేద్కర్ జయంతి

అంబేద్కర్ రాకతో సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా అనేక దిగువ కులాల పోరాట ఉద్యమాలు ప్రాంతీయ పరిధిని దాటిజాతీయస్థాయి ఉద్యమాలుగా రూపాంతరం చెందాయి.అవిబోధించు, సమీకరించు, పోరాడు నినాదాలతో దళిత సమాజాన్ని సంఘటితం చేసి వారి సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారాలను వెతకడం జరిగింది. వివక్ష, అంటరానితనం అనే సమస్యకు గాంధీ సామాజిక, సాంస్కృతిక పరిష్కారాలతో అంబేద్కర్ విభేదించి అంటరాని కులాలు ఆర్థికంగా, రాజకీ యంగా బలపడనిదే వారి సమస్యలకు సమగ్రమైన పరిష్కారం దొరకదని భావించాడు. భారతదేశంలో రాజ్యాంగ రచన కమిటీ ఏర్పడినప్పుడు అత్యంత అర్హత కలిగిన వ్యక్తిగా రచన కమిటీకి అధ్యక్షత వహించాడు. ప్రపంచంలోని చాలా దేశాల రాజ్యాంగా లను అధ్యయనం చేసి మనదేశ పరిస్థితులకు అనుగుణంగా అన్నివర్గాల ప్రజల ఆకాంక్షలను రాజ్యాంగంలో చేర్చి 'భారత రాజ్యాంగ పిత'గా పేరు పొందాడు.బడుగు బలహీనవర్గాలతోపాటు అణచివేయబడిన ఇతర కులాలకు సైతం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని సాధించడానికి రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులను, రిజర్వేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టి వారిని ఉన్నతీక రించాడు. భారతదేశంలో 21 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని డిమాండ్ చేసి రాజకీయ సమానత్వం కొరకు కృషి చేసిన ఏకైక వ్యక్తి అంబేద్కర్. నేడు ప్రతి పౌరునికి అమ్మ జన్మనిస్తే అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా జీవితాన్ని ఇస్తున్నారు. స్వాతంత్ర్యనంతరం ఏర్పడిన నెహ్రూ మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా స్త్రీల ఆస్తి హక్కు కొరకు పోరాడినారు. అంబేద్కర్ ' నా పుట్టుక నా చేతిలో లేదు కానీ నా చావు నా చేతిలో ఉందని' ప్రకటించి తన జీవిత చరమాంకంలో హిందూ మతంలో అనుభవించిన అంటరానితనం, అస్పృశ్యత అనే గాయాలను వీడి, మానవ విలువలతో నెలకొల్పిన బౌద్ధ మతాన్ని స్వీకరించి 1956 డిసెంబర్ 9న తుది శ్వాస విడిచారు. నేడు సమాజంలో అంబేద్కర్ అంటే నిమ్న వర్గీయుడు అని, కేవలం నిమ్న వర్గాల హక్కుల నాయకుడనే సంకుచిత భావాలు కొనసాగుతున్నాయి. ఇది సరైనది కాదని చెప్పవచ్చు. అంబేద్కర్ తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి భారతీయ సమాజంలోగల సామాజిక అసమానతల కోసం నిరంతరం పోరాడిన ఒక గొప్ప జాతీయవాది. అంబేద్కర్ అంటే భారత రాజ్యాంగం. అంబేద్కర్ అంటే ఓటు ఖడ్గం. అంబేద్కర్ అంటే రాజ్యాధికారం, అంబేద్కర్ అంటే జ్ఞానసైన్యం, అంబేద్కర్ అంటే సమానత్వం, అంబేద్కర్ అంటే రాజకీయ యుద్ధం. వర్ణవ్యవస్థ, కులవ్యవస్థను భారత రాజ్యాంగం అనే ఆయుధం ద్వారా ధ్వంసం చేసి స్వేచ్ఛ, సమా నత్వం, సోదరభావం అనే గొప్ప విలువలను భారత ప్రజలందరికీ ఆపాదించి ప్రతి పౌరునికి సమున్నత స్థానాన్ని కల్పించిన గొప్ప మహనీయుడు. భారతదేశంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలకు చట్టబద్ధమైన పరిష్కారాలు చూపించిన బహుముఖ ప్రజ్ఞాశీలి.కావున ఐక్యరాజ్య సమితి అంబేద్కర్ ప్రపంచ మేధావిగా గుర్తించి ఆయనజయంతిని 'ప్రపంచ విజ్ఞాన దినోత్సవం'గా ప్రకటించింది. ఇది భారత ప్రజలందరికీ గర్వ కారణంగా చెప్పవచ్చు. నేడు తెలంగాణ రాష్ట్రంలోని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించడం, సచివాలయానికి ఆయన పేరే పెట్టడం గర్వించదగ్గ విషయం. ఈ స్ఫూర్తి దేశవ్యాప్తంగా కొనసాగాలి. అంతేకాకుండా దేశంలోని ప్రతిపౌరులు ఆర్థిక సామాజిక, రాజకీయ హక్కులను అనుభవించే అవకాశం కల్పించినప్పుడే అంబేద్కర్‌కు నిజమైన నివాళి ఇచ్చినట్లు అవుతుంది. దేశంలోని సాంఘిక, ఆర్థిక, రాజకీయ సంస్కరణలకు అంబేద్కర్ పెక్కు గ్రంథాలు రాశారు. 'ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ' ప్రొవిన్షియల్ డీ సెంట్రలై జేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటిష్ ఇండియా', ది బుద్ధా అండ్ కార్ల్‌మార్క్స్' 'ది బుద్ధా అండ్ హిజ్‌ధర్మ' ప్రధాన మైనవి. ప్రసిద్ధ రచయిత బెవెర్లి నికొలస్ డాక్టర్ అంబేద్కర్ భారతదేశపు ఆరుగురు మేధావులలో ఒకరు అని ప్రశంసించాడు.మహనీయునికి 'భారత రత్న' అవార్డును ప్రభుత్వం ఇచ్చి గౌరవించడం జరిగింది. ప్రపంచ జ్ఞానిగా అంబేద్కర్ ఆశయాలను ప్రభుత్వాలు సక్రమంగా కొనసాగిస్తూ సమసమాజ నిర్మాణానికై కృషి చేయాలి. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు పరిచినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళి. ●

# పెను భారంగా మారుతున్న వలసలు

ఐ.ప్రసాదరావు

ప్రపంచవ్యాప్తంగా ప్రతీరోజూ ఒక ప్రాంతం లేదా దేశం నుంచి మరొక ప్రాంతానికి లేదా దేశానికి ప్రజలు విద్యా, వివాహం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల నిమిత్తం వలస వెళ్లడం జరుగుతూ ఉంటుంది. అయితే శరణార్థులుగా వలస వెళ్లడం అంతర్జాతీయ స్థాయిలో పెద్ద సమస్యగా మారుతుంది. యునైటెడ్ నేషన్స్ హై కమిషనర్ ఫర్ రెఫ్యూజీస్ 2022 నివేదిక ప్రకారం 103 మిలియన్ల మంది శరణార్థులుగా వివిధ దేశాల్లో ఉంటున్నారు అని తెలిపారు. ముఖ్యంగా ఐదు దేశాల నుంచి ఎక్కువగా శరణార్థులుగా ఉన్నట్లు సమాచారం. వీటిలో సిరియా నుంచి 6.8 మిలియన్లు, వెనిజులా 5.6 మిలియన్ల మంది, ఉక్రెయిన్ 5.4, అఫ్ఘానిస్థాన్ 2.8, సౌత్ సుడాన్ నుంచి 2.4 మిలియన్ల మంది శరణార్థులుగా ఉన్నట్లు తేలింది. ఇక మనదేశానికి ఇరుగు పొరుగు దేశాల మయన్మార్, బంగ్లాదేశ్ నుంచి అధిక సంఖ్యలో శరణార్థులుగా వస్తున్నారు.దీంతో వలస వెళ్లిన దేశాలకు పెనుభారంగా, అనేక రాజకీయ ఆర్థిక సామాజిక సమస్యలు తలెత్తుతున్నాయి. గతంలో తమిళనాడు నుంచి శ్రీలంకకు వలస వెళ్లిన తమిళులు వలన ఎన్ని సమస్యలు ఇరు దేశాలు ఎదుర్కొన్నాయో అందరికీ తెలిసిందే. యుద్ధాలు, సైనిక పాలన, అస్థిరత, ఉగ్రవాదం, మతతత్వం, కరవు, భయాందోళనలు వంటి నేపథ్యంలో ప్రజలు వలసబాట పడుతూ, పొరుగు, ఇతర దేశాలకు శరణార్థులుగా వెళ్లడం జరుగుతుంది.32 శాతం మంది బలవంతంగా తమ దేశాల నుంచి ఇతర దేశాలకు శరణార్థులుగా వెళ్లడం జరుగుతుంది అని నివేదికలు చెబుతున్నాయి. శరణార్థులుగా వెళ్లిన వారిని సాటి మానవులుగా చూడాలని అంతర్జాతీయ చట్టాలు చెబుతున్నా, వాస్తవంగా పరిశీలించి చూస్తే వారి బాధలు, ఇబ్బందులు మాటలకు అందనివి. ఒక పూట తిండి కోసం తమ శీలాన్ని అమ్ముకుంటున్న సిరియా మహిళా శరణార్థులు ఎందరో అనే విషయం తెలిస్తే మానవ హక్కుల ఉల్లంఘన ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతుంది. శరణార్థుల వలసలు అరికట్టేందుకు చర్యలు చేపట్టాలి. వలసలు,




శరణార్థులు వంటివి రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయిలో అరికట్టేందుకు ఆయా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా ప్రజలకు భద్రత, రక్షణ కల్పించడంతోపాటు విద్య, వైద్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఉగ్రవాదం, కరవు కాటకాలతో నిత్యం సతమతమవుతున్న ప్రాంతాల్లో తగిన చర్యలు చేపట్టాలి. ఫుడ్ సెక్యూరిటీ కల్పించాలి. మహిళల ఆరోగ్యానికి భద్రతకు ప్రత్యేక దృష్టి సారించాలి. చిన్న పిల్లలు, బాలల హక్కులకై ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసి, విద్య, ఆరోగ్య చర్యలు చేపట్టాలి. ఉగ్రవాదం అరికట్టేందుకుఅంతర్జాతీయస్థాయిలో చర్చలు జరిపి, సంయుక్తంగా చర్యలు చేపట్టాలి. మతతత్వ శక్తులు చేసే వికృత చేష్టలపై ఉక్కుపాదం మోపాలి. విద్వేష ప్రసంగాలకు చరమగీతం పాడాలి. చర్చల ద్వారానే సమస్త సమస్యలకు పరిష్కారమని అందరూ గ్రహించాలి.శాంతి,సహనం ద్వారానే ఈ యావత్ ప్రపంచం మనగలుగుతుంది అని గ్రహించాలి. ఇతరులను ఉసిగొలిపే మత, జాతి, వివక్షతలు, సైనిక పాటవాలు, విన్యాసాలు, బలప్రదర్శనలు, అణుపరీక్షలు, క్షిపణి ప్రయోగాలు, సైనిక బడ్జెట్ కేటాయింపులు వంటి కార్యక్రమాలు ఎల్లప్పుడూ ప్రజల్లో భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. దీంతో వలసలు శరణార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఇతర దేశాలకు భారంగా మారుతోంది. కావున ప్రపంచవ్యాప్తంగా ఉన్న మత, జాతి వివక్షతలు తొలగించడానికి అన్ని దేశాలు అంతర్జాతీయ సంస్థల సహకారంతో ముందుకు వచ్చి ఆయా ప్రాంతాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేయాలి. మహిళలు, చిన్నపిల్లల, దివ్యాంగుల రక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా నివాస ప్రాంతాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలి. విద్య వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. స్వచ్ఛంద సంస్థలు, మీడియా కీలకపాత్ర పోషించాలి. ఐక్యరాజ్యసమితి, జి-20, బ్రిక్స్, ఐయల్‌ఓ, అంతర్జాతీయ న్యాయస్థానం వంటి సంస్థలు కీలకపాత్ర పోషించాలి. కొన్ని అభివృద్ధి చెందిన దేశాలు చెప్పినట్లు కాకుండా, అంతర్జాతీయ న్యాయసూత్రాలను అనుసరించి పని చేసినప్పుడు మాత్రమే ఈ వలసలు శరణార్థుల సమస్యలు తొలగిపోతాయి అని గ్రహించాలి. ●

# అన్ని రంగాలను బెంబేలెత్తిస్తున్న ఆన్‌లైన్ మోసాలు

జి.ఈశ్వరయ్య

సైబర్ నేరాలు నానాటికీ విపరీతంగా పెరుగుతున్నాయి. అంతర్జాలాన్ని ఊతంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు కొత్త పంథాల్లో అమాయకుల నుంచి డబ్బులు దోచుకుంటున్నారు. రోజురోజుకూ బాధితుల సంఖ్యపెరిగిపోతోంది. సుదూర రాష్ట్రాల నుంచి నేరాలకు పాల్పడుతుండడంతో నిందితులను పట్టుకుని సొమ్ము రికవరీ చేయడం పోలీసులకు సవాలుగా మారింది. అమాయకత్వం, అత్యాశతో ప్రజలు నేరగాళ్లకు చిక్కి మోసపోతున్నారు. ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక కొందరు కుమిలిపోతున్నారు. మరికొందరు బయటకు చెప్పుకుంటే పరువు పోతుందని భయపడుతున్నారు. ఇంకొందరు ఏకంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇటీవల కర్నూలులో ఓ యువకుడు విదేశీ ఉద్యోగం నెపంతో ఏకంగా రూ. 20లక్షలు మోసపోయాడు. కొందరు ప్రముఖ సంస్థల వస్తువులను వార్షికోత్సవం సందర్భంగా తక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు రాయితీల పేరుతో సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలిచ్చి మోసగిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం జిల్లాల్లోని పలువురు ఉన్నత అధికారుల పేరుతో ఫేక్ ఖాతాలు తెరిచి వారి సన్నిహితులను డబ్బులు అడిగి ఖాతాలో వేయించుకునే యత్నం చేశారు. కరోనా సమయంలో బీమా సొమ్ము పేరుతోనూ మోసాలకు పాల్పడ్డారు. సామాజిక మాధ్యమాల్లో పరిచయమైన వ్యక్తులను నమ్మి పంపిన చిత్రాలు, వీడియోలతో బ్లాక్‌మెయిల్‌కు గురైన ఘటనలు అనేకం ఉన్నాయి. ఇటీవల పెట్టుబడుల మోసాలు ఎక్కువ జరుగుతున్నాయి. ఒక లక్ష రూపాయల పెట్టుబడితో నెలకు ఐదు నుండి పదివేల వరకు పొందవచ్చని యేడాదికి రెట్టింపు ఆదాయమంటూ సైబర్ నేరగాళ్లు పలు నకిలీ వెబ్‌సైట్ల ప్రకటనలతో అమాయకులను ఆకర్షించే యత్నం చేస్తున్నారు. పెళ్లి సంబంధాల వెబ్‌సైట్లో మోసపోయిన బాధితులున్నారు. రెండో పెళ్లి చేసుకునే ఆలోచనలతో ఉండేవారే ఎక్కువగా బోల్తాపడుతున్నారు. కర్నూలులోని కల్లూరు ముజఫర్‌నగర్‌కు చెందిన ఓ వ్యక్తికి అపరిచితుడి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. తమ సంస్థ లక్కీడ్రాలో మీ ఫోన్ నెంబర్ ఎంపికైందని, కారు బహుమతిగా ఇస్తున్నట్లు చెప్పాడు. ఓ కారు చిత్రాన్ని పంపాడు. కారును త్వరలో డెలివరీ ఇస్తామని చెప్పేసరికి నిజమేననుకున్నాడు. తర్వాత ప్రాసెసింగ్ ఫీజు ఆదాయపన్ను,రిజిస్ట్రేషన్ రుసుము పేరుతో మొత్తం రూ.47వేలు ఖాతాలో జమ చేయించుకొని ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నాడు. మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఓఎల్‌ఎక్స్‌లో ఓ అపరిచిత వ్యక్తి తన ద్విచక్ర వాహనాన్ని విక్రయిస్తున్నట్లు ప్రకటన ఇచ్చి వాహనం



చిత్రాన్ని ఉంచాడు. జిల్లాకు చెందిన ఓ యువకుడు నమ్మి అతనికి ఫోన్ చేయగా తాను మిలిటరీలో పనిచేస్తున్నానని బదలీ అయినందున విక్రయిస్తున్నట్లు చెప్పి నమ్మించాడు. అతని మాటలు నమ్మి కొంత మొత్తాన్ని అడ్వాన్సుగా ఖాతాలో జమచేశాడు. తర్వాత వాహనాన్ని ప్రముఖ ట్రాన్స్‌పోర్టు ద్వారా పంపుతున్నట్లు చిత్రాన్ని పోస్టు చేయడంతో నమ్మి మిగిలిన మొత్తం జమచేశాడు. మొత్తం 80వేల రూపాయలు పంపిన అతడు సదరు ట్రాన్స్‌పోర్టు కార్యాలయాన్ని సంప్రదించగా వాహనం రాలేదని చెప్పారు. అతనికి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ అని రావడంతో మోసపోయినట్లు తెలుసుకున్నాడు. నైజీరియాకు చెందిన సైబర్‌నేరగాళ్లు ఎమ్మిగనూరుకు చెందిన ఓ వ్యక్తిని పరిచయం చేసుకున్నారు. యూకెలో నూనె వ్యాపారం చేస్తున్నట్లు నమ్మించారు. ముంబైలో ముడి సరుకు కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. తమది విదేశీ సంస్థ అయినందుకు ఎక్కువ పన్ను చెల్లిస్తున్నామని, భాగస్వామిగా చేరితే తక్కు చెల్లించవచ్చని తెలిపారు. ఆయన ఏకంగా రూ. 11.24 లక్షలు వారి ఖాతాలో డిపాజిట్ చేసి మోసపోయారు. చదువులేని వాళ్లు, పేదరికంలో ఉన్న వాళ్లు కాదు. ఉన్నత చదువు అభ్యసించి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నవాళ్లు సైతం మోసపోతున్నారు. ఇంజినీరింగ్ వంటి ఉన్నత చదువుతు చదివిన విద్యార్థులు సరైన ఉపాధి లేక విలాసవంతమైన జీవితాలకు అలవాటుపడి నేరాలు ఎంత సులువుగా చేయాలి, ఎలా తప్పించుకోవాలి సినిమాల ద్వారా తెలుసుకుని నేరాలకు పాల్పడుతున్నట్టు పోలీసు, నిఘా లేదా సర్వేలద్వారా తెలుస్తుంది. ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాలు ఇతర వ్యక్తిగత వివరాలు అపరిచితులకు ఇవ్వరాదు. కొత్తకొత్త లింకులను క్లిక్ చేసి అందులో వ్యక్తిగత వివరాలు నమోదు చేయకూడదు. పాస్‌వర్డ్, ఓటిపి, పిన్ నెంబరు ఇతర వివరాలు ఎట్టి పరిస్థితుల్లో ఇతరులకు చెప్పరాదు. పంపరాదు. లాటరీ తగిలిందని మెసేజ్ వచ్చినా, ఫోన్ చేసినా నమ్మరాదు. మెసేజ్‌లు ఆగిపోవడం, సిమ్ పనిచేయకపోవడం, సిగ్నల్స్ తగలకపోవడం, అవాంఛనీయ మెసేజ్‌లు రావడం సిమ్ స్వాప్‌కు సంకేతాలు, వెంటనే సంస్థ సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించాలి. లోన్‌యాప్స్‌కు దూరంగా ఉండాలి. సైబర్‌నేరానికి గురై ఆర్థికంగా నష్టపోయిన బాధితులు వెంటనే పోలీసులను సంప్రదించాలి.సైబర్ మోసాల పట్ల యువతలో అవగాహన పెంచేందుకు ఆలిండియా యూత్ ఫెడరేషన్ నడుం బిగించింది.దేశవ్యాప్తంగా అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాల్లో సభలు, సమావేశాలు, సదస్సులు నిర్వహించనున్నది. ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తారు. ఒకవేళ మోసపోతే ఎవరికి ఫిర్యాదు చేయాలి. సైబర్ నేరాలకు సంబంధించి అందు బాటులో ఉన్నచట్టాలపై యువతలో అవగాహన పెంచేందుకు కృషి చేస్తారు. ప్రతి మండల రెవెన్యూ కార్యాలయం లేదా పోలీసు స్టేషన్‌లో సైబర్ నేరాలకు సంబంధించి ప్రత్యేకసెల్ ఏర్పాటు చేయాలి.●

# పిడుగు వల్ల భూమిపై కొత్తరకం పాస్ఫరస్!



**వాషింగ్టన్, ఏప్రిల్ 13:** అమెరికాలో ఇటీవల ఓ చెట్టుపై పడిన పిడుగు వల్ల భూమిపై గతంలో ఎన్నడూ కనిపించని సరికొత్త పాస్ఫరస్ ఏర్పడటానికి కారణమైంది. ఫ్లోరిడా యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్త మాథ్యూ పసెక్ దానిని గుర్తించారు. నూతన పాస్ఫరస్ పదార్థం ఘన రూపంలో ఉన్నదని పసెక్ తెలిపారు. దానిని ఓ శిలలో గుర్తించామని ఆయన పేర్కొన్నారు. ఫ్లోరిడాలోని న్యూపోర్ట్ రిచే ప్రాంతంలో ఓ చెట్టుపై పడిన పిడుగు దాని వేర్లపై పోగుపడిన ఇనుమును..చెట్టు లోపల ఉన్న కార్బన్‌ను అధిక ఉష్ణోగ్రతలో మండించింది. ఫలితంగా జరిగిన రసాయనిక చర్యల వల్ల కొత్త రకం పాస్ఫరస్ పదార్థం ఆవిర్భవించిందని పసెక్ తెలిపారు. అంతరిక్షంలో మాత్రమే ఇలాంటి పదార్థాల ఉనికికి అవకాశముంటుందన్నారు.

# ఒకే నియోజకవర్గం నుంచి అన్నాతమ్ముళ్ల పోటీ

## మాజీ సిఎం బంగారప్ప నియోజకవర్గంలో విచిత్రం



**శివమొగ్గ, ఏప్రిల్ 13:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి దివంగతనేత ఎస్ బంగారప్ప కుమారులు ఇపుడు రెండుపార్టీలతరపున ఒకే నియోజకవర్గంలోపోటీకి దిగారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలనుంచి ఇద్దరు సోదరులు పోటీచేస్తుండటం ఇపుడు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది వచ్చేనెల పదవ తేదీ ఎన్నికలకు వెళుతున్న కర్ణాటకలో కుమార్ బంగారప్ప, మధుబంగారప్పలు ఒకరిపై ఒకరు ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. శివమొగ్గజిల్లాలోని సోరబా నియోజకవర్గంనుంచే వీరిద్దరూ పోటీకి దిగారు. ఆయన తండ్రి బంగారప్ప 1967నుంచి 1994లవ రకూ ఇదే నియోజకవర్గంనుంచి ప్రాతి నిధ్యం వహించి తర్వాత లోక్‌సభకు ఎన్నికయ్యారు. కుమార్ బంగారప్ప బిజెపినుంచి పోటీచేస్తు సోరబానుంచి మళ్లీ ఎన్నికయ్యేందుకు కృషిచేస్తుంటే ఆయన తమ్ముడు మధుబంగారప్ప కాంగ్రెస్ టికెట్‌పై ఇక్కడినుంచే పోటీలో ఉన్నారు. 2018 ఎన్నికల్లో కుమార్ బంగారప్ప మధును 3286 ఓట్లతో ఓడించారు. 2018 ఎన్నికల సమయంలోనే కుమార్ బిజెపిలోచేరి పోటీచేసారు. కాంగ్రెస్‌కు రాజీనామాచేసి బిజెపి టికెట్‌పొంది పోటీచేసి గెలిచారు. అప్పటికి మధు సోరబానుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. జెడిఎస్‌నుంచి మళ్లీ ఎన్నికయ్యేందుకు కృషిచేస్తూ 2021లో కాంగ్రెస్‌లో చేరారు. సోదరుల పోటాపోటీలమధ్య ఎన్నికల సమరం ఆసక్తికరంగా మారింది. కుటుంబ వివాదాలుకూడా ప్రచా రంలోకి వచ్చాయి. రెండు వైపులా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం ప్రారం భించారు. 2004నుంచి ఈ సోదరులు ఎన్నికల ప్రత్యర్థులుగా ఉన్నారు. అప్పటికే బంగారప్ప జీవించి ఉన్నారు కూడా. కుమార్ బంగారప్ప సోరబానుంచి నాలుగు పర్యాయాలు గెలిచారు. మంత్రిగాకూడా వ్యవహరించారు.

మధు బంగారప్ప 2013లో గెలిచారు. కన్నడ చలన చిత్ర రంగంలోకూడా వీరు చిరపరిచితులే.

కుమార్ నటుడిగా కొన సాగితే మధు నటుడిగానే కాకుండా నిర్మాతగా కూడా పని చేసారు. వారి తండ్రి తరహా లో నే ఇద్దరూ రాజకీయాల్లోకి రావాలన్న లక్ష్యంతో రెండు పార్టీలనుంచి ప్రాతినిధ్యం వహి స్తున్నారు. కుమార్ కాంగ్రెస్‌లో ఉంటే మధు బిజెపి, జెడిఎస్, సమాజ్ పార్టీల నుంచి కూడా పోటీచేసిన సందర్భాలున్నాయి.

# బిబిసి ఇండియాపై ఇడి కేసు నమోదు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** ప్రముఖ మీడియా సంస్థ బిబిసి ఇండియాపై ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఇడి) కేసు నమోదు చేసింది. విదేశీ నిధుల వ్యవహారంలో ఫెమా నిబంధనలను ఉల్లంఘించినట్లు పేర్కొంది. ఈ కేసులో ఆర్థిక లావాదేవీల వివరాలు సమర్పించాలని బిబిసి ఇండియాను ఆదేశించింది. అలాగే విదేశీ రెమిటెన్సు ల(ప్రవాసుల నుంచి అందిన నిధుల) వివరాలు పరిశీలిస్తున్నట్లు ఇడి వర్గాలు తెలిపాయి. బిబిసి ఇండియా కార్యాలయంలో కొద్ది నెలల క్రితం ఐటిశాఖ తనిఖీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. కొన్నిరోజులపాటు నిర్వహించిన ఆ తనిఖీలను సోదాలు కాదు..సర్వే అని అధికారులు ఆ సందర్భంగా పేర్కొన్నారు. అయితే, 2002 గుజరాత్ అల్లర్ల వెనుక అప్పటి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న ప్రస్తుత ప్రధాని మోడీ హస్తం ఉన్నదంటూ బిబిసి వివాదాస్పద డాక్యుమెంటరీని ప్రసారం చేసిన కొన్ని రోజులకే ఈ తనిఖీలు జరగడం గమనార్హం. గుజరాత్ అల్లర్లలో మోడీ ప్రమేయముందంటూ ఇండియా ద మోడీ క్వశ్చన్ పేరుతో రెండు భాగాలుగా ఇటీవల విడుదలైన డాక్యుమెంటరీలో బిబిసి పేర్కొంది. దానిపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అల్లర్ల విషయంలో న్యాయస్థానాల్లో మోడీకి క్లీన్‌చిట్ లభించాక ఇలా అభాండాలు వేయడమేమిటని బిజెపి అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ డాక్యుమెంటరీ లింకుల్ని కేంద్రప్రభుత్వం సోషల్ మీడియాలో నిషేధించింది.

# ఖర్గేతో శరద్‌పవార్ భేటీ


## విపక్ష ఐక్యకూటమిపై విస్తృత చర్చలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** పార్లమెంటుకు వచ్చే ఏడాదిజరిగే సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని బిజెపిని ఓడించేందుకు దేశంలోని విపక్షాలన్నీ ఐక్యకూటమిగా ఏర్పడాలన్న లక్ష్యంతో బీహార్‌సిఎం, డిప్యూటిసిఎంలు వివిధ పార్టీలనేతలను కలుసుకుంటున్న తరుణంలో ఇపుడు శరద్‌పవార్‌సైతం అందుకు సిద్ధం అవుతున్నారు. రెండురోజులనుంచి బీహార్‌సిఎం నితీష్‌కుమార్, డిప్యూటిసిఎం తేజస్వియాదవ్‌లు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, ఎఐసిసి మాజీ అద్యక్షుడు రాహుల్‌గాంధీ ఇతర నాయకులను ఖర్గేనివాసంలోకలిసి కూటమి ఐక్యతపై చర్చలుజరిపిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్‌ను కూడా ఆయన నివాసంలోకలిసి ఐక్యకూటమిపై చర్చలుజరిపారు. ఇపుడు నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్‌పవార్‌కూడా కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్‌తో భేటీ అయ్యేందుకు సిద్ధమయ్యారు. ఈ సమావేశంలో రాహుల్‌గాంధీకూడా ఉన్నట్లు సమాచారం. పవార్ మహారాష్ట్రనుంచి ఈ సాయంత్రమే బయలుదేరి ఢిల్లీకి వెళ్లారు. ప్రతిపక్ష ఐక్యతపై చర్చలు మరింత పరిధిని పెంచేందుకు ఆయనసైతం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. భావసారూప్యతకలిగిన పార్టీలన్నింటినీ ఒకేవేదికపైకి తెచ్చి బిజెపికి చెక్‌పెట్టాలని నిర్ణయించారు. అయితే పవార్ ఇటీవలే పారిశ్రామికవేత్త గౌతమ్ ఆదానికి మద్దతు పలుకుతూ ముందుకువచ్చారు. ఆదాని వ్యవహారంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ దర్యాప్తుకంటే సుప్రీంకోర్టు న్యాయమూర్తిచేత విచారణజరిపించడమే మేలని ఆయన పేర్కొన్నారు. విపక్షాలన్నీ జెపిసిదర్యాప్తునకు డిమాండ్‌చేస్తే పవార్ మాత్రం సుప్రీం న్యాయమూర్తితో విచారణజరిపించాలని డిమాండ్‌చేయడం విపక్షాలనుసైతం కలవరపరిచింది. ఇపుడు తాజాగా పవార్ ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే, మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీలతో భేటీకావడం మరింతప్రాధాన్యతను సంతరించుకుంది. ఢిల్లీలోనే ఉన్న సిఎం నితీష్, డిప్యూటి సిఎం తేజస్విలు కూడా పవార్‌ను కలిసి చర్చలు జరుపుతారన్న వార్తలు ఇపుడు దేశ రాజధానిలో గుప్పుమన్నాయి.

# ఎన్‌సిఇఆర్‌టి 11వ తరగతి పుస్తకం నుంచి

## మౌలానా ఆజాద్ పాఠ్యాంశం తొలగింపు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్( ఎన్‌సిఇఆర్‌టి ) 11వ తరగతి పాఠ్య పుస్తకం నుంచి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ పాఠ్యాంశాన్ని తొలగించారు. పాఠ్యపుస్తకం నుంచి స్వతంత్ర భారత దేశపు మొదటి విద్యాశాఖమంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ పాఠ్యాంశాన్ని తొలగించడంపై విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే ఎన్‌సిఇఆర్‌టి పాఠ్య పుస్తకాల నుంచి మహాత్మాగాంధీ హత్య, స్వాతంత్ర్యానంతరం గాంధీ పాత్రకు సంబంధించిన పాఠ్యాంశాలను తొలగించడం వివాదాస్పదమైంది. గాంధీ హత్యానంతరం ఆనాటి నెహ్రూ ప్రభుత్వం ఆర్‌ఎస్‌ఎస్‌పై కొంతకాలంపాటు నిషేధం విధించింది. ఈ చారిత్రక వాస్తవాల్ని విద్యార్థులకు తెలియకుండా చేయడమేమిటని పలువురు విద్యావేత్తలు ప్రశ్నిస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగ రూపకల్పన కోసం రాజ్యాంగ పరిషత్‌కు 1946లో ఎన్నికలు జరిగాయి. ఆ సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న ఆజాద్‌ది కీలక పాత్ర. దేశానికి స్వాతంత్ర్యాన్ని ప్రకటించడానికి ముందు ఏర్పాటు చేసిన బ్రిటీష్ కేబినెట్ మిషన్‌తో భారత్ తరపున చర్చల బృందానికి ఆజాద్ నేతృత్వం వహించారు. దేశాన్ని రెండుగా విడగొట్టాలన్న జిన్నా ఆలోచనల్ని ఆజాద్ గట్టిగా వ్యతిరేకించారు.

# కర్ణాటకలో సంకీర్ణ ప్రభుత్వం - పీపుల్స్ పల్స్ సర్వే

**బెంగళూరు, ఏప్రిల్ 13:** మే నెలలో కర్ణాటక అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ ఎన్నికల ఫలితాలు రాబోయే పార్లమెంటు ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు కూడా భావిస్తున్నారు. ముఖ్యంగా అధికార బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల మధ్య హోరాహోరీ పోరు జరిగే అవకాశాలున్నాయి. ఈ క్రమంలో పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ కర్ణాటకలో ప్రీపోల్ సర్వేను నిర్వహించింది. మొత్తం 224 అసెంబ్లీ స్థానాలకు గాను మెజార్టీకి అవసరమైన 113 సీట్లను ఏ పార్టీ కూడా గెలుచుకోలేదని పీపుల్స్ పల్స్ సర్వేలో తేలింది. కర్ణాటకలో మళ్లీ హంగ్ వస్తుందని వెల్లడైంది. జెడిఎస్ నేత కుమారస్వామి మరోసారి కింగ్ మేకర్ కానున్నారని తేలింది. ప్రాబబిలిటీ ప్రొఫెషనల్ మెథడాలజీ పద్ధతిలో ఈ సర్వేను నిర్వహించారు. మొత్తం 56 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సర్వేచేశారు. ప్రతి నియోజకవర్గంలో ఐదు పోలింగ్ స్టేషన్లను ఎంపిక చేసి, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో 20 శాంపిల్స్ తీసుకున్నారు. మొత్తం 5,600 శాంపిల్స్ సేకరించడం జరిగింది. పురుషులు, స్త్రీలు, పేదలు, సంపన్నులు, కులం, వయస్సు ప్రాంతం ఇలా అన్నీ తగు నిష్పత్తిలో ఉండేలా శాంపిల్స్‌ను సేకరించి అనలైజ్‌చేశారు. కర్ణాటకలో ఏ పార్టీకి అధికారాన్ని ఏర్పాటు చేసేంత మెజార్టీ రాదు. కాంగ్రెస్ అధిక స్థానాలను




గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరిస్తుంది. కాంగ్రెస్‌కు 98(95 నుంచి 105 స్థానాలు), బిజెపికి 92 (90 నుంచి 100 మధ్య సీట్లు) వస్తాయి. కుమారస్వామి జెడిఎస్ పార్టీ 27 సీట్లను (25 నుంచి 30 మధ్య) గెలుచుకుంటుంది. గాలి జనార్ధన్‌రెడ్డి స్థాపించిన కెఆర్‌పీ పార్టీకి ఒకటి లేదా రెండు సీట్లు రావచ్చు. ఎంఐఎం, ఎస్డీపిఐ, ఆప్ పార్టీలకు ఒక్క సీటు కూడా రాకపోవచ్చు. 2018 నాటి హంగ్ ఫలితాలు మళ్లీ పునరావృతం అవుతాయి. కాంగ్రెస్‌కు 41శాతం, బిజెపికి 36శాతం, జెడిఎస్‌కు 16శాతం, ఇతరులకు 7శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉంది. గత ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్ పార్టీ బలం మరో 18 సీట్లు పెరగొచ్చు. ఇదే సమయంలో బిజెపి 12 సీట్లు, జెడిఎస్ 10 సీట్లను కోల్పో నున్నాయి. ముఖ్య మంత్రిగా ఎవరుండాలనే విషయంలో ఎక్కువ మంది ప్రజలు కాంగ్రెస్ నేత సిద్ధరామయ్యకే జై కొట్టారు. సిద్ధరామయ్య సిఎంగా ఉండాలని 32శాతం మంది కోరుకున్నారు. యెడ్యూరప్పకు 25శాతం మంది, ప్రస్తుత సిఎం బొమ్మైకు 20శాతం మంది, కుమారస్వామికి 18శాతం మంది, డికె శివకుమార్‌కు 5శాతం మంది అనుకూలంగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఎక్కువ మంది అభిప్రాయపడ్డారు. ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ సాధించేంత మెజార్టీ వచ్చే అవకాశం లేకపోవడంతో కుమారస్వామి మరోసారి కీలక పాత్ర పోషించే అవకాశాలున్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ లేదా బిజెపికి కుమారస్వామి మద్దతు అవసరమవుతుంది.

# 68.53కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు

## 68.40 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 13:** ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో ఈ ఉధృతి మరింత ఆందోళన కలిగిస్తోంది. కరోనా కేసులు గురువారం నాటికి 68.53కోట్ల మందికి పెరిగితే మరణాలు 68.40 లక్షలమందివరకూ ఉన్నట్లు తేలింది. మరో 39,609 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.81కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.82 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.33 లక్షలమంది చనిపోయారు. మరో 6415 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.96 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికాదేశాల్లో మొత్తం 12.59 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 16.25 లక్షలమందిచనిపోయారు. మరో 6888 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.08 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.58 కోట్లమందికి కరోనాసోకి 15.42 లక్షలమందిచనిపోయారు. మరో 15,524 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.01 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.41 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికాదేశాల్లో 6.84 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,161 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికికరోనాసోకి వారిలో 2,58,682 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,953 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయి 26,824 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగామరో 1,50,410 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు స్పష్టం అయింది.

# ఐపిఎల్‌మాజీ ఛైర్మన్‌పై సుప్రీం ఆగ్రహం

## బేషరతుగా క్షమాపణలుచెప్పాలని ఆదేశం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** ఐపిఎల్‌మాజీ ఛైర్మన్ ప్రస్తుతం విదేశాల్లో తలదాచుకుంటున్నలలిత్‌మోడీపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. న్యాయవ్యవస్థపై తన సోషల్‌మీడియా ఖాతాలోచేసిన పోస్టులను తీవ్రంగాపరిగణించింది. ఆయనేమీ చట్టానికి అతీతుడు కాదని తక్షణమే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కోరింది. జస్టిస్ ఎంఆర్‌షా, సిటి రవికుమార్‌లతోకూడిన బెంచ్ గురువారం లలిత్‌మోడీ తరపున దాఖలయిన అఫిడవిట్‌పై అసంతృప్తి వ్యక్తంచేసింది. మాజీ ఐపిఎల్ కమిషనర్ వెంటనే సోషల్‌మీడియాద్వారానే క్షమాపణలుచెప్పాలని అగ్రశ్రేణి దినపత్రికల్లో కూడా క్షమాపణ చెపుతున్నట్లు ప్రకటన రావాలని ఆదేశించింది. క్షమాపణలు చెప్పేముందు సర్వోన్నత న్యాయస్థానం అఫిడవిట్‌నుకూడా దాఖలుచేయాలని, అందులో భవిష్యత్తులో ఇలాంటి పోస్టులు చేయబోమని స్పష్టం చేయాలనికూడా ఆదేశించింది. ఇలాంటిపోస్టులవల్లనే న్యాయవ్యవస్థప్రతిష్టను దిగజారుస్తు న్నారని న్యాయమూర్తులు తీవ్ర వ్యాఖ్యలుచేసారు.

# ఇమ్రాన్ రెండో వివాహం షరియా చట్టాలకు విరుద్ధం

## మతపెద్ద ముఫ్తీ మహ్మద్ సయీద్ వెల్లడి

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 13:** మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ బుస్రాబీబీ వివాహం ఇస్లామిక్ చట్టాలప్రకారం జరగలేదని ఆ వివాహ తంతు నిర్వహించిన ముస్లిం పెద్ద వెల్లడించారు. షరియా నిబంధనలప్రకారం జరగలేదని మతపెద్ద మహ్మద్ సయీద్ వెల్లడించారు. బుష్రా బీబీ ఇద్దత్ కాలంలో ఉండగా 2018లో ఈ వివాహం జరిగిందని చెప్పారు. ఇద్దత్ సమయం అంటే మూడునెలలుగా పరిగణిస్తారు. ముస్లిం మహిళ ఆమెభర్త చనిపోయినా లేకఅప్పటివరకూ ఉన్న భర్తతో విడాకులు పొందినా ఈ మూడునెలలు కాలం వేచి ఉన్న తర్వాత మాత్రమే వివాహానికి సిద్ధం కావాలి. కానీ ఇమ్రాన్‌ఖాన్ బుస్రాబీబీ వివాహం పరంగా అలా జరగలేదని ముస్లిం మతపెద్ద ముఫ్తీ మహ్మద్‌సయీద్ వెల్లడించారు. పిటిఐ ఛైర్మన్‌పై ప్రస్తుత భార్య బుష్రా బీబీని ఇద్దత్‌కాలంలో ఉండగా చేసుకున్నారని దాఖలయిన పిటిషన్‌పై ఆయన వివరణ ఇచ్చారు. మహ్మద్ హనీఫ్ అనే వ్యక్తి దాఖలుచేసిన ఈ పిటిషన్‌తో బీబీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. మతపెద్ద మాట్లాడుతూ తనకు మాజీ ప్రధానితో మంచి సంబంధాలున్నాయని, ఆయన కోర్‌కమిటీలో తాను కూడా ఒకడినని అన్నారు. ఖాన్ తనను లాహోర్‌కు తీసుకెళ్లి దంపతుల నిఖా జరిపించాలని కోరినట్లు తెలిపాడు. బుష్రా సోదరిగా చెపుతున్న ఒక మహిళ వచ్చి ఈ దంపతులకు వివాహం జరిపించవచ్చని, షరియా నిబంధనలన్నింటినీ భర్తీచేసామని చెప్పిందని ఆ తర్వాతనే 2018 జనవరి ఒకటవ తేదీ వివాహ ప్రక్రియను పూర్తిచేసినట్లు తెలిపారు. ఇస్లామాబాద్‌లో ఈ దంపతులు కలిసి ఉంటున్నట్లు



తెలిపారు. ఫిబ్రవరి 2018లో ఖాన్ తనను సంప్రదించి ఈ వేడుకను మళ్లీ జరిపించాలనికోరారని, మొదటి నిఖా సమయంలో బుష్రా ఇద్దత్ సమయం పూర్తికాలేదని, 2017 నవంబరులో విడాకులు తీసుకున్నారని చెప్పారన్నారు. దీనితో మాజీ పిఎం బుష్రాబీబీని మొదటిపెళ్లి షరియా చట్టాలప్రకారంచేసుకోలేదని ఆయన తెలిపాడు. కొత్త సంవత్సరం రోజున తాను పెళ్లిచేసుకుంటే తప్పకుండా దేశ ప్రధానిని కాగలనన్న మూఢవిశ్వాసంతో ఇమ్రాన్‌ఖాన్ బుష్రాబీబీని చేసుకున్నారని పిటిషనర్ వాదించారు. రంజాన్ నాలుగోరోజు పిటిషనర్ హనీఫ్‌తనను సంప్రదించారన్నారు.

# కేంద్రమంత్రి, ఇద్దరు మాజీ సిఎంలు సహా

## 41 మంది బిజెపినేతలపై ఎఫ్ఐఆర్

**రాంచి, ఏప్రిల్ 13:** జార్ఖండ్‌లో బిజెపి కేడర్ నిర్వహించిన నిరసన దీక్షలో నిబంధనలు ఉల్లంఘించినందుకుగాను ఒక కేంద్ర మంత్రి ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు మొత్తం 41 మంది బిజెపి నాయకులపై జార్ఖండ్‌పోలీసులు కేసునమోదుచేసారు. కేంద్ర మంత్రి అర్జున్‌ముండా, మాజీ సిఎంలు రఘుబర్‌దాస్, బాబూలాల్ మరాండిలు నిషేధపు ఆంక్షలను ఉల్లంఘించి నిరసనలకు దిగారని, అందులోనూ జార్ఖండ్ రాజధానిలోని సెక్రటేరియట్ ఘెరావ్‌కు ఉపక్రమించారని పోలీసులు కేసులునమోదూచేసారు. నిరసన ప్రదర్శనసందర్భంగా ఉద్రిక్తతలు పెరుగుతుండటంతో పోలీసులు భాష్పవాయుగోళాలను విసిరారు. జలపిరంగులు ప్రయోగించారు. లాఠిఛార్జిచేసి నిరసనకారులను చెరెదరగొట్టారు. నిషేధపుటుత్తర్వులు సిఆర్‌పిసి 144వ సెక్షన్‌ప్రకారం వివిధ ఆంక్షలను అమలుచేసినా నిరసనకారులు ఉల్లంఘించారని పోలీసులు తెలిపారు. అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఆర్ ఎన్ అలోక్ మాట్లాడుతూ ఎఫ్ఐఆర్‌నమోదు చేసామని, ధుర్వాపోలీస్ స్టేషన్‌లో 41 మందిపై కేసులు నమోదుచేసినట్లు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఫిర్యాదుమేరకు ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసామన్నారు. కేసునమోదుపై ముండా మాట్లాడుతూ ఇదంతా రాజకీయ కుట్ర అని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ శాంతిభద్రతల్లో విఫలం అయ్యారని పేర్కొంటూ బిజెపి కేడర్ అంతిమయాత్రను నిర్వహించడంతో పోలీసులు చట్టవిరుద్ధం అని పేర్కొంటూ కేసులునమోదుచేసారు.



# ఓ మంత్రిని విమర్శిస్తూ పోస్టులు పెట్టినందుకు.. బిజెపి తమిళనాడు నేత సెల్వకుమార్ అరెస్ట్

**చెన్నై, ఏప్రిల్ 13:** బిజెపి పారిశ్రామిక విభాగం ఉపాధ్యక్షుడు ఎస్. సెల్వకుమార్‌ను కోయంబత్తూర్‌లోని సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. తమిళనాడు విద్యుత్‌శాఖమంత్రి సెంథిల్ బాలాజీకి వ్యతిరేకంగా బిజెపి ఐటి విభాగం సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతోందన్న ఆరోపణలున్నాయి. దీనికి సంబంధించి గతంలో బిజెపి ఐటి విభాగం అధ్యక్షుడిగా ఉన్న సిటిఆర్ నిర్మల్‌కుమార్‌పై మంత్రి సెంథిల్ బాలాజీ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ వేశారు. తన ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని ఆరోపిస్తూ రూ.2 కోట్ల పరువు నష్టం దావా వేశారు. దానిపై విచారణ సందర్భంగా అన్ని పోస్టులను తొలగించాలని, ఇక మీదట మంత్రికి వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయొద్దని హైకోర్టు ఆదేశించింది. అయితే, నిర్మల్‌కుమార్ ప్రస్తుతం అన్నాడిఎంకెలో చేరారు. ఆ తర్వాత పారిశ్రామిక విభాగం ఉపాధ్యక్షుడిగా ఉన్న సెల్వకుమార్ కూడా మంత్రిని విమర్శిస్తూ వ్యాఖ్యలు పోస్ట్ చేశారు.

# చైనాసరిహద్దువెంబడి అరుణాచల్‌లో 50 మినీ హైడల్‌ప్రాజెక్టులు

**వాలాంగ్(అరుణాచల్‌ప్రదేశ్), ఏప్రిల్ 13:** చైనా సరిహద్దుప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాల్లో విద్యుదీకరణకోసం అరుణాచల్‌ప్రదేశ్ సరిహద్దుగ్రామాల్లో 50 మినీ హైడ్రో విద్యుత్‌ప్రాజెక్టులు చేపట్టింది. పర్వతశ్రేణులున్న ఈ రాష్ట్రంలో ఎక్కువగా కనెక్టివిటీ సమస్యకూడా ఉన్నందున మిని హైడల్ విద్యుత్‌ప్రాజెక్టులతో సమస్యను పరిష్కరించుకునేదిశగా అరుణాచల్‌సిఎం పెమాఖండూ ప్రభుత్వం ముందుకు వచ్చింది. గోల్డెన్ జూబ్లి బోర్డర్ విలేజ్ విద్యుదీకరణ పథకం కింద మొత్తం 50 మైక్రో, మినీ చిన్నపాటి హైడ్రోపవర్ ప్రాజెక్టులు పదినుంచి 100 కిలోవాట్ల కెపాసిటీతో ఉన్నవాటిని నిర్మిస్తోంది. వీటి వ్యయం 200 కోట్లవరకూ ఉంటుందని అంచనా. దశలవారీగా మొదటిదశలో 17 ప్రాజెక్టులు నిర్మించి 1255 కిలోవాట్ల విద్యుత్‌ఉత్పత్తికి నిర్ణయించింది. ప్రాజెక్టు వ్యయం 50 కోట్లుగా ఉంటుంది. స్థానికంగానే ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను పంపిణీచేస్తారు. సరిహద్దులోని గ్రామీణ ప్రాంతాలను విద్యుదీకరించేందుకు ఉపకరిస్తుంది. పవర్‌గ్రిడ్‌కనెక్టివిటీసమస్యతో ఈగ్రామాలకు విద్యుత్‌సమస్య మరింతగా ఉంది. ఈ హైడల్‌ప్రాజెక్టులతో ఆసమస్య పరిష్కరించవచ్చని పెమా ఖండూ చెపారు. ప్రస్తుతంసరిహద్దుల్లోని దళాలు డీజిల్ జనరేటర్లపైనే ఆధారపడుతున్నారు. డిప్యూటి ముఖ్యమంత్రి చౌవనా మెయిన్ మాట్లాడుతూ 17 ప్రాజెక్టులు 11 జిల్లాల్లో కేంద్రీకృతం అయ్యాయని, 123 సరిహద్దుగ్రామాలకు మేలుజరుగుతుందని, 10,185 మందిప్రజలు లబ్దిపొందుతారన్నారు. భారత ఆర్మీకి చెందిన 15 శిబిరాలతోపాటు ఇండోటిబెట్ బోర్డర్‌పోలీస్, బిఆర్‌ఒ, మొత్తం 1800 మంది సిబ్బందికి కూడా ఈ 17 ప్రాజెక్టులద్వారా మేలు జరుగుతుందని డిప్యూటి సిఎం తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇటీవలే అంజా జిల్లాలో పర్యటించి తొమ్మిది ప్రాజెక్టులనుప్రారంభించారు. 725 కిలోవాట్లసామర్థ్యంతో ఈప్రాజెక్టులు పనిచేస్తాయి. డిచు నల్లా వందకిలోవాట్లప్రాజెక్టు వాస్తవాధీన రేఖకు సమీపంలో ఉంది. అంజా జిల్లాలోని కిబితూ ప్రాంతంలో ఈప్రాజెక్టును ఏర్పాటుచేసారు. ఎన్ని సమస్యలు వచ్చినా స్వల్పకాలవ్యవధిలోనే ప్రాజెక్టును పూర్తిచేసామని, ఈ ప్రాజెక్టురంగును ఆకుపచ్చరంగునుంచి ఎరుపురంగుకు మార్చామని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ధర్మేంద్రగగోయ్ తెలిపారు. ఆర్మీకి సంబంధించిన విభాగాల్లో ఎక్కువ ఆకుపచ్చరంగు, ఎరుపురంగుల్లో ఉంటాయి. అరుణాచల్‌ప్రదేశ్‌కు ఈ ప్రాజెక్టులు స్థిరాస్తి అని చెప్పేందుకువీలుగా ఈరంగులు వేసారు. అరుణాచల్‌ప్రదేశ్‌కు 1863 కిలోమీటర్ల పొడవైన చైనా సరిహద్దు ఉంది. మొత్తం సరిహద్దులో రాష్ట్రానికి 1126 కిలోమీటర్ల సరిహద్దు టిబెట్‌తో ఉంది. గడచిన కొన్నేళ్లలోనే అరుణాచల్‌ఇలాంటి పలు ప్రాజెక్టులను స్థాపించాయి.



# కేజ్రీవాల్ రాజకీయాల్లో నట్వర్‌లాల్

## ఢిల్లీసిఎంపై బిజెపి నేత ధ్వజం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ రాజకీయాల్లో నట్వర్‌లాల్‌గా మారిపోయారని బిజెపి వ్యంగ్యోక్తులు విసిరింది. ఒకప్పుడు ఆర్జెడి అదినేత అవినీతికి మారుపేరు అని చెప్పిన కేజ్రీవాల్ ఇపుడు ఆయన కుమారుడు తేజస్వి యాదవ్‌ను ఆలింగనం చేసుకుని స్వాగతిస్తోందని విమర్శించింది. బిజెపి జాతీయ ప్రతినిధి షెహజాద్‌పూనావాలా మాట్లాడుతూ బీహార్ ముఖ్యమంత్రి రాజకీయ నిస్సహాయత కారణంగా కాంగ్రెస్‌తోను ఆర్జెడితోను కూటమి కట్టుకున్నారని ఆరోపించారు. అయితే అదేక్రమంలో అరవింద్‌కేజ్రీవాల్ నిన్నమొన్నటివరకూ అవినీతిని చీల్చి చెండాడేస్తా అని చెప్పినవ్యక్తి యుటర్న్ తీసుకున్నారన్నారు. ఆర్జెడి తేజస్వియాదవ్, బీహార్‌సిఎం నితీష్‌కుమార్‌లను తననివాసంలోకలుసుకున్న విషయాన్ని ఈసందర్భంగా ఆయన ప్రస్తావించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేను కలిసిన తర్వాత జరిగిన ఈపరిణామంపై బిజెపి స్పందించింది. ప్రస్తుతం నితీస్‌కుమార్ రాజకీయ నిస్సహాయతలో ఉన్నారని అయితే అరవింద్‌కేజ్రీవాల్‌కు ఏమయిందో తెలియదని, అవినీతికి వ్యతిరేకంగాజరిగిన ఉద్యమంనుంచి పుట్టిన వ్యక్తి అని ఒకప్పుడు లాలూప్రసాద్‌ను వ్యతిరేకించి అవినీతి కింగ్ అని విమర్శించిన వ్యక్తి నేడు ఆయన కుమారుడిని కౌగలించుకుంటున్నారని ఎద్దేవాచేసారు. లాలూప్రసాద్‌కుటుంబం, రాహుల్‌గాంధీ కుటుంబాలనుకలిసి వారితో పొత్తులు పెట్టుకోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఒకప్పుడు అవినీతికి మారుపేరు లాలూ ప్రసాద్ అని చెప్పిన కేజ్రీవాల్ ఇపుడు భ్రష్టాచార్ బచావ్ కూటమిలో చేరడం ఏమిటని ప్రశ్నించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 10,154 మృతులు 15

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,86,160

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 10,154కేసులు నమోదయ్యాయి. మృతి 15 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,86,160కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,10,127మంది కోలుకోగా 44,998మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,035కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.71 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,52,291కి చేరగా, 79,98,400మంది వరకు కోలుకున్నారు. 1,48,470మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,57,440కి చేరింది. అందులో 67,69,467మంది కోలుకున్నారు. 71,665మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,80,539కి చేరింది. అందులో 40,38,709 మంది కోలుకున్నారు. 40,332మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,00,237కి చేరింది. అందులో 35,59,695 మంది కోలుకున్నారు. 38,053 మంది మరణించారు.

బిజెపి హటావో.. దేశ్‌కి బచావో పేరుతో

# నేటి నుంచి సిపిఐ ఇంటింటి యాత్ర ప్రారంభం

పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని నేతృత్వంలో యాత్ర



**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** కేంద్రంలోని బీజేపీ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక, మతోన్మాద విధానాలను ప్రజలకు వివరిస్తూ.. బీజేపీని గద్దె దించితేనే ప్రజలకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతో భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇంటింటి యాత్రను ప్రారంభించనుంది. ఈ యాత్రను బీజేపీకి హటావో.. దేశ్‌కి బచావో పేరుతో కొనసా గించనున్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో ఈ యాత్ర సాగనుంది. నేడు(అంబేద్కర్ జయంతి) ట్యాంక్‌బండ్‌పై గల బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి యాత్రను ప్రారంభించనున్నట్టు నాయకులు తెలిపారు. అంబేద్కర్ విగ్రహం నుంచి యాత్రను ప్రారంభించి ఇందిరాపార్క్ దగ్గర ప్రారంభ సభను నిర్వహించనున్నారు. ఈ యాత్రం ఈ నెల 14 నుంచి మే 15 వరకు కొనసాగించనున్నారు. గ్రామ కార్యదర్శి నుంచి రాష్ట్రస్థాయి నాయకుల వరకు సుమారు 5 లక్షల మంది ఏదో ఒకప్రాంతంలో జరిగే యాత్రలో పాల్గొంటారని యాత్రకు నాయకత్వం వహిస్తున్న రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. యాత్రకు సంబంధించిన కార్యాచరణను ఇప్పటికే రూపొందించుకున్నట్టు స్పష్టం చేశారు. యాత్రలో కేంద్ర అంశాలతోపాటు రాష్ట్ర విభజన హామీలను ప్రస్తావించనున్నట్టు తెలిపారు. సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు యాత్రను చేపట్టబోతున్నట్టు చెప్పారు. యాత్ర ప్రారంభ సూచికంగా శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి యాత్రను ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. అనంతరం ఇందిరాపార్క్ దగ్గర ప్రారంభ సభను ఏర్పాటు చేశామన్నారు. ఈ సభలో సీపీఐ జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె నారాయణ, అజీజ్ పాష పాల్గొంటారని తెలిపారు.

# బిఆర్ఎస్ దెబ్బకే దిగొచ్చిన కేంద్రం

విశాఖ స్టీల్‌ను కాపాడేందుకు సిఎం కెసిఆర్ కృషి:

ఎపి బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 13:** బిఆర్ఎస్ దెబ్బకే కేంద్ర ఉక్కు సహాయ మంత్రి విశాఖలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం లేదని,బలోపేతం చేయడానికే ప్రయత్నిస్తున్నామని ప్రకటించారని ఆ పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ పేర్కొన్నారు. విశాఖ స్టీల్‌ను కాపాడేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేశారని, ఆంధ్రా పార్టీలు మాత్రం పోరాడలేదని, ఏపీలో టిడిపి,వైసీపీ చేతులు ఎత్తేశాయని వ్యాఖ్యానించారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ మొదటి నుంచి ప్రైవేటీకరణపై పోరాడుతున్నారని, స్టీల్ ప్లాంట్‌ను అమ్మితే అధికారంలోకి వచ్చాక కెసిఆర్ కొంటామని చెప్పారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలపైన బిఆర్ఎస్ చీఫ్ కెసిఆర్ స్పష్టమైన విధానాన్ని ప్రకటించారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తే... మేం జాతీయీకరణ చేస్తామని స్పష్టం చేశారు. ఏపీలో వైసీపీ,టిడిపి సహా ఇతర పార్టీలు ప్రజలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తెలుగు ప్రజల పక్షాన నిలబడేది బిఆర్ఎస్ పార్టీ అనే విశ్వాసం ఏర్పడిందన్నారు. స్టీల్ ప్లాంట్ కార్మికులకు,ఉద్యోగులకు తాము అండగా ఉన్నామని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ముందుకు వెళ్లామన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విలువ దాదాపు రూ.3లక్షల కోట్లని, నాడు ప్లాంట్ కోసం విశాఖ ఉక్కు ఉద్యమంలో 32 మంది కార్మికులు మరణించారని గుర్తు చేశారు. ప్రైవేటీకరణ పేరుతో 35వేల కుటుంబాలను రోడ్డున పడేసేందుకు కేంద్రం కుట్ర చేసిందని ఆయన ఆరోపించారు. జాతి సంపదను కాపాడేందుకు సిఎం కెసిఆర్ చాలా కృషి చేస్తున్నారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై వెంటనే కేంద్రం పెట్టుబడి సాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. గనుల కేటాయింపు విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని, ప్లాంట్ భూములను ఆర్ఐఎన్ఎల్‌కు కేటాయించడం ద్వారా స్వయం సమృద్ధి సంస్థగా దీన్ని మలచాలని సూచించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునేలా స్పష్టమైన విధానాన్ని కేంద్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# విద్యుత్‌షాక్‌తో ముగ్గురు అన్నదమ్ములు మృతి





**హైదరాబాద్ (మెహిదీపట్నం), ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** విద్యుత్ షాక్‌తో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములు మృతి చెందిన సంఘటన టోలిచౌకీ పారామౌంట్ కాలనీలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పారామౌంట్ కాలనీలో అన్నస్, రిజ్వాన్, రజాక్ ముగ్గురు అన్నదమ్ములు నివాసం ఉంటున్నారు. బుధవారం సాయంత్రం సమయంలో ఇంట్లో నీరురాకపోవడంతో అన్నస్ (19) సంపువద్ద ఉన్న మోటార్‌ను ఆన్‌చేసేందుకు ప్రయత్నించగా అతడు ప్రమాదవశాత్తు షాక్‌కు గురయ్యాడు. పక్కనే ఉన్న తమ్ముడు రిజ్వాన్ (18) అన్నను కాపాడేందుకు ప్రయత్నించగా అతనికి కూడా షాక్ తగిలింది, ఇది గమనించిన మరో తమ్ముడు రజాక్ (16) తన ఇద్దరి అన్నలను కాపాడేందుకు ప్రయత్నించగా అతనికి విద్యుద్‌షాక్ తగలడంతో ముగ్గురు అన్నదమ్ములు ఘటనాస్థలంలోనే మృతి చెందారు. బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

# వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులు పూర్తి చేయాలి

విద్యా శాఖ కార్యదర్శి కరుణకు ఎమ్మెల్సీ ఎవిఎన్‌రెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, లోకల్‌బాడీ పాఠశాలల ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులను వేసవి సెలవులు ముగిసేలోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్సీ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నేతలతో కలిసి గురువారం విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణకు వినతిపత్రం సమర్పించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ విద్యా శాఖ కార్యదర్శిని కలిసిన వారిలో ఉన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఏవిఎన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో నెలకొని ఉన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని విద్యా శాఖ కార్యదర్శిని కోరారు. పాఠశాలల నిర్వహణ కోసం ఇచ్చే గ్రాంట్స్‌ను స్కూల్స్ ప్రారంభం నాటికే విడుదల చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్స్ తప్పకుండా ఉండాలని.. లేకపోతే పాఠశాలలను మంచి వాతావరణంలో నడపడం ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. మన ఊరు- మన బడి కార్యక్రమంలోని అన్ని పాఠశాలల్లో రెండో విడత ప్రారంభం చేసి సత్వరం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# కెసిఆర్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకనే నాపై ఆరోపణలు

## సుఖేశ్‌తో నాకెలాంటి పరిచయం లేదు: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 13:** సిఎం కెసిఆర్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకనే... తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ట్విటర్ వేదికగా మండిపడ్డారు. ఫేక్ చాట్‌లతో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన చెందారు. బిఆర్ఎస్ పార్టీపై ఉద్దేశపూర్వకంగానే పని కట్టుకుని అబద్ధపు ప్రచారాలు చేశారని ధ్వజమెత్తారు. ఈ క్రమంలోనే బిఆర్ఎస్ పార్టీకి సుమారు రూ.75 కోట్లు ఇచ్చానని చెప్పిన ఆర్థిక నేరగాడు సుఖేశ్ చంద్రశేఖర్‌తో తనకెలాంటి పరిచయం లేదని కవిత స్పష్టం చేశారు. నకిలీ చాట్‌లతో తనపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కెసిఆర్‌ను నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేకనే తనపై ఇలా దాడికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. కొన్ని మీడియా సంస్థలు ఉద్దేశపూర్వకంగానే తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్‌కు ఉన్న ప్రజాధరణ చూసి ఓర్వలేకపోతున్నారన్నారు. 'ఒక ఆర్థిక నేరగాడు అనామక లేఖ రాస్తే రాద్ధాంతం చేస్తున్నారు. ఆ లేఖను పట్టుకుని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసి రాద్ధాంతం చేయడం ఏంటని ప్రశ్నించారు. ఎంపీ అర్వింద్ బిజెపి టూల్ కిట్‌లో భాగంగానే సామాజిక బాధ్యమాల్లో బురద జల్లే కార్యక్రమానికి పూనుకొని... ఒక ప్రణాళిక ప్రకారం దానినే అమలు చేస్తున్నారని ఆమె తప్పుపట్టారు. బిజెపి ఆడుతున్న ఆటలు అందరికీ తెలుసునని... ఈ విషయాలను అందరూ గమనిస్తూనే ఉన్నారని హెచ్చరించారు. వాస్తవాలు తెలుసుకోకుండా పనిగట్టుకుని కొన్ని మీడియా సంస్థలు తప్పుడు వార్తలు ప్రచురించాయని తెలిపారు. కొందరు పాత్రికేయులు కనీస విలువలు పాటించకపోవడం అత్యంత బాధాకరమని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ ఎజెండాలో మీడియా సంస్థలు కూడా పావుగా మారడం,బిఆర్ఎస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేయడం చూస్తే ఎన్నికల ఏడాదిలో మరెంతో దిగజారి వార్తలు ప్రసారం చేస్తారని తెలంగాణ సమాజం గ్రహించాలని... జాగ్రత్త పడాలని సూచించారు. ఇది వరకు తన మొబైల్ ఫోన్ విషయంలో కూడా అదే పనిగా తప్పుడు వార్తలు రాశారని, మళ్లీ ఇప్పుడు క్రిమినల్ సుఖేశ్‌ను పావుగా వాడుకొని తెలంగాణ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పార్టీని, కెసిఆర్‌ను, వారి కుటుంబసభ్యులను బద్నాం చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు.

# కల్తీకల్లు పేరిట డికె అరుణ రాజకీయం తగదు

- తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలో కల్తీకల్లు పేరుతో డికె అరుణ రాజకీయం చేస్తూ గౌడకులస్తులను కించపరిచే విధంగా దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజ్‌గౌడ్ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో జేఏసీ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయ్‌కుమార్, వైస్ చైర్మన్ బొబ్బిలి రమేష్‌గౌడ్‌లు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతవారం రోజుల్లో మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిలో మరణించిన వారికి భాద్యత వహిస్తూ శ్రీనివాస్‌గౌడ్ రాజీనామా చేయాలని అనడం చూస్తుంటే దొంగే దొంగదొంగ అన్నట్లు ఉందన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో ఆమె కుటుంబసభ్యుల ఆధ్వర్యంలోనే పెద్దఎత్తున కల్లుకాంపౌండ్‌లు నడిపించి కల్తీకల్లు సృష్టించి అమ్మి కోట్లు దండుకుని నిజమైన గౌడ్‌లకు చెడ్డపేరు వచ్చే విధంగా చేశారన్నారు. కల్తీకల్లు విషయంపై ఇప్పటికే అధికారులు శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపారని ..దీనిపై ఇంకా రిపోర్టు రాలేదన్నారు. అయినప్పటికీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ స్పందించి బాధితులను పరామర్శించి వారికి అండగా నిలిచారని కల్తీకల్లు తేలితే



సమావేశంలో మాట్లాడుతున్న బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, ఎలికట్టె విజ్‌కుమార్‌గౌడ్, అయిలి వెంకన్నగౌడ్ తదితరులు

పిడియాక్ట్ పెడతామని చెప్పారని అయినప్పటికీ మంత్రి శ్రీనివాస్‌గౌడే దానికి బాధ్యత అన్నట్లు మాట్లాడటం సమజసం కాదన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై దుష్ప్రచారం, కక్షసాధింపు చర్యలు మానకపోతే ఆమె ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో వైస్‌చైర్మన్ గడ్డమీది విజయ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతగాని ఐలన్‌గౌడ్ ఇతర గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

# నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలి

> ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసేలా నూతన జాతీయ విద్యావిధానం
>
> చరిత్రలో పాఠ్యాంశాలను తొలగించిన కొత్త పాలసీ
>
> టిఎస్ యుటిఎఫ్ ఆవిర్భావ సభలో వక్తలు

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నూతన జాతీయ విద్యా విధానం-2020 ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసేది కాదని టీఎస్ యూటీఎఫ్ విమర్శించింది. జాతీయ విద్యా విధానం పేరిట పాఠ్యపుస్తకాల్లోని చరిత్ర పాఠ్యాంశాలను తొలగించిందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మండిపడ్డారు.

టీఎస్ యూటీఎఫ్ 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం సంఘం రాష్ట్ర కార్యాలయం చెన్నుపాటి భవన్‌లో ఘనంగా నిర్వహించినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ లక్ష్యాలను విస్మరించి కేంద్రీకరణ, ప్రైవేటీకరణ, కాషాయీకరణల దిశగా సాగుతున్న నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠ్యపుస్తకాల్లోని కింగ్స్ అండ్ క్రానికల్స్, మొఘల్ కోర్ట్‌స్, మహాత్మాగాంధీ హత్య, గుజరాత్ అల్లర్లు వంటి పాఠ్యాంశాలను తొలగించడం అంటే చరిత్రను మరుగున పరచడానికేనని విమర్శించారు. తరగతి గదిలో ఉపాధ్యాయుడు నిలబడే బోధించాలనటం ప్రభుత్వ విద్యారంగం విధ్వంసానికి, కేంద్ర పాలకుల రాజకీయ ప్రయోజనాల కోసమేనని విమర్శించారు. సీపీఎస్‌ను రద్దు చేయకుండా నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం ఉద్యోగులను మభ్య పెట్టడానికేనని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో ఉన్న జీతాలు, సప్లిమెంటరీ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వేసవి సెలవుల్లో ఉద్యోగులు, అన్ని యాజమాన్యాల ఉపాధ్యా యులకు సాధారణ బదలీలు, పదోన్నతులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# నడిపెల్లి హత్య కేసును ఛేదించిన పోలీసులు

## నిందితుల అరెస్టు: డిసిపి రామ్‌నాథ్ కేకన్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** భూమి తగాదాలో హత్యకు గురైన నడిపెల్లి లక్ష్మీకాంతరావు కేసును పోలీసులు ఛేదించారని డిసిపి రామ్‌నాథ్ కేకన్ గురువారం నిందితుల వివరాలు వెల్లడించారు. లక్ష్మీనారాయణ ఈ నెల 11న హత్యకు గురికాగా, ఈ కేసులో ఇద్దరు నిందితులు మామిడి శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్‌లను అరెస్టుచేసి హత్యకు ఉపయోగించిన వాహనాన్ని, కత్తిని స్వాధీనపరుచుకున్నామని డిసిపి రామ్‌నాథ్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. గత కొన్ని సంవత్సవాల నుంచి మామిడి శ్రీనివాస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. హత్యకు గురైన నడిపెల్లి లక్ష్మీనారాయణ, ఆయన భార్య, మరో నలుగురు నుంచి తీగల్‌పహాడ్ సిసిసి నస్పూర్‌లో 5.21 గుంటల భూమి కొంటానని యేడాది క్రితం మామిడి శ్రీనివాస్ అగ్రిమెంట్ చేసుకుని రూ. 30 లక్షలు అడ్వాన్సుగా ఇచ్చాడు. అయితే సదరు భూమిని రిజిస్ట్రేషన్ చేయించడానికి ఆరుగురిలో అయిదురు ఒప్పుకోగా లక్ష్మీకాంతరావు మాత్రం రేపు మాపు అంటూ దాటవేస్తున్నాడు. వారిద్దరి మధ్య గొడవలు కూడా ఉన్నాయి. భూమి రిజిస్ట్రేషన్ విషయంలో యేడాది నుంచి ఇబ్బందులకు గురిచేస్తుండడంతో లక్ష్మీకాంతరావును చంపేందుకు తన స్నేహితుడు దాసరి శ్రీనివాస్‌తో కలిసి మామిడి శ్రీనివాస్ పథకం వేశాడు. పథకంలో భాగంగా నడిపెల్లి లక్ష్మీకాంతరావును తాను ఉన్న చోటుకు మాట్లాడుకుందాం రమ్మని మామిడి శ్రీనివాస్ పిలిచాడు. ఆ తర్వాత భూమి రిజిస్ట్రేషన్ విషయమై మళ్లీ లక్ష్మీకాంతరావు ససేమిరా అనడంతో ముందే తెచ్చుకున్న కత్తితో లక్ష్మీకాంతరావుపై దాడిచేసి హత్య చేశాడు. ఆ తర్వాత దాసరి శ్రీనివాస్‌ను తీసుకుని బండిని అక్కడే వదిలి పారిపోయాడని తెలిపారు. ఈ కేసుని ఛేదించడంలో రామ్‌నాథ్ కేకన్ డిసిపి, మంచిర్యాల పర్యవేక్షణలో పి.సదయ్య, ఎసిపి, బెల్లంపల్లి ఆధ్వర్యంలో పనిచేసిన మహేందర్‌రెడ్డి సిఐ, మందమర్రి ఎస్ఐ అశోక్, రామకృష్ణాపూర్ విజయ్ ఎస్ఐ దేవాపూర్, హెడ్ కానిస్టేబుల్ పి.అజయ్‌కుమార్, ఎం దుర్గప్రసాద్, కానిస్టెబుల్స్, ఎన్‌సంపత్, జి.వెంకటేష్, టి.రవి, హోంగార్డు ఆఫీసర్ జి.రమేష్‌లను డిసిపి అభినందించారు.



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డిసిపి రామ్‌నాథ్‌కేకన్

# వ్యవసాయ డిప్లొమా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

## రాష్ట్ర పాలిటెక్నిక్ కళాశాలల డైరెక్టర్ పద్మజ

**కౌడిపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ డిప్లొమా విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉద్యోగాల కోసం అన్వేషించకుండా తమకున్న కొద్దిపాటి భూమిలో నూతన వ్యవసాయ సాగువిధానాలతోపాటు



క్రీడల్లో రాణించిన ఆగ్రికల్చర్ డిప్లొమా విద్యార్థులకు బహుమతులను అందజేసిన్న రాష్ట్ర పాలిటెక్నిక్ కళశాలల డైరెక్టర్ పద్మజ

కూరగాయల పంటల సాగుతో ఇతరులకు ఉపాధి కల్పించేంత ఉజ్వల భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని రాష్ట్ర పాలిటెక్నిక్ కళాశాలల డైరెక్టర్ పద్మజ పేర్కొన్నారు. బుధవారంరాత్రి కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులోని డాక్టర్ రామానాయుడు విజ్ఞాన జ్యోతి పాలిటెక్నిక్ కళాశాల 19వ వార్షికోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నూతన వ్యవసాయ సాగుపై పలు మెలకువలు, సేంద్రియ ఎరువుల ద్వారా సాగు, ఉద్యానవనాల పెంపకంపై డిగ్రీపట్టా పుచ్చుకున్న విద్యార్థులకు తగిన ఉద్యోగం రాకపోయినా అధైర్యపడవద్దన్నారు. మీరు నేర్చుకున్న నూతన సాగుపద్ధతిని మీ సొంత పొలాల్లో ప్రయోగాలు చేసి అధిక దిగుబడులు సాధించే నైపుణ్యత ప్రతి వ్యవసాయ డిప్లొమా విద్యార్థులకు ఉందని ఆమె గుర్తు చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ డిప్లొమా కళాశాలల్లో నంబర్-1 కళాశాలగా డాక్టర్ రామా నాయుడు విజ్ఞానజ్యోతి పాలిటెక్నిక్ కళాశాల ఉందని ఆమె గుర్తు చేశారు. ఇక్కడ చదువుకునే ప్రతి విద్యార్థికి కనీసం రెండుసార్లు తమ పుట్టిన రోజు వస్తుందని, ఆ రోజున తన తీపి జ్ఞాపికగా ఒక మొక్కను నాటి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలబడాలని ఆమె హితవు పలి కారు. అనంతరం హార్టికల్చర్ వికారాబాద్ జెడి చక్రపాణి మాట్లాడుతూ మీకు మరో 30 యేళ్ల వరకు ప్రభుత్వ ఉద్యోగాలైన ఎఇఒ, ఎఇ పదవులు రాలేకపోవచ్చు, అంతమాత్రాన మీరు అధైర్యపడకుండా కూరగాయలు, పూలు, పండ్లు ఇచ్చే తోటలను సాగుచేసుకోవడానికి ప్రభు త్వం మీకు రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. అనంతరం పాలిటెక్నిక్ డైరెక్టర్ పద్మజ, చక్రపాణి చేతుల మీదుగా డిప్లొమా పూర్తిచేసి, వార్షికోత్సవ సందర్భంగా కళశాలలో నిర్వహించిన క్రీడల్లో రాణించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలను బహూకరించారు. కార్య క్రమంలో పాలిటెక్సిక్ డైరెక్టర్‌తోపాటు విజ్ఞానజ్యోతి విద్యాసంస్థల జనరల్ సెక్రెటరీ జెఎస్ రావు, అడ్వయిజర్ కమిటీ చైర్మన్ అచ్యుత రాంప్రసాద్, సిఇఒ సత్యసాయికుమార్, డైరెక్టర్ పి.అర్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 45

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 13:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 45 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,42,858 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 6836 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,87,00,679మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,38,514 మంది కోలుకోగా (99.48శాతం) గురువారం 21 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 233కు చేరింది. గురువారం జిహెచ్ఎంసి పరిధిలో 18 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# అధికార అరాచకాలకు తగిన మూల్యం తప్పదు

ప్రమాద ఘటనపై విచారణ ఏది?: మాజీ ఎంపి రేణుకాచౌదరి

**కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రిల్ 13:** అధికార మదంతో అరాచకాలను కొనసాగిస్తున్న ప్రభుత్వానికి తగిన పరిణామాలు తప్పవని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపి రేణుకాచౌదరి అన్నా రు. సింగరేణి మం దలంలో గురువారం గేటురేల కాయల పల్లి, స్టేషన్ చీమలపాడు, చీమలపాడు గ్రామాల్లో సిలిండర్ పేలిన సంఘటనలో మృతి చెందిన అజ్మీర మంగు, బానోతు రమేష్, ధర్మసోతు లక్ష్మణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహా యం అంద జేసారు ఈ సందర్భంగా గేటురేలకాయలపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ సిలిండర పేలిన సంఘటనపై ప్రభుత్వం ఎందుకు విచారణ చేపట్టలేదని అసలు దొంగలను అరెస్ట్ చేయకుండా బాధిత కుటుంబాల పరామర్శకు వస్తున్న తనను అడ్డుకోవడమేంటని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లా ఆడబిడ్డను అడ్డుకోవాల్సిన అవసరం ఏంటని , ఏ చట్టం కింద నన్ను అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. రక్షక భటులు భక్షకబటులుగా మారారని విమర్శించారు. ఎంఎల్ఏలు గెలిచిన వారు అసెంబ్లీలో గొర్రెల మందల్లా మాట్లాడకుండా మౌనంగా ఉండటం ఏంటని అన్నారు. విధి నిర్వహణో తీవ్ర గాయాలపాలైన నవీన్‌కు రూ. 50లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు ఎన్నికల్లో డైలాగుల్లా కాకుండా పనిచేసే విధానాన్ని అలవర్చు కోవాలన్నారు. దర్మసోతు లక్ష్మణ్ మా కార్యకర్త అని ఆయన అంతిమసంస్కారాల్లో పాల్గొనటానికి వస్తుంటే నిలిపివేయడం ఏమిటన్నారు. లక్ష్మణ్‌కు నలుగురు ఆడప్లిలలను వారికి ఉచితంగా చదువు నేర్పించటమే గాకుండా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు.



మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎంపి రేణుకాచౌదని

# హెచ్‌ఎండిఏకు అవార్డుల పంట

గార్డెన్ పెస్టివల్‌లో 25 అవార్డులు సొంతం

**హైదరాబాద్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్‌ఎండిఎ)కు పంట పండింది. రాష్ట్ర ఉద్యానవన శాఖ ఏడవ గార్డెన్ ఫెస్టివల్‌లో హెచ్‌ఎండిఏ ఏకంగా 25 అవార్డులు గెలచుకుంది. శనివారం సాయంత్రం పబ్లిక్‌గార్డెన్ సెంట్రల్ లాన్‌లో జరిగే అవార్డుల ప్రధాన కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి చేతుల మీదుగా హెచ్‌ఎండిఎ అర్బన్ ఫారెస్టు డైరక్టర్ డా.బి. ప్రభాకర్ అవార్డులు అందుకోనున్నారు. అవార్డులకు ఎంపిక అవ్వడంపై హెచ్‌ఎండిఎ కమిషనర్ అరవిందకుమార్ ఫారెస్టు డైరక్టర్ ప్రభాకర్‌తో పాటు సిబ్బందిని అభినందించారు.



ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న ఉపాధి హామీ ఉద్యోగుల జెఎసి ప్రతినిధులు

# ఉపాధిహామీ పనిదినాలు పెంచి.. ఉద్యోగులకు పేస్కేల్ వర్తింపజేయాలి

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ ఉద్యోగ సంఘాల జెఎసి

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** కేంద్రం ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వ నిధులో కోత విధించడం బాధాకరమని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ లింగయ్య అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద ఈఏడాది 13.409కోట్లు పనిదినాలు కేటాయించాల్సి ఉందని ,కానీ ఈబడ్జెట్‌లో 5.19 కోట్ల పనిదినాలకు తగ్గించి కేవలం 7కోట్లు మాత్రం కేటాయించడం ద్వారా తీరని అన్యాయం జరుగుతుందన్నారు. కావున ప్రభుత్వం వెంటనే పనిదిలనాలను పెంచడంతోపాటు ఉద్యో గులకు పేస్కేల్ వర్తింప జేయాలని,తద్వారా ఉద్యోగ భద్రత ఏర్పడుతుందన్నారు. ప్రస్తుతం వ్యవసాయంలో యంత్రీకరణ పెరుగుతున్న నేపథ్యంలో కూలీలకు పనులు దొరకని పరిస్థితి నెలకొందని, ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పథకం ద్వారా వారికి కొంత ఆర్థిక చేయూతనందిచ్చని ఆనిధుల్లో సైతం కోత విదిస్తే నిరుద్యోగుల పరిస్థితి దయనీయంగా మారుతుందన్నారు. జేఏసీ జాతీయ ఉపాధ్యక్షులు అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ, పేద మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చారని ఆదే దిశగా ఆయాకుటుంబాలకు అన్యాయం చేయకుండా చూడాలన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా

# నేడు హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

**నెక్లెస్ రోడ్డు-ఎన్టీఆర్ మార్గ్-తెలుగుతల్లి జంక్షన్ మార్గాల మూసివేత**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 13:** అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి దాదాపు లక్ష మందిని సమీకరించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. హుస్సేన్ సాగర్ తీరాన జరిగే ఈ కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమం దృష్ట్యా నగరవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు పలుదారుల్లో వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 8 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. నెక్లెస్‌రోడ్, ఖైరతాబాద్, లక్డీకాపూల్, తెలుగుతల్లి జంక్షన్ రహదారుల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.

నెక్లెస్ రోడ్డు-ఎన్టీఆర్ మార్గ్-తెలుగు తల్లి జంక్షన్ వైపు వాహనాలకు అనుమతి లేదు. వాహనాల దారి మళ్లింపు ప్రాంతాలు... వాటి వివరాలు: పంజాగుట్ట,సోమాజిగూడ,ఖైరతాబాద్ నుంచి నెక్లెస్ రోడ్డు, రోటరీ వైపు వేళ్లే వాహనాలు... షాదన్ కాలేజీ మీదుగా వెళ్లాలని పోలీసులు తెలిపారు. సంజీవయ్య పార్కు,నెక్లెస్ రోడ్డు నుంచి ఎన్టీఆర్ మార్గ్,ఖైరతాబాద్ వైపు వెళ్లే వాహనాలు... రాణిగంజ్ మీదుగా వెళ్లాలని వివరించారు. లక్డీకపూల్ నుంచి ట్యాంక్‌బండ్,లిబర్టీ వైపు వెళ్లే వాహనాలు... తెలుగుతల్లి ఫ్లైఓవర్,లోయర్ ట్యాంక్ బండ్ వైపు మళ్లిస్తామన్నారు. ట్యాంక్‌బండ్,బిఆర్కేభవన్,తెలుగుతల్లి జంక్షన్ మీదుగా ఎన్టీఆర్ మార్గ్ వైపు వచ్చే వాహనాలు... లక్డీకపూల్ మీదుగా వెళ్లాలని సూచించారు. అఫ్జల్‌గంజ్ నుంచి ట్యాంక్ బండ్ మీదుగా సికింద్రాబాద్ వెళ్లే ఆర్టీస్ బస్సు లు... తెలుగు తల్లి ఫ్లైఓవర్,కట్ట మైసమ్మ,లోయర్ ట్యాంక్ బండ్, డీబీఆర్ మిల్స్,కవాడీగూడ మీదుగా వెళ్లాలని పోలీసులు పేర్కొన్నారు.

**పార్కింగ్ ప్రదేశాలు**

రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వచ్చే వాహనదారుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పీపుల్స్ ప్లాజా, జలవిహార్,బేబీ పాండ్,సంజీవయ్య పార్కు లోపలి వైపు,ఎన్టీఆర్ ఘాట్,మింట్ కంపౌండ్,ప్రసాద్ ఐమాక్స్,నూతన సచివాలయం వైపు వాహనాల పార్కింగ్‌కు ఏర్పాటు చేశారు.



## నిమ్స్‌లో చీమలపాడు అగ్నిప్రమాద బాధితులకు

# మంత్రి కెటిఆర్ పరామర్శ

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా చీమలపాడు అగ్నిప్రమాద బాధితులను బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కెటిఆర్ పరామర్శించారు. గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో తీవ్రంగా గాయపడిన నలుగురు బాధితులను నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గురువారం ఉదయం మంత్రి పువ్వాడ అజయ్, ఎంపిలు నామా నాగేశ్వర్ రావు, వద్దిరాజ్ రవిచంద్రలతో కలిసి నిమ్స్‌కు చేరుకున్న మంత్రి కెటిఆర్ బాధిఉతలను పరామర్శించి నలుగురి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం మీడియాతో మాట్లా డుతూ చీలమపాడు ఘటన దురదృష్టకరమని చెప్పారు. ప్రమాదంలో కుట్ర కోణం ఉందో ..లేదో దర్యాప్తులో తేలుతుందన్నారు. ఇప్పటికే మృతుల కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించామన్న కెటిఆర్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. కాగా ఏప్రిల్ 12న ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీపమలపాడులోని ఒక గుడిసెలో ప్రమాదవశాత్తు గ్యాస్‌సిలిండర్ పేలడంతో ముగ్గురు వ్యక్తులు మరణించిన విషయం తెలిసిందే.ఈప్రమాదంలో మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మే ళనం నిర్వహిస్తున్న సభాప్రాంగణానికి కొద్దిదూరంలో ఈ ప్రమాదం జరిగింది.

## మళ్లీ మిర్చి ధరలు ధమాల్

## క్వింటాలుకు రూ.5 వేలకుపైగా తగ్గింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** తెలంగాణలో మిర్చి ధరలు రోజుకో విధంగా ఉంటున్నాయి. తరచూ మిర్చి ధరలు హెచ్చుతగ్గులకు గురవుతున్నా యి. రాష్ట్రంలో రెండు రోజుల క్రితం క్వింటాలు 24,500 రూపాయల వరకూ ధర పలుకగా, ఇప్పుడు వ్యాపారులు 5 వేల రూపాయలకు పైగా తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. మంచి ధర ఉందని రైతులు మార్కెట్‌కు పంటను పెద్ద ఎత్తున తీసుకురావడంతో వ్యాపారులు ఏకమై ఒక్కసారిగా ధరలు తగ్గించడంతో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

రెగ్యులర్‌గా వచ్చే తేజ, 341 రకాలపై క్వింటాలుకు రెండు రోజుల్లో 4 నుండి 6 వేల రూపాయల వరకూ ధర తగ్గింది. కాగా ఇటీవల తగ్గిన మిర్చి ధరలు మళ్లీ పుంజుకున్నాయి. సీజను ప్రారంభం నుండి మార్కెట్లో మిర్చికి మంచి డిమాండ్ ఉంది. రాష్ట్రంలోని ఖమ్మం తదితర ప్రాంతాల మిర్చికి ఇతర దేశాల్లోన డిమాండ్ ఉండటంతో సరాసరిగా క్వింటా 20 వేల రూపాయలకు పైగా ధర దక్కుతోంది. అయితే ఇప్పుడు 17,500 నుండి 16,500 రూపాయల వరకూ వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు.

## అగ్నిమాపక భద్రతపై ప్రజల అవగాహనకు

# వ్యూహం రూపొందించాలి

● ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** అగ్నిమాపక భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వ్యూహం రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. ప్రజలను నిరంతరం సంసిద్ధం చేయవలసి అవసరం ఉందన్నారు. గురువారం బిఆర్‌కెఆర్ భవన్‌లో అగ్ని ప్రమాదాలపై సిఎస్ సమావేశం నిర్వహ్పించి అగ్ని ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన పలు భద్రతా చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్ మాట్లాడుతూ షాపింగ్ కాంప్లెక్స్‌లు, సినిమా హాళ్లు మొదలైనవాటిని ఎమర్జెన్సీ ఎగ్జిట్ పని చేస్తుందా లేదా అనే దానిపై జిహెచ్ఎంసి విస్తృత తనిఖీలు నిర్వహించి, అగ్ని మాపక భద్రతా చర్యలపై అవగాహన కల్పించేందుకు నివాస సంక్షేమ సంఘాలను సంప్రదించాలన్నారు. నగరంలో అన్ని పురాతన భవనాలను గుర్తించి, అగ్ని మాపక పరికరాలు ఏర్పాటు చేయాలని నోటీసులు జారీ చేస్తామన్నారు.



అన్ని షాపింగ్ కాంపెక్స్‌లు, మల్టిఫెక్స్‌లు, ఆసుపత్రులు, ఇతర వాణిజ్య సంస్థలను సకాలంలో అనిఖీలు నిర్వహించి, వాటి ప్రాంగణాల్లో అగ్నిమాపక భద్రతా పరికరాలను ఏర్పాటు చేసేలా కార్యాచరణ ప్రణిళిక సిద్ధం చేయాలని జిహెచ్ఎంసి, అగ్ని మాపక శాఖ అధికారులను సిఎస్ ఆదేశించారు. రెసిడెన్షియల్ జోన్‌లలో పనిచేస్తున్న రెడ్ కేటగిరి సంస్థలను గుర్తించి వాటిని తరలించేందుకు చర్యలు చేపట్టాల్సి న అవసరం ఉందన్నారు.ఈ సమావేశంలో పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి అరవింద్, అగ్నిమాపక శాఖ డిజి నాగిరెడ్డి, సిసిపి దేవేందర్‌రెడ్డితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అదానీ విషయంలో

# మోడీకి అవేవి వర్తించవు

మంత్రి కెటిఆర్ ఎద్దేవా

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ప్రధాని మోడీ అవినీతి గురించి మాట్లాడటం చాలా తేలిక అని మంత్రి కెటిఆర్ అన్నారు. అదానీ విషయానికి వస్తే అవినీతిపై మోడీ చేసే ప్రసంగాలు, నిబంధనలు ఏవి వర్తించవని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. దర్యాప్తు సంస్థలు కీలుబొమ్మలుగా ఎలా మారాయో దేశం మొత్తం గమనిస్తున్న దన్నారు. ఇడి, సిబిఐ ఎలా ప్రేక్షక పాత్ర పోషిస్తున్నాయో ప్రజలు చూస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వంపై సంచనల వ్యాఖ్యలు చేసి, చాలా విషయాలు బయటా ఎట్టినందుకు జమ్మూకశ్మీర్ మాజీ గవర్నర్ సత్య పాల్ మాలిక్‌ను అరెస్టు చేస్తారని ప్రచారం జరుగుతుంది, ప్రధాని మోడీ అవినీతి గురించి మాట్లాడటం చాలా తేలిక అన్నారు. కర్ణాటక లోని బిజెపి ప్రభుత్వం కమీషన్ల వ్యవహారంపై మాత్రం ఆయన స్పందించలేదన్నారు. అదానీ విషయానికి వస్తే అవినీతిపై ప్రసంగాలు, నిబంధనలు ఏవీ వర్తించవన్నారు.

# మున్సిపల్, అగ్రికల్చరర్ యూనివర్సిటీ, మోటారు వాహనాల ట్యాక్స్ సవరణ చట్టాలపై ఉత్తర్వులు జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 13:** మున్సిపల్, ఆగ్రికల్చర్ యూనివర్సిటీ,మోటారు వాహనాల టాక్స్ సవరణ చట్టాలపై ఉత్తర్వులు జారీ అయ్యాయి. గతేడాది అసెంబ్లీ, శాసనమండలి మున్సిపల్ సవరణ చట్టం,వ్యవసాయ విశ్వవిద్యాలయం సవరణ చట్టం,మోటారు వాహనాల పన్ను సవరణ చట్టానికి సవరణలు చేస్తూ శాసనసభతో పాటు శాసనమండలి ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఆ తర్వాత బిల్లులను గవర్నర్‌కు పంపగా మూడు బిల్లులకు ఆమోదముద్ర వేశారు.

ఈ క్రమంలో ఏప్రిల్ 13వ తేదీతో గెజిట్ నోటిఫికేషన్ వెలువడింది. మున్సిపల్ చట్టంలో ప్రభుత్వం పలు సవరణలు తీసుకువచ్చింది. మేయర్,ఛైర్‌పర్సన్లపై ఆవిశ్వాసానికి కాలపరిమితిని మూడు నుంచి నాలుగేళ్లకు పెంచుతూ చట్ట సవరణ బిల్లును తెచ్చింది. ఈ బిల్లుకు ఉభయ సభలు ఆమోదం తెలిపాయి.

అలాగే ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ (సవరణ) చట్టం,1963లోని సెక్షన్ 2,6, యాక్ట్ నంబర్ 24కు సవరణలు ప్రతిపాదించింది. సవరణతో విశ్వవిద్యాలయం హోమ్ సైన్స్ కోర్స్ పేరును కమ్యూనిటీ సైన్స్‌గా మార్చడంతో పాటు బిఎస్సీ అగ్రికల్చర్, హార్టికల్చర్ కోర్సులకు అనుబంధ గుర్తింపు ఇచ్చే అధికారం యూనవర్సిటీకి ఇస్తూ చట్ట సవరణను తీసుకువచ్చింది. అలాగే మోటారు వాహనాల పన్ను సవరణలో భాగంగా... మోటారు వాహనాల జీవిత పన్ను చెల్లింపుల్లో అవకతవకలను అరికట్టేందుకు 1963 ఎంవీ యాక్ట్‌ను ప్రభుత్వం సవరించింది.

ఆయా వాహనాలపై జీవిత పన్నును తగ్గించేందుకు ఖరీదు ఎక్కువైన ప్పటికీ తక్కువ ధరతో ఇన్‌వాయిస్‌లను సృష్టించి రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదుల మేరకు సవరణ బిల్లును తీసుకువచ్చింది.

## పోలియో వ్యాక్సిన్ వికటించి పసికందు మృతి

**హైదరాబాద్ (సైదాబాద్), ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** బస్తీ దవాఖానాలో పోలి యో వ్యాక్సిన్ విక టించి 52 రోజుల చిన్నారి బాబు మృతి చెందిన సంఘటన ఐఎస్‌సదన్ డివిజన్ సుబ్ర మణ్యనగర్‌లో జరిగింది. దేవరకొండ మండలం బాలునాయక్ తండాకు చెందిన లచ్చిరాం, మౌనిక దంపతులు నగరానికి వలసవచ్చి ఖాజాబాగ్‌లోని గుడిసెల్లో నివాసముంటున్నారు. లచ్చిరాం ప్రైవేటు కళాశాలలో స్వీపర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం తమ కుమారుడికి లక్ష్మీనగర్ బస్తీ దవఖానాలో పోలియో చుక్కలు వేయించారు. అయితే రాత్రి సమయంలో రక్త విరోచనలు అయి బాబు మృతి చెందాడు. తమ కుమారుడి మృతికి బస్తీ దవఖానా సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ తల్లిదండ్రులు గురువారం సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## నానో యూరియాతో 50 శాతం వరకు నత్రజని ఆదా

కేంద్ర ఎరువుల మంత్రిత్వ శాఖ ఆడిట్‌లో వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** నానో ఎరువులు అత్యంత ప్రభావ వంతమైన రకం ఎరువులు. ఇవి సూక్ష్మ రేణువుల ద్వారా పంటలకు నత్రజని వంటి పోషకాలను అందిస్తాయి. ఈ నేపథ్యంలో నానో యూరియాను వర్తింప చేసిన తర్వాత నత్రజని వినియోగాన్ని ఆదా చేయడంలో 25 నుండి 50 శాతం వ్యత్యాసాన్ని కేంద్ర ఎరువుల మంత్రిత్వ శాఖ ఆడిట్‌లో వెల్లడైంది. 500 మిల్లీ లీటర్ల నానో యూరియా బాటిల్ 45 కిలోల యూరియా బ్యాగ్‌కు సమానంగా ఉంది. నానో యూరియా లిక్విడ్‌ను గత ఏడాది ప్రపంచంలోనే అతి పెద్ద సహకార సంస్థ ఇండియన్ ఫార్మర్స్ అండ్ ఫర్టిలైజర్ కోపరేటివ్ (ఇఫ్కో) సంప్రదాయ యూరియా స్థానంలో దాని అవసరాన్ని 50 శాతం తగ్గించేందుకు నానో యూరియను అందుబాటులోకి తెచ్చింది. కాగా రసాయనాలు, ఎరువులపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నానో ఫెర్టిలైజర్స్ ఫర్ సస్టైనబుల్ క్రాప్ ప్రొడక్షన్ అండ్ మెయింటెనింగ్ సాయిల్ హెల్త్ పేరుతో తన నివేదికలో నానో ఎరువులను వర్తింప చేయడంలో క్షేత్ర పరీక్షలను క్షుణంగా తనిఖీ చేయాలని స్పష్టం చేసింది. వైవిధ్యం, ప్రభావాలకు గల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించాలని, వ్యత్యాస పరిధిని తగ్గించడానికి లేదా తీసివేయడానికి నానో యూరియాను సముచితంగా ఎలా వర్తింప చేయాలనేదానిపై పంట నిర్దిష్ట విధానాలు రూపొందించబడాలని కమిటీ సూచించింది. దేశంలోని అన్ని వ్యవసాయ వాతావరణ ప్రాంతాలు, నేల రకాల్లోని అన్ని ప్రధాన పంటలను కవర్ చేయడం ద్వారా సమగ్ర దీర్ఘకాలిక అంకితభావంతో కూడిన పరిశోధనను కూడా కమిటీ సిఫార్సు చేసింది. ఈ అధ్యయనాన్ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (డిఎఆర్ఇ), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఏఆర్), అన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ఎరువుల తయారీ కంపెనీలతో కలిసి నిర్వహించాలని పార్లమెంటరీ కమిటీ పేర్కొంది. కాగా నానో యూరియాను ఉపయోగించడం వల్ల కేంద్రాన్ని ఏటా సబ్సిడీ బిల్లులో సుమారు 24,687 కోట్ల రూపాయలు ఆదా అవుతుందని అంచనా.

# 18 కేంద్రాల్లో ప్రారంభమైన ఎస్ఎస్‌సి మూల్యాంకనం

## మే మొదటి వారంలో ఫలితాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 3 నుంచి ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు గురువారంతో ముగిశాయి. ఎస్ఎస్‌సీ ప్రధాన పరీక్షలు ఈ నెల 11తోనే ముగిసినప్పటికీ 12, 13 తేదిల్లో ఓఎస్ఎస్‌సీ పరీక్షలు జరిగాయి. 10వ తరగతి పరీక్షలు ముగియడంతో గురువారం నుంచే మూల్యాంకనం ప్రక్రియను ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 కేంద్రాల్లో మూల్యాంకనాన్ని ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. గురువారం ప్రారంభమైన మూల్యాంకన కేంద్రాలను పాఠశాల విద్య డైరక్టర్‌తోపాటు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ తనిఖీ చేశారు.

గత ఏడాది 12 కేంద్రాల్లో మూల్యాంకనం నిర్వహించగా.. ఈ ఏడాది అదనంగా మరో 6 కేంద్రాల్లో కలిపి మొత్తం 18 కేంద్రాల్లో మూల్యాంకనాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది నుంచి ఎస్ఎస్‌సీ విద్యార్థులకు 11 పేపర్లకు బదులుగా కేవలం 6 పేపర్లతోనే పరీక్షలను నిర్వహించగా.. వాటికి సంబంధించిన జవాబుపత్రాల మూల్యాంకనం ప్రక్రియను ఈ నెల 21 వరకు ముగించాలని అధికారులు ప్రణాళికను సిద్ధం చేశారు. మూల్యాంకనం ముగిసిన అనంతరం ఫలితాల వెల్లడికి సంబంధించిన కోడింగ్, డీకోడింగ్ పనులను పూర్తి చేయడానికి మరో 10 రోజుల సమయం పట్టే అవకాశం ఉంటుంది. ఈ నెలాఖరు వరకు ఫలితాలకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసుకుని మే మొదటి వారంలో మరోసారి ఫలితాలను క్రాస్ చెక్‌చేసుకున్న తరువాత మే మొదటి వారంలో ఫలితాలను వెల్లడి చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షలకు 4,64,620 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 99 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరరైన విషయం తెలిసిందే.

## బిఆర్ఎస్, వైఎస్సార్‌సిపి ఒకే నాణేనికి ఉన్న బొమ్మ బొరుసు

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** బిఆర్ఎస్, వైఎస్సా ఆర్‌సిపి ఒకే నాణానికి ఉన్న బొమ్మబొరుసు లాంటివని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ఆరోపిచారు. స్వార్థ ప్రయోజనాల కోసం పరస్పర సాయం చేసుకుంటున్నారన్నారు. రెండు రాష్ట్రాల్లో సెంటిమెంట్‌ను రగిల్చిందుకు ప్రయత్నిస్తురని దూయబట్టారు. అందుకే ఒకరిపై ఒకరు విమర్శలు చేసు కుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారరంటూ మండిపడ్డారు. విశాఖ ఉక్కు కర్మాగారం కొనేంత డబ్బు ప్రభుత్వం వద్ద ఉంటే బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ పెట్టవచ్చు కదా అన్నారు. నిజం చక్కెర కర్మాగారాన్ని తెరిపించి రైతులకు న్యాయం చేయోచ్చు కదా అన్నారు.

**కర్నాకట ఎన్నికల ప్రచారం బిజెపి నేతలు**

కర్నాటక ఎన్నికల ప్రచారానికి బిజెపి నాయకత్వం తెలంగా బిజెపి నాయకులను ఎంపిక చేసింది. 13 రాష్ట్రాల నుంచి కర్నాకట ఎన్నికల ప్రచారానికి నేతలను ఎంపి చేయగా, 20 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇంచార్జ్‌లుగా తెలంగాణ నేతలను నియమించింది. ఇప్పటికే తమకు అప్పగించిన నియోజకవర్గాలకు నేతలు లక్ష్మణ్, అరవింద్, జితేంతర్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి, రఘునందన్‌రావు, కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, బండ కార్తీకారెడ్డి, కొల్లి మాధవి, ఎస్.కుమార్‌లు పాల్గొంటున్నారు. లక్ష్మణ్‌తో పాటు మరికొందరికి నియోజకవర్గంతో పాటు ఆ జిల్లాల్లో ఉన్న ఐదు నియోజకవర్గాల సమన్వయ బాధ్యతలను అప్పగించింది. 224 నియోజకవర్గాలకు 224 మంది ఇతర రాష్ట్రాల నుంచి నియమించింది.

## బస్ చార్జీల్లో 10 శాతం రాయితీ

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** విజయవాడ్ రూట్‌లో ఆర్టీసీ బస్ చార్జీలల్లో 10 శాతం రాయితీ ఇస్తూ సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో ఈ నెల 30వ తేదీ వరకూ ఈ రాయితీ అమల్లో ఉంటుందని వెల్లడించింది. ప్రయాణీకుల ఆర్థిక భారం తగ్గించేందుకు హైదరాబాద్ నుండి విజయవాడ రూట్‌లో ఈ రాయితీని ఇవ్వాలని నిర్ణయించినట్లు సంస్థ ఎండి సజ్జనర్ తెలిపారు. ఈ రూట్‌లో నడిచే సూపర్ లగ్జరీ, రాజధాని ఎసి సర్వీసుల్లో రానుపోనూ ఈ రాయితీ వర్తిస్తుందని చెప్పారు. ఇందువల్ల ఒక్కో ప్రయాణికుడికి 40 నుండి 50 రూపాయల వరకూ ఆదా అవుతుందని పేర్కొన్నారు. కాగా ఇది కాకుండా ఇప్పటికే ముందస్తుగా 31 నుండి 44 రోజుల మధ్యలో అడ్వాన్స్ బుకింగ్ చేసుకుంటే 5 శాతం రాయితీ, 45 నుండి 60 రోజులకు 10 శాతం రాయితీ కల్పిస్తోంది.

## అంగన్వాడీలకు విజయ పాలు దూరం

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాలకు విజయ పాలు దూరం కానున్నాయి. ఇప్పటి వరకూ అన్ని అంగన్వాడీ కేంద్రాలకు విజయ డెయిరీ నుండి పాలను సరఫరా చేస్తుండగా, మారిన నిబంధనలతో ఇతర రాష్ట్రాల డెయిరీలకు ఆ అవకాశం కలుగనుంది. తెలంగాణ వ్యాప్తంగా 35,700 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా, వీటిలోని చిన్నపిల్లలు, గర్భణిలు, బాలింతలకు పౌష్టికాహారం కింద పాలను సరఫరా చేస్తున్నారు.

ఇందుకు విజయ డెయిరీ నుండి ఏడాదికి దాదాపు 3 కోట్ల లీటర్ల టెట్రాప్యాక్ పాలు సరఫరా చేస్తున్నారు. అయితే తాజాగా మారిన నిబంధనలతో పాల సరఫరా నిమిత్తం అధికారులు టెండర్లు పిలిచారు.

ఇందులో 3 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన డెయిరీ సంస్థలే టెండర్లలో పాల్గొనాల్సి ఉంటుంది. కానీ విజయ డెయిరీ టెట్రాప్యాక్ పాల సామర్థ్యం రోజుకు 50 వేల లీటర్లు కావడంతో ఈ టెండర్లలో పాల్గొనే అవకాశానికి దూరం కానుంది.

## సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

టిఎస్‌సిసిఇయు డిమాండ్

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్న కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ స్టేట్ కాంట్రీబ్యూటరీ పెన్షన్ ఎంప్లాయీస్ అసోసియేషన్(టీఎస్‌సీపీఈయూ) డిమాండ్ చేసింది. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న పెన్షన్ కాన్సిట్యూషనల్ మార్చ్‌ను నిర్వహించనున్నట్లు టీఎస్‌సీపీఈయూ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ చల్లా శ్రీజ్యోతి తెలిపారు. సీపీఎస్ విధానం వలన ఉద్యోగులు నష్టపోతున్నారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పలు కార్యక్రమాల్లో సీపీఎస్ ఉద్యోగులు పాల్గొంటున్నారని అన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న 1.75 లక్షల సీపీఎస్ ఉద్యోగులు సంఘటితంగా ఉంటూ పోరాడాలని.. టీఎస్‌సీపీఈయూగా తాము పోరాటంలో ముందుంటామని శ్రీజ్యోతి తెలిపారు. సీపీఎస్ ఉద్యోగుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా, తోడుగా ఉంటామని స్పష్టం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము :: నల్లగొండ
కొటేషన్ నోటీస్
నోటీస్ నెం: E1/1131/2022-23 తేది: 12.04.2023
నల్లగొండ పురపాలక సంఘం-ఇంజనీరింగ్ విభాగము-పట్టణము యందు పురపాలక సంఘం, నల్లగొండ బ్లీచింగ్ పౌడర్, లైమ్ పౌడర్, కొబ్బరి పొరకలు, హ్యాండ్ గ్లౌస్స్ & వివిధ రకాల శానిటేషన్ మెటీరియల్స్ పరికరములు సరఫరా/ఏర్పాటు చేయుట మరియు వాటర్ సప్లయ్ మోటార్స్ రిపెయిర్, రీవైండింగ్ చేయుటకు కొటేషన్లు ఆహ్వానించనైనది-కొటేషన్ గురించి తెలియజేయునది ఏమనగా పురపాలక సంఘ కార్యాలయ పట్టణము యందు పురపాలక సంఘం కార్యాలయం, నల్లగొండ యందు బ్లీచింగ్ పౌడర్, లైమ్ పౌడర్, కొబ్బరి పొరకలు, హ్యాండ్ గ్లౌస్స్ & వివిధ రకాల శానిటేషన్ మెటీరియల్స్ పరికరములు సరఫరా/ఏర్పాటు చేయుట మరియు వాటర్ సప్లయ్ మోటార్స్ రిపెయిర్, రీవైండింగ్ చేయుటకు కొటేషన్లు ఆహ్వానించనైనది. ఇట్టి కొటేషన్లు సాంకేతిక మంజూరికై రేట్లు గావించుటకు మాత్రమే కోరడమైనది. కావున వివిధ అధీకృత కాంట్రాక్టర్ల నుండి కొటేషన్లను తేది: 15.04.2023న మధ్యాహ్నం 3.00గం.ల లోపు పురపాలక సంఘ కార్యాలయము యందు సమర్పించవల్సిందిగా తెలియజేయడమైనది. అధీకృత కాంట్రాక్టర్లు కొటేషన్లను దిగువ తెలుపబడిన విధముగా సమర్పించగలరు. క్ర.సం. పనిపేరు: కొటేషన్ ధర : 1. బ్లీచింగ్ పౌడర్ కిలో. 2. లైమ్ పౌడర్ కిలో. 3. కొబ్బరి పొరకలు ప్రతిది. 4. హ్యాండ్ గ్లౌస్స్ ప్రతిది. 5. 50 HP మోటారునకు మరమ్మతులు మరియు రీవైండింగ్ ప్రతిది/పని. 6. 215 HP మోటారునకు మరమ్మతులు మరియు రీవైండింగ్ ప్రతిది/పని. 7. 150 HP మోటారునకు మరమ్మతులు మరియు రీవైండింగ్ ప్రతిది/పని. 8. 60 HP మోటారునకు మరమ్మతులు మరియు రీవైండింగ్ ప్రతిది/పని.
సం/-. కమిషనర్, పురపాలక సంఘం నల్లగొండ.
DIPR.No.307-PP/CL/Advt/1/2023-24 తేదీ: 13.04.2023

Case No: OA /799/ 22
Summons under Sub-section (4) of section 19 of the Act, read with sub-rule 2(A) of rule 5 of the Debt Recover Tribunal (Procedure) Rules, 1993.
BETWEEN
CANARA BANK ...APPLICANT BANK
AND
M/S RKI BUILDERS PVT.LTD ...DEFENDANTS
To.
Defendant No. 2:
Sri. K RAJANI DEVI Flat No. C-3, H.No 6-3-581/C/203 Kesav Dale Apartments, Anand Nagar Colony, Khairatabad,Hyderabad – 500004.
Defendant No. 3
Sri. C. N. Vijaya Chandran Flat No B-1, II Floor of Block- B Kesav Dale Apartments, Anand Nagar Colony, Khairatabad, Hyderabad – 500004.
Defendant No. 4
Sri. N. Deepak Raj Flat No. C-3, H.No 6-3-581/C/203 Kesav Dale Apartments, Anand Nagar Colony, Khairatabad,Hyderabad – 500004.
Defendant No. 9
Sri. A Sumitra Devi Villa No. 6, Maple Town,Suncity, Bandlaguda Jagir,Rangareddy District,Telangana– 500093.
Defendant No. 10
Sri. K.Venkateswara Rao Plot No. 72, A Janaki Enclave,Karmanghat, Lingojiguda, Saroornagar, Hyderabad,Telangana – 500004.
Defendant No. 12
Sri. Deepa Vijaya Chandran Flat No B-1, 11 Floor of Block- B Kesav Dale Apartments, Anand Nagar Colony,Khairatabad, Hyderabad,Telangana – 500004.
SUMMONS
WHEREAS, OA/799/22 was listed before Hon'ble Presiding Officer/ Registrar on 29/03/23.
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 40,92,69,462.34/- (application along with copies of documents etc. annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants as under-
(i) to show case within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on 15/05/23 at 10:30 A.M failing which the application shall be heard and decided in your absence.

# జపాన్‌లో మన స్టార్ హీరోల హవా!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్.. వీరిద్దరూ ఇపుడు మళ్లీ సాలిడ్ లైనప్‌తో బిజీగా ఉన్నారు.. వీరిద్దరికి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సినపనిలేదు.. ముఖ్యంగా జపాన్‌లో ఇండియా నుంచి భారీ ఫాలోయింగ్ ఉన్న హీరోలుగా అక్కడిప్రేక్షకుల ప్రేమను అందుకున్నారు.. తాజాగా జపాన్‌కుచెందిన ఓ ప్రముఖ మూవీ ప్లస్ సంస్థ అక్కడి ప్రేక్షకుల పల్స్‌ను



ఇండియన్ సినిమా హీరోస్ విషయంలో పోల్‌రూపంలో కండక్ట్ చేసింది.. ఇందులో గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్‌ను వారు తమ నెంబర్ 1 హీరోగా ఎంచుకున్నారు. రెండో స్థానంలోప్రభాస్ నిలిచారు.. దీంతో మన టాలీవుడ్ స్టార్లు జపాన్ ఆడియెన్స్‌లో అమితమైన ప్రేమతో టాప్2 స్థానాల్లో నలిచారు. ఈ విషయాన్ని అభిమానులు సోషల్‌మీడియాలో తెగవైరల్ చేస్తున్నారు.

# ‘లియో’ యూనివర్స్‌లో ‘లోకనాయకుడు’



సౌత్ మూవీలో భారీ అంచనాలు ఉన్న సాలిడ ప్రాజెక్టుల్లో తమిళ క్రేజీ ప్రాజెక్టు ‘లియో’ ఒకటి.. ఇళయదళపతి , దర్శకుడు లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో రెండోసినిమా అనే దానికంటే లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగమైన సినిమా అని చెప్పవచ్చు... దీంతో చాలా మంది ఈసినిమాలో ఏయేస్టార్లు కన్పిస్తారు? అనేది చాలా క్రేజీగా మారింది.. లేటెస్ట్‌గా కమల్‌హాసన్ కన్పించనున్నట్టు స్ట్రాంగ్ హింట్ ఇపుడు బయటకు వచ్చి వైరల్ అవుతోంది.. తాజాగా లియో ఆర్ట్ డైరెక్టర్ సతీష్ కుమార్ పోస్ట్‌చేసిన ఇన్‌స్టాపోస్ట్‌లో ఇది కన్ఫర్మ్ అయ్యిందని చెప్పాల్సిందే.. అయితే ఎక్కడ కమల్ ఫొటోను గానీ పేరుని కానీ మెన్షన్ చేయలేదు. కానీ ఒక గద్ద ఫొటోపెటిట ఈగల్ ఈజ్ కమింగ్ అంటూ పోస్ట్‌చేశారాయన.. అంటే లాస్ట్ టైం విక్రమ్‌లో కమల్ థీమ్ సాంగ్ గుర్తొస్తే ఇది ఎవరి కోసమో అని అర్థమవుతోంది.. మొత్తానికి ఇపుడు ఈ షూట్‌లో కమల్ కూడ జాయిన్ కానున్నారని కన్ఫర్మ్ అయ్యిది..

# మోహన్‌లాల్ కొత్త ప్రాజెక్టు అనౌన్స్

మాలీవుడ్ స్టార్ హీరో మోహన్‌లాల్ తన కొత్త ప్రాజెక్టును ప్రకటించారు. ఈయన తన తదుపరి చిత్రానికి వృషభ అనే టైటిల్ పెట్టారు. ఇది పాన్‌ఇండియా మూవీగా రాబోతోంది.. వృషభ ప్రధానంగా మాలయాళం, తెలుగు ద్విభాషా చిత్రంగా చిత్రీకరించనున్నారు.. తర్వాత హిందీ, తమిళ, కన్నడ భాషల్లో డబ్ చేయనున్నారని తెలిసింది. కాగా గురువారం ఉదయం విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో మోహన్‌లాల్ మాట్లాడారు.. వృషభ తనకు ప్రతిష్టాత్మక ప్రాజెక్టు అని, తనకు మరియు యూనిట్‌కు అందరి ఆశీస్సులు కావాలని కోరారు. వృషభలో ఎమోషన్స్, వీఎఫ్ఎక్స్



ఎక్కువగా ఉంటుందని, లవ్ వర్సెస్ రివెంజ్ అనేరెండుభావోద్వేగాల మధ్య జరిగే సంఘర్షణ చుట్టూ ఈసినిమా ఉంటుందన్నారు. ఈచిత్రంలో మోహన్‌లాల్ తండ్రి పాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రం తండ్రీ కొడుకుల మధ్య నడిచే కథగా తెలుస్తోంది.. జూలై 9 నుంచి రెగ్యులర్‌షూటింగ్ ప్రారంభం కానుంది.. ఈచిత్రానికి నందకిశోర్ దర్శకత్వం వహిస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.

# ‘యమ డ్రామా’ నుంచి మొదటి పాట



సోషియో ఫాంటసీ థ్రిల్లర్ సినిమాలు ట్రెండ్‌తో నిమిత్తం లేకుండా ఎప్పుడొచ్చినా ప్రేక్షకుల ఆదరణ చూరగొన్నాయి.. అలాగే యముడిని సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ చేసుకుని రూపొందిన చిత్రాలు సైతం ఎంతగానో అలరించాయి.. ఇపుడు ఆ కోవలో యమ డ్రామా చిత్రాన్ని మలచటం విజయానికి సంకేతమని తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ కెఎల్ దామోదర ప్రసాద్ , డిఎస్ రావు అన్నారు.. ఫిల్మీ



మెజీషియన్స్ పతాకంపై యువచంద్ర, శివకుమార్, కౌటిల్య, సుదర్శన్‌రెడ్డి హీరోలుగా, ప్రియాంక శర్మ , నేహాదేశ్ పాండే, హమీద హీరోయిన్లుగా నటించారు.. టి. హర్షచౌదరి దర్శకత్వంలో తోటకూర శివరామ కృష్ణారావు నిర్మించారు. ఈసినిమా విడుదలకు సిద్ధమవుతోంది.. ఈచిత్రంలోని నిను చూసినాకనే.. అనే మొదటి పాటకు కరుణాకర్ సాహిత్యం అందించారు.. సునీల్ కశ్యప్ బాణీలు సమకూ ర్చారు. కాగా ఈ వీడియో సాంగ్ పాటను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడుటి. హర్ష చౌదరి మాట్లాడుతూ, సీనియర్ నటుడు సాయి కుమార్ మొదటిసారి ఈసినిమాలో యముడి పాత్రలోనటించటం ఓ పెద్ద హైలెట్ అన్నారు. మంచి వినోదం, భావోద్వేగాలను రంగరించి, ఆద్యంతం ఆకట్టుకునేలా ఈచిత్రం ఉంటుం దన్నారు. యూత్‌కు మంచి సందేశం కూడ ఉంటుందన్నారు. కార్యక్రమంలో నిర్మాత టి.శివరామకృష్ణారావు తదితరులు మాట్లాడారు.



న్యూ ఫోటోషూట్: రాయ్‌లక్ష్మి

# రోడ్డుపై గుంత పూడ్చిన హాలీవుడ్ సూపర్‌స్టార్

హాలీవుడ్ సూపర్‌స్టార్ మరోసారి ‘వార్త’ల్లోకి ఎక్కారు.. వెండితెరపైనే కాకుండా నిజజీవితంలో కూడ ఎన్నోసార్లురియల్ స్టార్ అన్పించుకున్న ఆయన మరోసారి రోడ్డుపై చేసిన ఒకపనితో అందరి మన్ననలు అందుకున్నారు..దీంతో నిజంగా మీరుగ్రేట్ సార్..అంటూ చాలా అభినందలు,



ప్రశంసలు కురిపిస్తూ సోషల్‌మీడియాలో ఆయనకు జేజేలు పలుకుతున్నారు. వివరాలిలా ఉన్నాయి. కాలిఫోర్నియా మాజీ గవర్నర్ అయిన అర్నాల్డ్ ఇటీవల లాస్ ఏంజిల్స్‌లో ఒక రోడ్డుపై ఉన్న గుంతను పూడ్చే పనిచేస్తూ వీడియో తీసి ఆ వీడియోను సోషల్‌మీడియాలో షేర్ చేశారు.. స్టైలిష్ జాకెట్, ఖరీదైన బూట్లు ధరించి సన్‌గ్లాసెస్ పెట్టుకుని రోడ్డుపై కార్మికులతో ఆర్నాల్డ్ తారును గుంతలో సరిచేస్తూ ఉన్న వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.. మూడు వారాలుగా ఈ గుంతను పూడ్చివేస్తారని వేచి చూశాను. అధికారులు ఏ ఒక్కరూ కూడ ఈ గుంత గురించి పట్టించుకోలేదు.. రోడ్డుపై వెళ్తున్న వారికి ఇబ్బందిగా మారడటంతో పాటు సైకిల్స్‌పై వెళ్తున్న వారికి ప్రమాదకరంగా మారి సైకిళ్లను ధ్వంసం చేస్తున్న ఈ పెద్ద గుంతను తానే స్వయంగా పూడ్చి, ఈ సమస్యను పరిష్కరించానని అనుకున్నాను. అంటూ ఆర్నాల్డ్ పేర్కొన్నారు. ఈ వీడియో నిముషాల్లో వైరల్ అయ్యింది.. మిలియన్ల కొద్దీ ఫాలోవర్స్ ఉన్న ఆర్నాల్డ్ షేర్ చేసిన ఈ వీడియోను లక్షల మంది చూసి ఆయన చర్యకు అభినందనలు తెలుపుతున్నారు. ఆర్నాల్డ్ చేసిన పినపై స్థానిక సంబంధిత అధికారులు స్పందిస్తూ ప్రస్తుతం అందుకు సంబంధించిన పనులు జరుగుతున్నాయని, ఆ గుంత వంతు వచ్చేటప్పటికి కొద్దిరోజులు పడుతుందని, ఆ లోపు ఆర్నాల్డ్ ఆ గుంతను పూడ్చారని పేర్కొన్నారు.

**యాక్టర్, కొరియోగ్రాఫర్ ఫిల్మ్ మేకర్ రాఘవ లారెన్స్ హీరోగా కతిరేసన్ దర్శకత్వంలోరూపొందిన యాక్షన్ ఎంటర్‌టైనర్ రుద్రుడు. తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది.. లారెన్స్ సరసన ప్రియాభవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శరత్‌కుమార్ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఫైవ్‌స్టార్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పి ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. కతిరేశన్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు.. పిక్సెల్ స్టూడియోస్ ప్రొడ్యూసర్ ఠాగూర్ మధు ఈసినిమాను తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు.ఈనెల 14న విడుదల కానుంది.. రాఘవలారెన్స్ మీడియాతో మాట్లాడారు.**

# రియల్ లైఫ్‌లో హీరోగా ఉండాలనేది నా కోరిక

**దర్శకుడు కతిరేశన్ ‘రుద్రుడు’ కథ చెప్పినపుడు మిమ్మల్ని ఆకర్షించిన అంశాలేంటి?**

మీ అందరికీ తెలుసు.. నాకు అమ్మ అంటే చాలా ఇష్టం. రుద్రుడు మదర్ సెంటిమెంట్ ఫిల్మ్. అలాగే నేను ప్రతి సినిమాలో ఏదోఒక మంచి సందేశం చెబుతాను.. రుద్రుడులో అమ్మా నాన్నల గురించి ఓమంచి సందేశంఉంది.. అలాగే నాకు కావాల్సిన యాక్షన్, కామెడీ, ఫన్, రొమాన్స్ అన్నీ కుదిరాయి.. మాస్, క్లాస్ ఫ్యామిలీస్ ఇలా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే కంటెంట్ బేస్డ్ సినిమా.అమ్మని ఇష్టపడే వాళ్లంతా రుద్రుడుని ఇష్టపడతారు.



**ఈచిత్రం మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

ఇందులో ఒక కామన్ మ్యాన్‌గా కనిపస్తా.. జీవితంలో ఒక సమస్య తలెత్తుతుంది.. ఇది సహజంగా జరుగుతుందని భావిస్తున్న సమయంలో కాదు ఎవరో కావాలని చేస్తున్నారని తెలుస్తుంది... అలాంటి సందర్భంలో ఆ సామాన్యుడు ఎదురుతిరిగితే ఎలా ఉంటుందనేది నా పాత్ర.. సామాన్యంగా నేను చేసే పాత్రల్లో మాస్ ఉంటుంది.. ఇందులో మాత్రం ఐటి ఉద్యోగం చేసే ఒక కామన్ మిడిల్‌క్లాస్ కుర్రాడిగా కన్పిస్తాను..

**ముని,కాంచన చిత్రాలు ప్రేక్షకులకు గొప్ప థ్రిల్‌ని ఇచ్చాయి.. ఈచిత్రం ఎలాంటి అనుభూతి ఇస్తుంది?**

కాంచనలో ఉన్న థ్రిల్ రుద్రుడులో కూడ ఉంటుంది.. అయితే అది వేరే విధంగా ఉంటుంది.. కాంచనలో ఉన్న ఎంటర్‌టైన్‌మెంట్ , మాస్ ఎపిసోడ్స్ ఇందులో ఉంటాయి. అలాగే యాక్షన్‌కు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. మాస్ అంటే ఎమోషన్, ఎమోషన్ ఉంటేనే మాస్ వస్తుంది.. రుద్రుడులో ఎమోషన్‌ని బాగా నమ్ముతున్నాను. ఇది వందశాతం రీచ్ అవుతుంది.

**మీది, ఠాగూర్ మధుది హిట్ కాంబినేషన్. ఇపుడు మళ్లీ ఈచిత్రంతోరావటం ఎలా అన్పిస్తోంది?**

మధుగారు నాకు లక్కీ ప్రొడ్యూసర్.. ఆయనతో వర్క్‌చేయటం చాలా సంతోషం.. నా మీద ఆయనకు చాలా నమ్మకం. ఆ నమ్మకాన్ని రుద్రుడు మరోసారి నిలబెడుతుంది.. ఆయన మళ్లీ నా లక్కీ ప్రొడ్యూసర్ అని ప్రూవ్‌అవుతుంది.

**ఇందులో ప్రియాభవానీశంకర్ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో హీరోయిన్ పాత్ర కూడ చాలా సెంటిమెంట్‌తోఉంటుంది. ప్రియాభవానీ శంకర్ చేసే సినిమాలు దాదాపు హోమ్లీగా ఉంటాయి. ఈ కథకు, పాత్రకు తను సరైన ఎంపిక.. ఈసినిమాకు ఆమె చాలా ప్లస్

**ఒకవైపు సినిమాలు, మరోవైపు సేవా కార్యక్రమాలు..ఎలా బ్యాలెన్స్ చేసుకుంటారు?**

సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఒకరు మన తలుపు కొడుతున్నారంటే కచ్చితంగా మనఅవసరం ఉంటుంది. దీన్ని బ్యాలెన్స్ చేసుకోవటం మొదట్లో కష్టంగా ఉండేది. తర్వాత అలవాటైపోయింది.. షూటింగ్‌లో ఉన్నప్పటికీ పిల్లలు హాస్పిటల్‌లోకి వెళ్లి ఆపరేషన్ సక్సెస్ అయి తిరిగి వచ్చే వరకూ నేను టెన్షన్‌లోనే ఉంటాను. పిల్లలకి దాదాపు 150 ఆపరేషన్ల వరకూ చేయించి ఉంటాను.. ఇపుడు అందరూ ఆరోగ్యంగా హాయిగా ఉన్నారు..ఆపరేషన్ థియేటర్ నుంచి బయటికి వచ్చినతర్వాత పిల్లల తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం చూసినపుడు చాలా సంతోషంగా ఉంటుంది.. సినిమాల్లో హీరోగా ఉండటం కంటే రియల్ లైఫ్‌లో హీరోగా ఉండాలనేది నా కోరిక.. అది దేవుడు నాకిచ్చిన వరం.

**కొత్తగా చేయబోతున్న చిత్రాలు?**

చంద్రముఖి2, జిగర్తండా 2 చేస్తున్నాను.. అలాగే లోకేష్ కనకరాజ్ కథస్క్రీన్‌ప్లేతో ఆయన కో డైరెక్టర్ దర్శకత్వంలో ఓ సినిమా ఉంటుంది. ఈచిత్రానికి లోకేష్ కనకరాజ్ నిర్మాత.

# విదేశీ టూర్లలో మెగా కపుల్!

మెగా కపుల్ రామ్‌చరణ్, ఉపాసన చూడముచ్చటైన జంట అనే విషయం తెలిసిందే.. ప్రస్తుతం ఉపాసన తల్లి కాబోతున్నా కూడ దేశ,విదేశాలు చుట్టేస్తూ భర్త రామ్‌చరణ్‌తో క్వాలిటీ టైమ్‌ను స్పెండ్ చేస్తున్నారు.. సాధారణంగా కొందరు ఆడవాళ్లు గర్భందాల్చిన సమయంలో బరువు పెరగటంతోపాటు ఇంట్లో ఉండి కనీసం బయటకు వెళ్లకుండా ఉంటారు.. తాజాగా ఉపాసన విదేశీ పరయటనలో ఉన్న విషయం తెలిసిందే.. ఇద్దరి కోసం తినకుండా ఎంత వరకు తినాలో



అంత వరకే తినటం వల్ల తాను బరువు పెరగటం లేదని ఆమె పేర్కొన్నారు. బిడ్డకు కావాల్సిన ఆహారం ఇస్తూ తాను మాత్రం మితంగా తీసుకుంటూ ఉన్నాను అంటూ చెప్పుకొచ్చారామె. అంతేకాదు ఈసందర ంగా చరణ్‌తో ప్రేమ విషయం గురించి మాట్లాడుతూ, తమది చాలా ఏళ్లక్రితం నాటి పరిచయం అన్నట్లుగా పేర్కొన్నారు.. ఇక చరణ్ తనకు మొదటిసారి గోల్డ్ ఇయర్ రింగ్స్‌ను బహు మతిగా ఇచ్చాడని మురిసిపోయారామె.. రామ్‌చరణ్‌తో ప్రస్తుం విదేశాల్లో పర్యటించటం చాలా సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు.



న్యూ మూవీలుక్: ‘శాకుంతలం’లో సమంత

# విజయేంద్రప్రసాద్‌చే ‘నాతో నేను’ ఫస్ట్‌లుక్

సాయికుమార్. శ్రీనివాస్ సాయి, ఆదిత్య ఓం, దీపాలి రాజపుత్, ఐశ్వర్య రాజీవ్ కనకాల కీలక పాత్రల్లో నటించిన చిత్రం నాతోనేను.. శాంతికుమార్ తూర్లపాటి దర్శకత్వంలోప్రశాంత్ టంగుటూరి నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ప్రముఖ రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్రప్రసాద్ ఇటీవల జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ





టైటిల్ బాగుందన్నారు. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీగా అన్పిస్తోందన్నారు. కొత్త నిర్మాతలు చేస్తున్న ఈ ప్రయత్నం చక్కని విజయం సాధించాలని అన్నారు. సాయికుమార్ మాట్లాడుతూ, మంచి కథతో శాంతికుమార్ ఈచిత్రాన్ని చేస్తున్నారని అన్నారు. ఇందులో తాను భాగం కావటం ఆనందంగా ఉందన్నారు. మంచి కథకు మంచి మనిషి అయిన విజయేంద్రప్రసాద్‌గారు వచ్చి ఆశీర్వదించటం సంతోషంగా ఉందన్నారు. దర్శకుడు శాంతి కుమార్ మాట్లాడుతూ, ఓ మంచి కథ రాసి మొదట నిర్మాతలను వెతుక్కునాన్ననని, నా కథ నచ్చి వెంటనే అంగీకరించారని అన్నారు.. నా తొలి ప్రయతా ్ననికి సాయికుమార్‌గారు అండగా ఉన్నారని అన్నారు. చక్కని సలహా సూచనలు అందిస్తున్నారని అన్నారు. మంచి కథ రాశాను.. దాన్ని చక్కగా తెరపై చూపిస్తానని , ఆదిశగా కృషి చేస్తానని చెబుతున్నాని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత మాట్లాడుతూ, దర్శకుడు చెప్పిన కథ నచ్చటంతో ఈసినిమా చేస్తున్నామని తెలిపారు. ప్రేక్షకులకు మంచి సినిమా చూపించబోతున్నామని అన్నారు.

# ‘లవ్ యూ రామ్’ నుంచి పాట విడుదల

క్లాసిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లతో ఆకట్టుకునన దర్శకుడు కె.దశరథ్ అందిస్తున్న కథతో తెరకెక్కుతున్నచిత్రం ‘లవ్ యూ రామ్’.. ఈచిత్రానికి డివై చౌదరి దర్శకత్వం వహిస్తున్నారు. డివై చౌదరి, కె.దశరధ్ కలిసి మన ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీ చక్ర ఫిలింస్ బ్యానర్లపై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. రోహిత్ బెహల్, అపర్ణ జనార్ధనన్ జంటగా నటిస్తున్నారు.. ఇప్పటికే



విడుదలైన ఫస్ట్‌లుక్, టీజర్, వీడియోతో పాటు ‘ఉండాలని ఉంది నీతో’ పాటకు అద్భుతమైన స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి తు మేరా ..పాటను విడుదల చేశారు. కె.వేద ఈ పాటను బ్యూటిఫుల్ మెలొడీగా కంపోజ్ చేశారు. లిప్సిక అందంగా ఆలపించారు. సరస్వతి కార్తీక సాహిత్యం అందించారు.. హీరోయిన్ మనసులోని ఫీలింగ్స్‌ను లవ్లీగా ప్రజెంట్ చేసింది. రోహిత్ బెహల్, అపర్ణ జనార్ధనన్‌ల కెమిస్ట్రీ చూడముచ్చటగా ఉంది.. సుధాకర్ బొర్రా, డి.నాగేశ్వరరావు సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

# వేడిని తగ్గించే పండ్లు ...

కాలంతో పాటూ మనమూ మారాలి. తినే ఆహారపుటలవాట్లనూ మార్చుకోవాలి. ఈ వేసవిలో డీహైడ్రేషన్ బారిన పడకూడదన్నా.. ఆరోగ్యంగా ఉండాలన్నా తప్పక ఈ పండ్లను తీసుకోవాలంటున్నారు పోషకాహార నిపుణులు. అవేంటి? వాటితో ప్రయోజనాలేమున్నాయో తెలుసుకుందామా !

**మామిడి :** పండ్లరాజుగా పిలిచే మామిడి



పండుని మెచ్చని వారెవరు? 82 శాతం నీటిని కలిగిన ఈ పండ్లు ఆకలిని పుట్టిస్తాయి. జీర్ణ ప్రక్రియను సాఫీగా జరిగేలా చేస్తాయి. ఇందులోని విటమిన్ ఎసిలు కంటిచూపుని మెరుగుపరుస్తాయి. ఈ పండుని తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయులు అదుపులో ఉంటాయి.

**నారింజ:** ఈ పండులోని పోషకాలు గుండె పనితీరుని సరిచేస్తాయి. శరీరంలో ఎల్‌డిఎల్



కొలెస్ట్రాల్ స్థాయులనుతగ్గిస్తాయి. నారింజలో ఉండే 85 శాతం నీరు.. నిస్సత్తువ రాకుండా చూస్తుంది.

**కర్బూజ :** మెగ్నీషియం, పొటాషియంలు మెండుగా ఉండే ఈ పండుని తినడం వల్ల



రక్తపోటు, మధుమేహం అదుపులో ఉంటాయి. వడదెబ్బ నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఈ పండుకి ఉన్న యాంటీ ఇన్‌ప్లమేటరీ లక్షణాల వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగానూ ఉంటుంది.

**పుచ్చకాయ :** తొంభైశాతం నీటితో నిండి ఉండే



పుచ్చకాయని ఈ కాలంలో తప్పక తినాలి. యాంటీ ఇన్‌ప్లమేటరీ, యాంటీ క్యాన్సర్, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు కలిగి ఉన్న ఈ పండు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా శరీరంలో నీటి నిల్వలు తగ్గకుండా చూస్తుంది చెమట కారణంగా కోల్పోయిన విటమిన్లూ, ఖనిజాలను భర్తీ చేస్తుంది.

**దోసకాయ :** రకమేదైనా ఈ పండునిని పచ్చిగా తీసుకున్నా. సలాడ్లలో కలుపుకొన్నా, కూర వండుకున్నా కూడా మంచిదే పొటాషియం, విటమిన్ కె, యాంటీ ఆక్సిడెంట్లు ఇందులో పుష్కలంగా దొరుకుతాయి. ఎండబారిన పడకుండా కాపాడతాయి.

**తాటి ముంజెలు :** కార్బోహైడ్రేట్లు, ఫైటో న్యూట్రియంట్లు, క్యాల్షియం వంటివాటితో నిండిన ముంజెల్లో కెలోరీలు తక్కువ. నీటి శాతం ఎక్కువ.



ఈ కాలంలో జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడేవారు వీటిని తింటే ఫలితం ఉంటుంది. ❑

# సమయం ఎవరికోసం ఆగదు అంటూ..

**మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యువత ఆలోచనలు కూడా మారుతున్నాయి చదువు పూర్తి కాగానే ఏదో ఒక ఉద్యోగం చేయాలనే ఆలోచన నుంచి ఇప్పుడు చాలామంది బయటకు వస్తున్నారు. వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో సమాజం నుంచి వచ్చే విమర్శలను కూడా పక్కనపెడుతున్నారు. ఈ జాబితాలో ఢిల్లీకి చెందిన 21 ఏళ్ల తాప్సీ ఉపాధ్యాయ్ ముందు వరుసలో ఉంటుంది. బిటెక్ చదివినా తనదైనా శైలిలో పానీపూరీ వ్యాపారం చేస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. 'బిటెక్ పానీపూరీవాలీ' పేరిట బుల్లెట్ బండికి పానీపూరీ డబ్బాను తగిలించుకుని వీధుల్లో తిరుగుతూ పానీపూరీలు విక్రయిస్తున్న తాప్సీ విశేషాలేంటో తెలుసుకుందాం.. !**

ఢిల్లీకి చెందిన తాప్సీ ఉపాధ్యాయ్ బిటెక్ చదివింది. అయితే చదువు పూర్తైన తర్వాత చాలామందిలా తను ఉద్యోగం చేయాలనుకోలేదు. దానికి భిన్నంగా 'స్ట్రీట్‌ఫుడ్' వ్యాపారం చేయాలనుకుంది. ఆలోచనైతే వచ్చింది కానీ, ఏ ఫుడ్‌తో వ్యాపారం చేయాలో తనకు అర్థం కాలేదు. తన మనసులో మాత్రం ఎంచుకునే ఫుడ్ అందరికీ నచ్చేలా ఉండడంతో పాటు ఆరోగ్యంగా ఉండాలని భావించింది. అలా పానీపూరీని ఎంచుకుంది. అయితే ఇంత చదివి ఎవరైనా పానీపూరీలు అమ్ముతారా? అనే విమర్శలను కూడా ఎదుర్కొంది. కానీ జీవితంలో చేయాలనుకున్న పనిని వెంటనే చేసేయాలి. ఎందుకంటే సమయం ఎవరికోసం ఆగదు' అన్న విషయాన్ని బలంగా నమ్మే తాప్సీ తన ఆలోచనను ముందుకు తీసుకెళ్లడమే సరైన నిర్ణయం అనుకుంది. అలా 'సర్వింగ్ హెల్త్' అనే ట్యాగ్‌లైన్‌తో 'బిటెక్ పానీపూరీవాలీ'ని ప్రారంభించింది.

**వారి సహకారంతో...** పానీపూరీ వ్యాపారం ప్రారంభించే ముందు తాప్సీ తన ఆలోచనను స్నేహితులతో పంచుకుంది. కుటుంబ సభ్యుల నుంచి వ్యతిరేకత వచ్చినా స్నేహితులు మాత్రం తన ఆలోచనకు మద్దతు తెలపడంతో ముందుకు వెళ్లాలనుకుంది. ఈ క్రమంలో చాలామందికి పానీపూరీలు ఇష్టమున్నా ఆరోగ్యానికి మంచిది కాదన్న అభిప్రాయంతో వెనకడుగు వేస్తున్నారని గమనించింది. అందుకే వీటిని ఆరోగ్యంగా ఎలా చేయచ్చనే అంశంపై దాదాపు ఏడు నెలల పాటు పరిశోధన చేసింది. ఈ క్రమంలో పలు వైఫల్యాలను కూడా చవిచూసింది. కానీ చివరకు తను అనుకున్న విధంగా పానీపూరీలను ఆరోగ్యకరమైన రీతిలో తయారు చేసింది.

**ఈ పానీపూరీ ప్రత్యేకతలివే...** సాధారణంగా స్ట్రీట్‌ఫుడ్ అనగానే పరిశుభ్రత పాటించరు' అన్న అభిప్రాయం చాలామందిలో ఉంటుంది. తాప్సీ ఈ విషయంలో చాలా జాగ్రత్తలు పాటిస్తుంది. ముఖ్యంగా ఈ పదార్థాలను తయారు చేయడం దగ్గర్నుంచి వినియోగదారులకు చేర్చడం వరకు.. మొత్తం ప్రక్రియలో చేతులకు తప్పకుండా గ్లోవ్స్ ధరిస్తుంది. సాధారణంగా పానీపూరీలు చేసే క్రమంలో ఆయిల్ ఉపయోగించడంతో పాటు డీప్ ఫ్రై చేస్తుంటారు. ఈ పద్ధతి వల్ల వివిధ ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. దీనికి బదులుగా తాప్సీ పూరీలు చేయడానికి ఆయిల్ ఉపయోగించకుండా ఎయిర్ ఫ్రై పద్ధతిని పాటిస్తుంది. అలాగే ఆరోగ్యానికి హాని చేసే మైదా పిండిని అస్సలు ఉపయోగించదు. ఇక సాధారణ ఉప్పుకు బదులుగా ఆరోగ్యానికి మేలు చేసే హిమాలయన్ పింక్ రాక్ సాల్ట్‌ను ఉపయోగిస్తుంటుంది. ఇందుకు ఉపయోగించే నీళ్ల తయారీ విధానంలో కూడా తాప్సీ పలు జాగ్రత్తలు తీసుకుంటుంది. స్టోర్స్‌లో లభించే పౌడర్లు కాకుండా సహజసిద్ధంగా తయారుచేసే హెర్బ్స్‌ని ఉపయోగిస్తుంది. మేము పోషకాలు కలిగిన ఆరోగ్యకరమైన స్ట్రీట్ ఫుడ్‌ని అందిస్తున్నాం. ఈ ఆహారంలో క్యాలరీలు, కొవ్వు పదార్థాలు తక్కువగా ఉండడంతో పాటు విటమిన్లు, మినరల్స్, ఫైబర్ అధికంగా ఉంటాయి. అలాగే ఇందులోని పోషకాలకు సంబంధించిన వివరాలను వినియోగదారులకు అందిస్తున్నాం. డైట్ పాటించే వారికి కూడా ప్రత్యామ్నాయ మార్గాలను చూపిస్తున్నాం' అని తాప్సీ చెప్పుకొచ్చింది.

**ఆఫర్లతో ఆకట్టుకుంటూ...** తాప్సీ బుల్లెట్ బండికి పానీపూరీ డబ్బాను తగిలించుకుని నగర వీధుల్లో తిరుగుతూ





పానీపూరీలు విక్రయిస్తుంటుంది. సామాజిక మాధ్యమాల్లో కూడా చాలా చురుగ్గా ఉంటుంది. వీటి ద్వారా పండగలు, ప్రత్యేక సందర్భాల్లో వివిధ ఆఫర్లు ప్రకటించడంతో పాటు ఆరోగ్యానికి సంబంధించిన చిట్కాలను తన అభిమానులతో పంచుకుంటోంది. తాప్సీ ఆరు పూరీలను 30 రూపాయలకు విక్రయిస్తోంది. అంతేకాదు. ప్రత్యేకించి బిటెక్ స్టూడెంట్స్ కోసం ఒక ఆఫర్ కూడా ప్రకటించింది. ఎవరైనా బిటెక్ విద్యార్థి తన ఐడి కార్డ్ చూపిస్తే 99 రూపాయలకే అపరిమిత పానీపూరీలను అందిస్తోంది. తాప్సీ ఒక వెబ్‌సైట్‌ను కూడా నడుపుతోంది. దీనిద్వారా ఫ్రాంచైజీలను ఆహ్వానిస్తూ తన వ్యాపారాన్ని మరింత విస్తరించే ప్రయత్నం చేస్తోంది. అలాగే ప్రత్యేకించి మరెంతోమంది అమ్మాయిలను సాధికారత దిశగా నడిపించాలనుకుంటోంది. ఈ క్రమంలో కేవలం పానీపూరీలు మాత్రమే కాకుండా మరిన్ని ఆహార పదార్థాలను ఆరోగ్యకరమైన రీతిలో వినియోగదారులకు అందించడమే తన ముందున్న లక్ష్యం అంటోంది. ఇటీవలే తాప్సీకి సంబంధించిన వీడియోని ఓ నెటిజన్ ఇన్‌స్టాగ్రామ్లో పోస్ట్ చేయగా నెటిజన్ల నుంచి మంచి స్పందన వస్తోంది. ఇందులో బాలీవుడ్ నటి తాప్సీ కూడా ఉన్నారు. ఆమె తాప్సీ ఉపాధ్యాయ్ ఫొటోను షేర్ చేస్తూ 'కేవలం పేరు మాత్రమే కాదు. డిగ్రీ కూడా మ్యాచ్ అయింది' అనే క్యాప్షన్‌ను జోడించింది. ఇప్పటివరకు ఈ వీడియోని దాదాపు 4 లక్షల మంది లైక్ చేశారు. ❑

# కనుబొమ్మలకూ అచ్చులు !

ఆకర్షించే కళ్లు, కనుబొమ్మలూ అందంగా కనిపించాలనే ప్రతి అమ్మాయీ కోరుకుంటుంది. అందుకే చాలామంది తగిన జాగ్రత్తలు తీసుకుంటూ చక్కని కనుబొమ్మల ఆకారం కోసం ఐబ్రో పెన్సిల్ వాడుతుంటారు. కానీ దానివల్ల అనుకున్నంత అందం రాకపోవచ్చు. మరైతే ఇంకేం చేయొచ్చు. అనుకునేవారికోసమే ఇప్పుడు 'ఐబ్రో స్టాంప్ స్టెన్సిల్ కిట్ మార్కెట్లోకి వచ్చింది. దీంట్లో కనుబొమ్మల్ని నల్లగా కనిపించేలా చేసే ఐబ్రో స్టాంప్‌తో పాటూ రకరకాల ఆకారాల్లో ఉండే కనుబొమ్మల అచ్చులూ ఉంటాయి. వాటిని మన కనుబొమ్మల పైన అతికించి ఐబ్రో స్టాంప్‌తో



దిద్దుకున్నామంటే సరిగ్గా ఆ తీరులోనే కనుబొమ్మలు చక్కగా కనిపించేస్తాయి. కావాలంటే ఒక్కోసారి ఒక్కోలా చాలా సులువుగా నిమిషాల్లో మన కనుబొమ్మల రూపాన్నీ మార్చేసుకోవచ్చు. అందుకే మీ మేకప్ కిట్‌లో దీన్నీ చేర్చేసుకోండి! ❑

# రుచికరమైన స్పూను !



**కొంతమందికి ఎంత** రుచికరంగా వండి పెట్టినా ఉప్పు తక్కువైందనో కారం ఎక్కువైందనో తియ్యగా లేదనో అంటుంటారు. పోతే, కొందరు ఆరోగ్యరీత్యా కాస్త చప్పగా ఉండేవీ తీపి లేనివీ తినాల్సి ఉంటుంది. కానీ అవన్నీ తక్కువగా ఉండటంతో వాటిని సరిగ్గా తినలేరు. అలాంటివాళ్లకోసమే స్పూన్‌టెక్ అనే స్టార్టప్ కంపెనీ ఓ ప్రత్యేకమైన స్పూను రూపొందించింది. ఉదాహరణకు ఉప్మానో లేదా సూప్‌నో ఈ స్పూనుతో తిన్నా తాగినా.. దానిలోపల ఉన్న ఎలక్ట్రోడ్ నాలుకమీద ఉన్న రుచిమొగ్గల్ని ప్రేరేపిస్తుంది. దాంతో తినే ఆహారంలో ఉప్పు పులుసూ లేకున్నా అవన్నీ ఉన్న ఫీల్ కలుగుతుంది. స్పూనులోంచి ఆ సంకేతం నాలుకకి వెళ్లిందీ లేనిదీ తెలుసుకునేందుకు గుర్తుగా అందులోని ఎల్ఈడీ వెలుగుతుందట. దీని ప్రేరణతో వీళ్ల గ్లాసుల్నీ తయారుచేయనున్నారట. అయితే పేస్‌మేకర్లు పెట్టుకున్నవాళ్లూ మూర్ఛరోగులూ దీన్ని వాడకూడదని హెచ్చరిస్తున్నారు. ❑

# వంకాయ బోండా

**కావలిసినవి :** వంకాయ-10 (కాడలు తీయకుండా గుత్తివంకాయల్లా కట్ చేసుకుని, నూనెలో దోరగా వేయించి తీసుకోవాలి) ఉల్లిపాయ-1 ముక్కలు కట్ చేసుకోవాలి. నువ్వులు-2 టేబుల్ స్పూన్లు, జీలకర్ర-అర టీ స్పూన్ నిమ్మరసం- 2 టేబుల్ స్పూన్లు, కారం - 1 టీ స్పూన్, ఉప్పు-తగినంత, శనగపిండి-1 కప్పు, బియ్యపిండి-పావుకప్పు, వాము-అరటీ స్పూన్, పసుపు-చిటికెడు, తినే సోడా-కొద్దిగా, నీళ్లు-సరిపడా, నూనె-డీప్ ఫ్రైకి చాలినంత.



**తయారీ :**
- ముందుగా నువ్వులు, ఉల్లిపాయ ముక్కలు, జీలకర్ర మెత్తగా మిక్సీ పట్టుకోవాలి.
- నిమ్మరసం, అర టీ స్పూన్ కారం, కొద్దిగా ఉప్పు కలిపి పక్కన పెట్టుకోవాలి.
- అనంతరం ఒక బౌల్ తీసుకుని అందులో శనగపిండి, బియ్యపిండి, వాము, పసుపు, అర టీ స్పూన్ కారం, తినేసోడా, కొద్దిగా ఉప్పు వేసుకుని బాగా కలియతిప్పాలి.
- కొద్దికొద్దిగా నీళ్లు పోసుకుంటూ పలుచగా కలుపుకోవాలి.
- ఇప్పుడు చల్లారిన వంకాయల్లో ఉల్లిపాయ మిశ్రమం పెట్టుకుని.. వాటిని శనగపిండి మిశ్రమంలో బాగా ముంచి.. నూనెలో దోరగా వేయించుకోవాలి.
- వేడి వేడిగా ఉన్నప్పుడే ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, కొత్తిమీర, టొమాటో కచప్ వంటివి జోడించి తింటే భలే రుచిగా ఉంటాయి ఈ బోండాలు. ❑

## చెలిచిట్కా



పావు కప్పు వైట్ వెనిగర్‌లో గ్యాస్ బర్నర్‌ను రాత్రంతా నానబెట్టి ఉదయం స్క్రబ్బర్‌తో తోమితే నలుపుదనమంతా పోయి కొత్తదానిలా మెరుస్తుంది. ❑

# ఇంటి కుసుమాల వనం బిళ్ల గన్నేరు

పూల మొక్కలు ఉంటే ఆ పరిసరాలు ఎంతందంగా ఉంటాయో అనుకోని వారుండరు. కాలమేదైనా, మన ఇంటిని కుసుమాల వనంగా మార్చగలిగే మొక్కల్లో వింకారోజ్ ఒకటి. దీన్నెలా పెంచాలో చూద్దామా!



- తళతళా మెరిసే ఆకుపచ్చని ఆకులూ, రంగు రంగుల పూలతో మురిపించే ఈ మొక్కని మన తెలుగు గిళ్లలో బిళ్ల గన్నేరుగా పిలుస్తారు. ఇది ఎలాంటి నేలలో అయినా సులువుగా నిలదొక్కుకుంటుంది. విత్తనాలు, వేళ్లను నాటి పెంచుకోవచ్చు.
- తెలుపు, గులాబీ, ఎరుపూ, పసుపూ వంటి ఎన్నో వర్ణాల్లో దొరికే ఇది కుండీల్లోనూ చక్కగా పెరుగుతుంది. తొట్టెల్లో పెట్టి బాల్కనీల్లోనూ వేలాడదీయొచ్చు. అలానే ఇంట్లో స్థలం కాస్త ఎక్కువ ఉంటే బోర్డరు, రాక్ గార్డెన్‌లానూ మలుచుకోవచ్చు.
- ఎంతటి ఎండనైనా తట్టుకోగల ఈ మొక్క నీటి ఎద్దడిని తట్టుకోగలదు. అయితే, మొక్కలు ఎక్కువగా పూలు పూయాలంటే ఎరువులు క్రమం తప్పక వేయాలి. ముఖ్యంగా నెలకోసారి ఎన్‌పికె సమాన నిష్పత్తిలో ఉండే ఎరువుని నీళ్లలో కలిపి అందిస్తే సరి. బోలెడు పూలు పూస్తాయి. ❑

# వారితో మెలిగే తీరును బట్టే ప్రవర్తన

కొంత మంది తల్లులు పక్కవారి పిల్లలను చూసి ఆశ్చర్యపోతుంది. తల్లిదండ్రులతో ఆ చిన్నారుల ప్రవర్తన చూడముచ్చటగా ఉంది. తమ పిల్లలు ఇందుకు భిన్నంగా ఉండటానికి కారణం తెలియక బాధపడతారు. చిన్నారులతో పెద్దవాళ్ల మెలిగే తీరుని బట్టే వారి ప్రవర్తన ఉంటుందంటున్నారు నిపుణులు. వారితో ఎలా ఉండకూడదో చెబుతున్నారు.



కొందరు తల్లిదండ్రులు తమ పిల్లల బొమ్మలు కాస్త పాడైతే చాలు, వెంటనే కొత్తది కొనుక్కుందామని చెబుతారు. దీంతో ఆ చిన్నారులు తమ బొమ్మ కొంచెం విరిగినా చాలు. వెంటనే చెత్తబుట్టలోకి విసిరేసి, అమ్మా నాన్న మరొకటి కొనస్తారు కదా అనుకుంటారు. ఇది సరైన పద్ధతి కాదు. పిల్లలకు బొమ్మలిచ్చినప్పుడు జాగ్రత్తగా ఉంచుకోవాల్సిన బాధ్యత వారికే అప్పజెప్పాలి. ఆ బొమ్మ విలువ తెలియజెప్పాలి. ఆటల్లో కొంచెం విరిగినా దాన్ని తిరిగి సరిచేసుకోవడం నేర్పాలి. పాడైన వెంటనే కొత్తది లేదా నాలుగురోజులకే బోర్ కొట్టి కొత్త బొమ్మ అడిగే అలవాటును పిల్లలకు త్వరగా రానివ్వకూడదు.

**బాధ్యత వారిదే..** స్కూల్‌లో హోంవర్క్ మితిమీరి ఉందంటూ తల్లిదండ్రులు వాటిని పూర్తిచేయ కూడదు. వీలైతే పక్కనే ఉండి పిల్లలను ప్రోత్సహిస్తూ వారి సందేహాలు తీర్చాలి. లేదంటే కష్టం నుంచి పొందే సత్ఫలితాల విలువ వారికి తెలియదు. అలాగే ఇంట్లో అందరూ కూర్చుని టివి చూస్తూ అక్కడే పిల్లలను హోంవర్క్ చేయడానికి అనుమతించకూడదు. ఏకాగ్రతగా చదివే అలవాటును వారు ఎప్పటికీ అలవరచుకోలేరు. దీంతోపాటు వారు ఇంట్లో ఏదోమూల నిర్లక్ష్యంగా విసిరేసిన స్కూల్ బెల్ట్, ఐడి కార్డు, పెన్సిల్ వంటి వస్తువులను తల్లిదండ్రులు వెతక్కూడదు. వారినే కనిపెట్టమనాలి. అప్పుడే తీసిన వస్తువు తీసిన చోట పెట్టే క్రమశిక్షణ వారికొస్తుంది.

**పోలికొద్దు...** తోటిపిల్లల బొమ్మలు, వస్తువులు, దుస్తులు వంటివి తమకూ కావాలని కొందరు మారాం చేస్తుంటారు. దాన్ని ప్రోత్సహించకూడదు. ఇతరులతో పోల్చి జీవించడం సరైనది కాదని చిన్నప్పటి నుంచి అవగాహన కలిగించాలి. ఎవరి స్థాయి వారిదనే ఆలోచన వారిలో ఉండాలి. నగదు వృథా చేయడంకన్నా, కనీస అవసరాలకు ప్రాముఖ్యతనిచ్చి, ఆ తర్వాత చేసే పొదుపు అత్యవసరానికి ఎలా ఉపయోగపడుతుందో చెప్పాలి. లేదంటే పిల్లల్లో పొదుపు గురించి అవగాహన పెరగదు. ❑

# మౌనం

ఆధ్యాత్మికం

భానుమతి, దుర్యోధనుని పట్ట మహిషి. భర్త అంటే అపూర్వ ప్రేమానురాగాలు కలది. భర్త ఏమి చెప్పినా చేయాలి అనే మానసత్వవం కలది. ఆయన తప్పుచేస్తున్నాడా, తప్పుచేయలేదా అనేది పరిగణలోకి తీసుకోదు. రారాజు మాటకు విలువ ఇవ్వాలి అనుకునేది. మంచిదే కానీ భర్త చేసే కొన్ని పనులను వెనకేసుకు రావడం ఆమె చేసిన పెద్ద తప్పిదం. కురు, పాండవులు సరదాగా ఆడే జూదం లయ తప్పి ఆస్తులు పంచుకునే వరకు వెళ్లింది. అదే దుర్యోధనునికి కావాల్సింది. దీనికి తోడుగా శకుని జత కలవడంతో జూదం పరాకాష్టకు చేరింది. ఫలితమే పాండవులు జూదంలో ఓడిపోవడం. ఇంకా గెలవడానికి అవకాశం ఉంది అని శకుని చెబుతుండగా, ధర్మరాజు ఆశ్చర్యంగా చూశాడు. దుర్యోధనుడు మీసం మెలేశాడు. అదృష్టం ఏ రూపాన వస్తుందో చెప్పలేం అల్లుడు అంటూ గడ్డం దువ్వాడు పోయిన ఆస్తులు రావొచ్చు. ఇంకా విలువైనదే మీ దగ్గర ఉంది. పాండవులు ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. అదే అల్లుడు ద్రౌపదిని పణంగా పెట్టండి అన్నాడు. ఆవేశపడ్డారు పాండవులు ఆ సమయంలో దుర్యోధనుని చూడలేక సరే అని ద్రౌపదిని జూదంలో పణంగా పెట్టాడు ధర్మజుడు. ఎవరూ ఊహించని ఫలితం వచ్చింది. పాండవులు ఓడారు. కౌరవులు జయ జయ ధ్వనులు చేశారు. వెంటనే రారాజు, ఆమె జూదంలో ఓడింది. వెంటనే ఈ సభకు తీసుకురండీ అని దుషాససుని అజ్ఞాపించాడు. వాడు మీసం మేలేసి వెళ్లాడు. ఆ సమయంలో ద్రౌపది. భానుమతితో సంభాషిస్తోంది. ఆమె బాగోగులు అడుగుతోంది. ఇద్దరూ సరదాగా మాట్లాడుకుంటున్నారు. ఆ సమయంలో వచ్చిన దుషాసనుడు, భానుమతిని గౌరవించినా, అదే గౌరవం ద్రౌపదికి ఇవ్వలేదు రారాజు దుర్యోధనుడు నిన్ను సభకు రమ్మన్నాడు అని నిర్లక్షముగా జవాబుయిచ్చాడు. ఆ సమయంలో భానుమతి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం విచారకరం. అప్పుడు భానుమతి వాడిని నిలువరించి ఉంటే బాగుండేది. రారాజు దుర్యోధనుడు అనే మాట దగ్గర ఆగిపోయింది. అదే ఆమె చేసిన తప్పు అంటే భర్త చేసిన తప్పు ఆమె ఖండించ లేకపోయింది. సాటి స్త్రీ, మరియు బంధువు అయిన ద్రౌపది పక్షంగా భానుమతి నోరు మెదపలేదు. ఎంత భర్తపైన ప్రేమ ఉన్న దుర్యోధనుని నివారించపోవడం శోచనీయం అదే దుర్యోధనుని పతనానికి నాంది అయింది.

- కనుమ ఎల్లారెడ్డి

# పంజాబ్‌కింగ్స్‌పై గుజరాత్ టైటాన్స్ గెలుపు



## ఆరువికెట్ల తేడాతో కింగ్స్ ఓటమి

**మొహాలి:** ఐపిఎల్ 2023 సీజన్‌లోభాగంగా మొహాలిలో జరిగిన 16వ మ్యాచ్‌లో పంజాబ్‌కింగ్స్, గుజరాత్ టైటాన్స్ మధ్యచివరి రెండు బంతులవరకూ ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్ చివరకు గుజరాత్‌టైటాన్స్‌దే పైచేయి అయింది. మ్యాచ్‌లో నాలుగు వికెట్ల నష్టానికి 154 పరుగులుచేసి లక్ష్యం సాధించింది. ఆరువికెట్ల తేడాతో ఒక బంతి మిగిలి ఉండగానే గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ విజేతగా నిలిచింది. కాగా ఈసీజన్‌లో రెండోమ్యాచ్‌లో కూడా పంజాబ్‌కింగ్స్ బ్యాటర్లు నిరాశపరిచారు. పంజాబ్‌కింగ్స్ టీమ్ 8 వికెట్లనష్టానికి 153పరుగులుచేసింది.

మాత్యూషార్ట్ 36పరుగులుచేసి టాప్ స్కోరరుగా నిలిచాడు. గుజరాత్ బైలర్లు మోహిత్‌శర్మ రెండు, మహ్మద్‌షమీ, జాషువా లిటిల్, అల్జారీజోసెఫ్, రషీద్‌ఖాన్‌లు తలొక వికెట్‌తీసారు. గుజరాత్ జట్టు ముందు ఫీల్డింగ్ ఎంచుకోవడంతో పంజాబ్ బ్యాటింగ్‌చేపట్టింది. ఓపెనర్ ప్రభ సిమ్రాన్ వికెట్ ఆరంభంలోనే నష్టపోయింది. శిఖర్‌ధావన్ ఎనిమిది పరుగులకే ఔట్ అయ్యాడు .మాథ్యూషార్ట్, భానుక రాజపక్సె కాసేపు వికెట్లపతనాన్ని కట్టడిచేసారు. అయినా వేగం పెంచలేకపోయారు. తర్వాత వచ్చిన జితేశ్‌శర్మ 25, శామ్‌కరన్ 22, షారూక్‌ఖాన్ 22 కూడా చాలాసేపుక్రీజులో నిలిచినా నిలదొక్కుకోలేకపోయారు. దాంతో పంజాబ్‌టీమ్ 153పరుగులకే పరిమితం అయింది. ఇక గుజరాత్‌జట్టులో గిల్ 49 బంతుల్లో 67 పరుగులుచేసాడు.

వృద్ధిమాన్‌సాహా 19 బంతుల్లో 30 పరుగులుచేయగా సాయిసుదర్శన్ 20 బంతుల్లో 19 పరుగులుచేసాడు. డేవిడ్ మిల్లర్ 18 బంతుల్లో 17 పరుగులు నాటౌట్‌గారాణించారు. పంజాబ్‌బౌలర్లలో అర్షదీప్, కగిసో రబాడా, హర్‌ప్రీత్ తలా ఓ వికెట్‌తీసారు. గుజరాత్ టైటాన్స్‌కు ఇది మూడో విజయం అయితే పంజాబ్ కింగ్స్‌కు రెండో ఓటమి. చివరి ఓవర్‌లో శామ్‌కర్రన్ టెన్షన్ పెట్టినా రాహుల్ తెవాటియా అద్భుతబౌండరీతో గుజరాత్‌కు విజయం అందించాడు.



# సన్‌రైజర్స్ వర్సెస్ కెకెఆర్

## నేడు ఈడెన్ గార్డెన్స్‌లో ఆసక్తికరపోరు

**కోల్‌కత్తా:** ఐపిఎల్ 2023సీజన్‌లో రెండు వరుస ఓటముల తర్వాత తొలివిజయాన్ని అందుకున్న సన్ రైజర్స్ హైదరాబాద్ మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అవుతోంది. శుక్రవారం కోల్‌కత్తాలోని ఈడెన్‌గార్డెన్స్ వేదికగా కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో పోటీపడుతోంది. పంజాబ్‌కింగ్స్‌తో గత మ్యాచ్‌లో మంచి విజయం సాధించింది. మరోవైపు ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్‌లను ఓడించిన కెకెఆర్ జట్టు రెట్టించిన ఉత్సాహంతో బరిలోకి దిగుతోంది. ఇరుజట్లమధ్య శుక్రవారం హోరాహోరీపోరు జరుగుతుంది. మరో థ్రిల్లింగ్ మ్యాచ్ అభిమానులను కనువిందుచేస్తోంది. ఈడెన్‌గార్డెన్స్ పిచ్ కండిషన్స్ ఆధారంగా సన్ రైజర్స్ హైదరాబాద్ కాంబినేషన్‌లో స్వల్పమార్పులుచోటుచేసుకున్నాయి. పంజాబ్‌కింగ్స్ మ్యాచ్‌లో నలుగురు పేసర్లతో దిగిన సన్‌రైజర్స్ కెకెఆర్‌తో మరో ఎక్స్‌ట్రా స్పిన్నర్‌తో బరిలోకి దిగనుంది. ఆదిల్ రషీద్‌జట్టులోకి రానున్నాడు. 13.5 కోట్లతో కొనుగోలుచేసిన హ్యారీబ్రూక్ నిరాశపరుస్తుండటంతో జట్టు పక్కనపెట్టే అవకాశం ఉంది. పేసర్లు మార్కో జాన్సెన్; నటరాజన్‌లలో ఒకరు బెంచ్‌కే పరిమితం అవుతారు. ఆదిల్‌రషీద్ జట్టులోకి వస్తాడు. అబ్దుల్ సమద్‌ను ఇంపాక్ట్‌ప్లేయర్‌గా వాడుకోనున్నారు. పంజాబ్‌తో అదరగొట్టిన మయాంక్ మార్కండే తన స్థానం నిలబెట్టుకోనున్నాడు. తుదిజట్టులో మయాంక్ అగర్వాల్, హ్యారీబ్రూక్/అభిషేక్‌శర్మ, రాహుల్‌త్రిపాఠి, ఎయిడెన్‌మార్‌క్రమ్, హెన్రీచ్ క్లాసెన్, వాషింగ్టన్‌సుందర్, భువనేశ్వర్‌కుమార్, మయాంక్ మార్కండే, అబ్దుల్ రషీద్, ఉమ్రాన్ మాలిక్,టి నటరాజన్/ మార్కో జాన్సెన్‌లు ఉంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా అబ్దుల్‌సమద్ నిలిచాడు.

# పాకిస్థాన్‌లో నరకం అనుభవించా

## ఐపిఎల్ కామెంటేటర్ సైమన్ డౌల్



**ముంబయి:** పాకిస్థాన్‌లో ఉన్నంతకాలం జైలులో ఉన్నట్లు భావించానని, కనీసం ఫుడ్‌కూడా దొరికేది కాదని ప్రముఖ క్రికెట్ కామెంటేటర్ సైమన్‌డౌల్ సంచలన వ్యాఖ్యలుచేసాడు. పాకిస్తాన్ సూపర్‌లీగ్‌లో కామెంటేటర్‌గా పనిచేసిన డౌల్ ఇపుడు ఐపిఎల్‌లో కూడా చేస్తున్నాడు. ఈక్రమంలోనే తనకు పాక్‌లో ఎదురైన భయంకరమైన అనుభవాలు గుర్తుచేసు కున్నాడు. పెషావర్ జల్మీ టీమ్‌కు పాక్‌స్టార్ క్రికెటర్ బాబర్ ఆజమ్ కెప్టెన్‌గా ఉన్నాడు. క్వెట్టా గ్లాడియేటర్స్‌తో జరిగినమ్యాచ్‌లో బాబర్ సెంచరీతో చెలరేగాడు. కానీ 83 పరుగులనుంచి 100 పరుగులకు చేరుకోడానికి 14 బంతులు తీసుకున్నాడు. దీన్నే కామెంటరీ చెపుతున్న డౌల్ ఎత్తిచూపిం చాడు. వ్యక్తిగత మైలురాళ్లకోసం ఆడటం కరెక్ట్‌కాదన్నాడు. దీనితో బాబర్ అభిమానులు డౌల్‌పై మండిపడ్డారు. డౌల్‌బసచేసిన హోటల్‌ముందు బాబర్‌ఫ్యాన్స్ కాపు కాసారని చెప్పాడు. దీనితో తాను బయటకేరాలేదని, పాకిస్థాన్‌లో బతకడం జైలు జీవితంలా అనిపించిం దన్నాడు. ఏదోజైల్‌లో ఉన్నట్లు ఫీలయ్యా. కొన్నిరోజులైతే ఏమీ తినకుండా గదిలోనే ఉండిపోవాల్సి వచ్చేది. మెంటల్‌గా టార్చర్ అనుభవించానని, దేవుడి దయవల్ల ఎలాగోలా అక్కడినుంచి తప్పించుకోగలిగానని డౌల్ అన్నాడు. టీమిండియా స్టార్ విరాట్‌కోహ్లీని కూడా డౌల్ ఇలాగే విమర్శించిన సంగతి తెలిసిందే. సెంచరీలు గొప్పవే, గణాంకాలుకూడా మంచివే కానీ అన్నింటికన్నా ముందు జట్టుముఖ్యం కావాలని బాబర్‌కు చురకలువేయడంతో ఆతని ఫ్యాన్స్ ఆగ్రహం కట్టలు తెంచుకుంది. హోటల్‌వద్ద కాపుకాసి కొట్టాలని కూడా నిర్ణయించుకోవడంతో భారీ భద్రత ఏర్పాటుచేయాల్సి వచ్చింది.

# టీమిండియా క్రికెటర్లపై

# బీహార్‌కోర్టులో 'పిల్'!



**పాట్నా:** టీమిండియా క్రికెటర్లు రోహిత్‌శర్మ, హార్ధిక్ పాండ్యలతోపాటు బిసిసిఐ మాజీ బాస్ సౌరబ్‌గంగూలీ, బాలివుడ్‌నటుడు అమీర్‌ఖాన్ తదితరులపై బీహార్‌కు చెందిన సామాజిక కార్యకర్త హాష్మీ ముజఫరాపూర్ జిల్లా కోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసాడు. వీరంతా ఐపిఎల్‌కు సంబందించిన ఆన్‌లైన్‌గేమ్‌ప్రమోషన్లలో పాల్గొనడం వల్ల గ్యాంబ్లింగ్‌ను ప్రోత్సహించినవారయ్యారని హాష్మీ ఆరోపించారు. ఈ సెలబ్రిటీలు ఆకర్షణీయమైన బహుమతులతో దేశంలోని యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని, దీనివల్ల ప్రజలుముఖ్యంగా యువత జూదానికి బానిసలైపోతున్నారని, హాష్మీ తన పిటిషన్‌లోపేర్కొన్నారు. ఎంతో బాధ్యతగా ఉంటూ దేశానికి ఆదర్శంగా ఉండాల్సినవీరు తమను తాము జూదంలో భాగంచేసుకుని యువతకు చెడు సందేశం పంపిస్తున్నారని వాదించారు. ఇలాచేయడంవల్ల దేశయువత భవిష్యత్తును నాశనంచేయడమేనని అన్నారు. హాష్మీదాఖలుచేసిన ఈపిల్‌పై కోర్టు ఈనెల 22న విచారణచేపట్టనుంది. హాష్మీ గతంలోకూడా పలువురుప్రముఖులపై పిల్‌లు దాఖలుచేసారు.

# నా ఫేవరెట్ హీరో ధోనీ: సల్మాన్‌ఖాన్



**ముంబయి:** భారత్‌లోక్రికెట్‌కు ఉన్న కేజు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఫేవరేట్ క్రికెటర్‌ను దేవుడిలా కొలుస్తారు. నచ్చిన ఆటగాడు సిక్సర్‌కొడితే తామే బాదేసినట్లుగా ఫీల్ అవుతారు. అంతలా వాళ్లపై అభిమానాన్ని నరనరాన జీర్ణించుకుంటారు. క్రికెటర్లను ఆరాధించే వారిలో సినిమా స్టార్లు తక్కువేమీ కాదు. మ్యాచ్‌జరుగుతుంటే మైదానంలో సందడిచేసిన సందర్భాలున్నాయి. తాజాగా బాలివుడ్ స్టార్ సల్మాన్‌ఖాన్ తన ఫేవరేట్ ఆటగాడు ఎంఎస్‌దోనీ అని చెప్పేసాడు. ఈవారం చివరిలో సల్మాన్ తన అభిమానులను ఎంటర్‌టైన్ చేయడానిక ఇస్టార్‌స్పోర్ట్స్ చానల్‌కు అతిథిగా వస్తున్నారంటూ సోషల్‌మీడియాలో విడియో వైరల్ అయింది. అందులో సల్మాన్‌ఖాన్ కొద్దిమంది చిన్నారులతో ముచ్చటిస్తున్నాడు. ఉత్తరభారతంనుంచి ఓవ్యక్తి దక్షిణభారత దేశానికి వచ్చి చెన్నై జట్టు కెప్టెన్‌గా చేస్తున్నాడు అని సల్మాన్ అన్నాడు. ఇంతలో అందులో ఓ అబ్బాయి ఎంఎస్‌దోనీ అంటూ అరిచాడు. దీనికి సమాధానం అవును అతడే నా ఫేవరేట్ అంటూ సమాధానమిచ్చాడు. కాగా చెన్నై చేపాక్‌లో జరిగిన మ్యాచ్‌లో విజయానికి చేరువగా వచ్చిన చెన్నై కేవలం మూడు పరుగుల తేడాతోనే ఓడిపోవడం ఆజట్టు అభిమానులను తీవ్ర భావోద్వేగానికి లోనయ్యేలాచేసింది. చివరి బంతివరకూ పోరాడిన ధోనీ చివరి బంతికి సిక్స్ కొట్టలేకపోవడంతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది.

# క్రెడిట్ స్యూయిస్-యుబిఎస్ డీల్‌పై స్విస్ చట్టసభలో పోలింగ్

**వాషింగ్టన్, ఏప్రిల్ 13:** అగ్రరాజ్యం అమెరికాలో ఇటీవల ఏర్పడిన బ్యాంకింగ్ సంక్షోభం ప్రపంచాన్ని కుదిపేసిన విషయం విదితమే. ఈ ఆపద నుంచి గట్టెక్కడానికి ఇబ్బందుల్లో ఉన్న క్రెడిట్ స్యూయిస్ బ్యాంకును యుబిఎస్‌లో విలీనం చేసేందుకు స్విస్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అయితే తాజాగా ఈ వ్యవహారంపై ఆ దేశ పార్లమెంటులో చర్చ జరిగింది. అందులో నిర్వహించిన ఓటింగ్ ఫలితాలు ఆర్థికవేత్తలను షాక్‌కి గురిచేశాయి. సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న క్రెడిట్ స్యూయిస్‌ని యుబిఎస్ కొనుగోలు చేయడానికి స్విట్జర్లాంగ్ పార్లమెంట్ దిగువసభ తిరస్కరించింది. 100 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు విలువైన ప్రభుత్వ ఒప్పందాన్ని సభ్యులు వ్యతిరేకించారు. అయితే ప్రభుత్వం నిర్ణయం ఎమర్జెన్సీ యాక్టు ప్రకారం కుదిరిన ఒప్పందం




కావడంతో ఈ ప్రక్రియ కేవలం లాంఛన ప్రాయంగా మిగలడం విశేషం. అత్యవసర చట్టం ద్వారా నగదు చెల్లించడానికి స్విస్ ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించింది. యార్చి 19న ఫైనల్ చేసిన క్రెడిట్ స్యూయిస్ టేకోవర్‌పై ఈ నిర్ణయం ఏమాత్రం ప్రభావం చూపదు అని ఓటింగ్ తర్వాత ఆ దేశ ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయాన్ని తిరస్కరించడం, మార్కెట్‌లో చెడు సంకేతాన్ని చూపుతుందని పేర్కొంది. ఈ డీల్‌కు ఎగువసభ సవరణలు ప్రతిపాదించడంతో ప్రస్తుతం దిగువ సభకు వచ్చింది.

# 78% కొత్త కొలువులు తగ్గించిన టిసిఎస్

**ముంబై, ఏప్రిల్ 13:** దేశీయ ఐటి దిగ్గజం టిసిఎస్ తన నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసిన విషయం విదితమే. అయితే మార్కెట్ అంచనాలను ఐటి సంస్థ అందుకోలేకపోవడంతో గురువారం మార్కెట్లో షేర్లు నష్టాలను చవిచూశాయి. తాజాగా కంపెనీ విడుదల చేసిన వివరాల ప్రకారం, 2023 చివరి త్రైమాసికంలో 14.7శాతం పెరిగి రూ.11,392 కోట్లకు చేరుకుంది. గత యేడాది ఇదే కాలంలో నివేదించబడిన రూ.9,926




కోట్లతో పోలిస్తే లాభాలు పెరిగాయి. మూడో త్రైమాసికంలో లాభాలు 10,883 కోట్ల రూపాయల కంటే నాలుగో త్రైమాసికంలో 4.7శాతం అధికంగా నమోదైంది. 2023లో టిసిఎస్ 22,600 మంది ఉద్యోగులను చేర్చుకుంది. ఇది అంతకుముందు యేడాది నియామకాల కంటే చాలా తక్కువగా నమోదయ్యాయి. మార్చి 31, 2023 నాటికి కంపెనీ హెడ్‌కౌంట్, 6,14,795గా ఉంది. 2015 ఆర్థిక సంవత్సరం తర్వాత కొత్త నియామకాలు ఇంత భారీ సంఖ్యలో తక్కువగా నమోదు కావడం ఇదే తొలిసారి. 2021లో నికర ప్రాతిపదికన 40,185 మంది ఉద్యోగులను, 2020లో 24,179, 2019లో 29,287 మంది ఉద్యోగులను కంపెనీ నియమించుకుంది. దేశీయ ఐటి రంగంతో పాటు అంతర్జాతీయంగా కంపెనీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో టిసిఎస్ 35,209 మంది ఉద్యోగులను చేర్చుకుంది. టిసిఎస్ 2023లో 14,136 మంది ఉద్యోగులను, రెండవ త్రైమాసికంలో 9,840 మంది ఉద్యోగులను రిక్రూట్ చేసుకుంది. మూడవ త్రైమాసికంలో 2,197 మంది ఉద్యోగులు తగ్గగా, నాలుగవ త్రైమాసికంలో 821 మంది పెరిగారు. నాలుగో త్రైమాసికంలో అట్రిషన్ రేటు 20.1 శాతంగా నమోదైంది. దీనికి ముందు త్రైమాసికంలో ఉద్యోగుల రాజీనామాల రేటు 21.3శాతంగా ఉంది.

# వ్యాపారులకు కొత్త జిఎస్‌టి రూల్స్..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** కేంద్ర ప్రభుత్వం వస్తు సేవల పన్ను విషయంలో కొత్త నిబంధనలను ప్రకటించింది. ప్రస్తుతం రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ టర్నోవర్ ఉన్న వ్యాపారాలు తమ ఎలక్ట్రానిక్ ఇన్‌వాయిస్‌లను ఇన్‌వాయిస్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌కి మే 1 నుంచి ఏడు రోజుల్లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. టాక్స్ పేయర్లకు జిఎస్‌టి నెట్‌వర్క్ తాజాగా నిబంధనలను మార్చింది. దీని ప్రకారం పాత ఇన్‌వాయిస్‌లను ఇ-ఇన్‌వాయిస్ ఐఆర్‌పి పోర్టల్‌లలో పన్ను చెల్లింపుల కోసం అప్‌లోడ్ చేసేందుకు కాల పరిమితి




పెట్టాలని నిర్ణయించింది. అయితే ఈ రూల్స్ రూ.100 కోట్లు లేదా అంత కంటే ఎక్కువ టర్నోవర్ కలిగిన వ్యాపారులకు వర్తించనున్నాయి. సకాలంలో ఇన్‌వాయిస్‌లను రిపోర్టింగ్ చేసేందుకు 7 రోజులను గడువుగా జిఎస్‌టిఎన్ నిర్ణయించినట్లు ప్రకటించింది. అంటే ఏడు రోజుల కంటే పాత ఇన్‌వాయిస్‌లను గడువు తర్వాత అప్‌లోడ్ చేయడం ఇకపై కుదరదని వ్యాపారులు గుర్తుంచుకోవాలి. ఈ కొత్త ఫార్మాట్ మే 1, 2023 నుంచి అమలు చేయబడుతుంది. అయితే డెబిట్/క్రెడిట్ నోట్‌లను నివేదించడంలో సమయ పరిమితి ఉండదు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా లాభాల్లోనే ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం సమయంలో భారీ నష్టాలోకి జారుకున్నాయి. ఎట్టకేలకు కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో చివరికి సెన్సెక్స్ 38 పాయింట్లు లాభపడి 60,431 పాయింట్లకు చేరకోగా, నిఫ్టీ 16 పాయింట్లు పుంజుకొని 17,828 పాయింట్ల వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. ఎనిమిది రోజుల వరుస లాభాలను ఇన్వెస్టర్లు గురువారం స్వీకరించారు. ఇండస్ ఇండ్ బ్యాంకు 3.15శాతం, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ 1.74శాతం, యాక్సిస్ బ్యాంకు 1.62శాతం, బజాజ్ ఫిన్‌సర్వ్ 1.46శాతం, కోటాక్ మహీంద్రా బ్యాంకు 1.41 శాతం చొప్పున పుంజుకున్నాయి. ఇన్ఫోసిస్ 2.79శాతం, టెక్ మహీంద్రా 2.13శాతం, హెచ్‌సిఎల్ టెక్నాలజీ 2.09శాతం, ఎన్‌టిపిసి 1.62శాతం, టిసిఎస్ 1.61శాతం చొప్పున క్షీణించాయి. మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసిక ఫలితాలను అవాంటెల్ ఈ రోజు ప్రకటించింది. నికర లాభాలు రూ.6.08 నుంచి 9.69 కోట్ల రూపాయలకు పెరిగాయి. దీంతో ఈ షేరు 6.76శాతం పెరిగి 496.00 రూపాయల వద్ద నిలిచింది. షేర్ల విభజనపై వరుణ్ బెవరేజెస్ మే 2న భేటీ కానుంది. దీంతో గురువారం ఈ షేరు 1.48శాతం క్షీణించి 1,426 రూపాయల వద్ద ముగిసింది.




# టాప్‌గేర్‌లో ప్యాసింజర్ వాహనాల సేల్స్

**ముంబై, ఏప్రిల్ 13:** గడచిన ఆర్థిక సంవత్సరం దేశంలో ప్యాసింజర్ వాహనాల విక్రయాల్లో మంచి వృద్ధి నమోదైంది. ఈ రంగంలోని కంపెనీలను వేధించిన చిప్ కొరత తగ్గడం, స్పోర్ట్ యుటిలిటీ వెహికల్స్ కోసం డిమాండ్ పెరగడం ప్రధాన కారణంగా ఉన్నట్లు సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటో మొబైల్ మ్యానుఫ్యాక్చరర్స్ డేటా వెల్లడించింది. ఈ కారణంగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు ఏకంగా 26.7 శాతం పెరిగాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో హోల్‌సేల్ ప్యాసింజర్ వాహనాల వాల్యూమ్ 3.9మిలియన్ యూనిట్లుగా నమోదయ్యాయి. ఈ సంఖ్య గత యేడాది 3.1 మిలియన్ యూనిట్లుగా ఉన్నాయి. ఈ క్రమంలో మార్చిలో 3.61లక్షల యూనిట్లు తయారు కాగా, వాటిలో 2.92 లక్షల యూనిట్లు దేశీయంగానే మార్చిలో అమ్ముడయ్యాయి. ప్రధానంగా దేశీయ మార్కెట్లో మారుతీసుజుకీ, హ్యుండాయ్, టాటా మోటార్స్ కంపెనీలు అత్యధికంగా కార్లను సప్లై చేశాయి. అమ్మకాలపరంగా మారుతీసుజుకీ, హ్యుండాయ్ కంపెనీలు మొదటి స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఎఫ్‌ఎడిఎ డేటా ప్రకారం టూవీలర్లు 12శాతం, త్రీవీలర్లు 69శాతం, ప్యాసింజర్ వాహనాలు 14శాతం, వాణిజ్య వాహనాలు 10 శాతం చొప్పున అమ్మకాల వృద్ధిని నమోదుచేశాయి. ట్రాక్టర్లు మాత్రమే 4శాతం అమ్మకాల వృద్ధిని నమోదు చేశాయి.



# గూగుల్‌లో మరిన్ని తొలగింపులు!

**వాషింగ్టన్, ఏప్రిల్ 13:** ఆర్థిక అస్థిరతల నేపథ్యంలో గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు కూడా గడ్డు పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఖర్చుల్ని తగ్గించుకోవడం కోసం ఉద్యోగులను తొలగించడం అనివార్యమవుతోంది. ఇప్పటికే టెక్ దిగ్గజం గూగుల్ 12వేల మందిని జనవరిలో ఇంటికి పంపింది. అయినా పరిస్థితులు ఇంకా చక్కబడిన సూచనలు కనిపించడం లేదు. దీంతో మరింత మంది ఉద్యోగులను తీసివేసేందుకు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా కంపెనీ సిఇఒ సుందర్ పిచాయ్ ఒక ఇంటర్వ్యూలో ఆ దిశగా సంకేతాలిచ్చారు. కృత్రిమ మేధ ఆధారిత చాట్‌బాట్ బార్డ్, జీమెయిల్, గూగుల్ డాక్స్‌పై కీలక ప్రాజెక్టులు కొనసాగుతున్నట్లు పిచాయ్ తెలిపారు. వీటిలో ఇంకా చాలా పని చేయాల్సి ఉందన్నారు. వాటిలో ఉన్న అవకాశాలకు తాము ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే తమ సిబ్బందిని అధిక ప్రాధాన్యం ఉన్న ప్రాజెక్టుల్లోకి తరలిస్తు న్నామని పేర్కొన్నారు. కంపెనీ లో జరుగుతున్న ప్రతి పనిని క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా ఖర్చులను పునఃసమీక్షించేందుకు కృషి చేస్తున్నా మన్నారు. ఫలితంగా కంపెనీ సామర్థ్యాన్ని మరో 20 శాతం పెంచాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఆయన వ్యాఖ్యల్ని బట్టి చూస్తే త్వరలో గూగుల్ మరికొంత మంది ఉద్యోగులను తొలగించే అవకాశం ఉందని టెక్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కంపెనీ ఉద్యోగుల్లో ఆరు శాతానికి సమానమైన 12వేల మందిని గూగుల్ జనవరిలో తొలగించింది. అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నామని అప్పట్లో సుందర్ పిచాయ్ వెల్లడించారు.




# వాణిజ్యం

## సెబీకి ఇకపై కొత్త లోగో

**ముంబై, ఏప్రిల్ 13:** దేశవ్యాప్తంగాఉన్న పలు ఆర్థిక మార్కెట్లను నియంత్రించే సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి). పెట్టుబడిదారుల సంపదను పరిరక్షించడం, మార్కెట్ల నిర్వహణ సవ్యంగా సాగేలా చేయడం దీని విధి. ఏప్రిల్ 12, 1988న సెక్యూరిటీస్, కమొడిటీస్‌ను నియంత్రించడానికి సెబిని ఏర్పాటు చేశారు. ఆర్థిక మంత్రిత్వశాఖ పరిధిలో కార్యకలాపాలు నిర్వహి

SEBI
भारतीय प्रतिभूति और विनिमय बोर्ड
Securities and Exchange Board of India

స్తూ ఉంటుంది. 35వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా దేశీయ కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ తన కొత్త లోగోను ఆవిష్కరించింది. ముంబైలోని దాని ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. సంస్థకు చెందిన మాజీ చైర్మన్లు, సభ్యులతో పాటు ప్రస్తుత సిబ్బంది సమక్షంలో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. సెబి చైర్ పర్సన్ శ్రీమతి మధబి పూరీ బుచ్ చేతుల మీదుగా లోగో విడుదలైంది. సెబి సంప్రదాయాలు, న్యూ డేటా, సాంకేతిక ఆధారిత విధానాల విశిష్ట కలయికతో కొత్తలోగోను రూపొందించినట్లు చైర్‌పర్సన్ మధబి పూరీ బుచ్ తెలిపారు. అభివృద్ధి, సెక్యూరిటీస్ మార్కెట్, పెట్టుబడిదారుల భద్రతకు సమాన ప్రాతినిధ్యం ఇస్తూ, సంస్థ విధానాన్ని ప్రతిబింబించేలా చూస్తుందని వెల్లడించారు. సంప్రదాయ నీలి రంగులు పాలెట్‌తో, ఆధునిక భారత్ ఆకాంక్షకు ప్రాముఖ్యత ఇచ్చేలా ఉంటుందన్నారు. మూలధన నిర్మాణం, నిర్వహణ ద్వారా ఆర్థికవృద్ధికి ఊతమివ్వడం తన ప్రథమ కర్తవ్యమని సెబి ఓ ప్రకటనలో తెలిపింది. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం కోసం నిరంతరం నిబద్ధతతో పనిచేస్తున్నట్లుచెప్పింది. డేటా పవర్‌ని గుర్తిస్తూ, విధాన రూపకల్పనలో మెరుగ్గా వినియోగించు కోవడానికి యత్నిస్తున్నట్లు వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.